తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

13-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 223 పేజీలు: 16 వెల: 6.50




**SHOWROOMS: ANDHRA PRADESH:** RENAULT **SRIKAKULAM** Ph: 8448481380. RENAULT **VISAKHAPATNAM** Ph: 8527240397.

13-09pg2exHMNWJQER.qxd:13-09pg2exHMNWJQER.qxd 1/1/02 7:05 AM Page 1





కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మశ్రీ, కలెక్టర్ షణ్మోహన్ తదితరులు

## సముద్ర తీర ప్రాంత గ్రామాలకు రక్షణ గోడ

## రూ. 323 కోట్లు అంచనా: కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా ఉప్పాడ కొత్తపల్లి మండలం సుబ్బంపేట గ్రామంలో సముద్రపు అలల తీవ్రత పెరిగి, గ్రామంలోకి నీరు చేరిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ఉప్పాడ శివారు సుబ్బంపేట గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షి ంచారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్తులకు తాత్కాలిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామంలో నిలిచిపోయిన నీటిని బయటకు పంపేందుకు ఇప్పటికే అధికారులు చర్యలు చేపట్టారని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తక్షణ పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన తెలిపారు. అలల తీవ్రతకు దెబ్బతిన్న ప్రస్తుత రక్షణ గోడలోని రాళ్లను యుద్ధప్రాతిపదికన తిరిగి ఏర్పాటు చేయడంతో పాటు, అదనంగా కొత్త రాళ్లను వేసి గోడ ఎత్తును పెంచడం ద్వారా అలల ప్రభావాన్ని సమర్థవంతంగా తగ్గించవచ్చునన్నారు. సుబ్బంపేట సహా తీర ప్రాంత గ్రామాలకు శాశ్వత రక్షణ కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో రూ.323 కోట్లతో పటిష్టమైన రిటైనర్ వాల్ (రక్షణ గోడ) నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయనన్నారు. ఈ రక్షణ గోడ నిర్మాణం పూర్తయితే, సుమారు 3040 సంవత్సరాల పాటు తీర ప్రాంత గ్రామాలకు పూర్తి రక్షణ లభిస్తుందనన్నారు. సుమారు 10 కిలోమీటర్ల మేర తీరం పొడవునా అలల ఉధృతి ఉన్నప్పటికీ, ప్రస్తుతం సుబ్బంపేట గ్రామం ఎక్కువగా ప్రభావితమైందని, మాయాపట్నం వద్ద పరిస్థితిని కూడా పరిశీలించామని,గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ఈ అలల ఉధృతికి కారణమైన సాంకేతిక అంశాలను సమీక్షించి, యుద్ధప్రాతిపదికన పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణారావు, డీపీవో వి.రవికుమార్, ఏడి కరుణాకర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణన్ పదవీ స్వీకారం

>> 152 ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ పదవినుంచి దిగిపోయిన కారణంగాజరిగిన ఎన్నికలో రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మాజీ ఉపాధ్యక్షులు హామీద్ అన్సారి, వెంకయ్యనాయుడు, జగదీప్‌థన్‌కడ్ వంటిప్రముఖులు హాజరయ్యారు. పదవినుంచి వైదొలిగిన తర్వాత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్‌దన్‌ఖడ్ తొలిసారిగా బయటకనిపించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఎంపి లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్‌గాంధీ హాజరుకాలేదు.

ఆయన ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్నట్లు తేలింది. ఇదిలా ఉండగా ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎన్డీయే అభ్యర్థినే వరిస్తుందని ముందునుంచీ ఊహించినదే. బిజెపిఆధ్వర్యంలోని ఎన్డీయేకు 427మంది ఎంపిలు ఉంటే అదనంగా వైఎస్ ఆర్‌సి ఎంపిలు 11 మంది ఉన్నారు. దీనితో మెజార్టీ మార్కు 377 ను అధిగమించింది. ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడంతోనే ప్రస్తుతం కొనసాగుతున్న మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాధాకృష్ణన్ రాజీనామాచేసారు. కోయంబత్తూరునుంచి రెండుపర్యాయాలుఎంపిగాఉన్న రాధాకృష్ణన్, బిజెపి తమిళనాడు చీఫ్‌గాకూడా పనిచేసారు. జనసంఘ్ నుంచి ప్రజాజీవితంలోకి వచ్చిన రాధాకృష్ణన్ ఆర్‌ఎస్‌ఎస్‌కు ముందునుంచి విధేయునిగా ఉన్నారు.



శుక్రవారం గుజరాత్‌లోని కేశోద్ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

## బిసిల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

>> రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కులాల మధ్య చిచ్చు రేపుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తికి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని సుభాష్ స్పష్టం చేశారు. బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. బీసీల రక్షణ చట్టంపై ఇప్పటికే పలుమార్లు బిసి మంత్రులు, శాసనసభ్యులతో సమావేశం నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బీసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తోందన్నారు. బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు 10 అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ బంపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం పూర్తిగా అవాస్తవమన్నారు. కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో మరో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. వాస్తవాలు తెలియకుండా వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపింది, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలిపే విషయమై మంత్రి స్పందిస్తూ ప్రజాభిప్రాయాన్ని స్వీకరించి అధిష్టానానికి తీసుకెళ్తానన్నారు. బీసీల ఉన్నతి కోసం ప్రవేశపెట్టిన ఆదరణ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని తిరిగి రూ.1000 కోట్లతో పునరుద్ధరించామన్నారు. బీసీలను అన్ని రంగాల్లో రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా అణగతొక్కి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. అలాగే గత వైసిపి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. డూప్లికేషన్ పేరుతో కార్మికులకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు అందకుండా చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అన్ని జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఏర్పాటుకు కృషి చేస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కుడిపూడి సత్తిబాబు, కూటమిపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భాగస్వామ్యం

>> తెలుగువారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాఖీ అని చంద్రబాబు వెల్లడించారు. ఏ ఏడాదికి ఆ ఏడాది ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపిన చంద్రబాబు.. ఈ సంవత్సరం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగామని చెప్పారు.2028-29 నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం.. 2029-2034 నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు ఉన్నాయి. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుందిఖీ అని చంద్రబాబు స్పష్టం చేశారు.2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985కి సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ. 10,55,000కి సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు.. నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. మెగా డ్రీమ్స్ ఉండాలి సంకల్పం ఉండాలి.. అప్పుడు సాధ్యమే అని చంద్రబాబు అన్నారు. విజన్ 2020 డాక్యుమెంట్ సాకారమయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదని చంద్రబాబు అన్నారు.ఖీ భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా చేయాల్సిన అవసరం ఉంటుంది.సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం.. అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు ముఖ్యమే కానీ.. సమాజం గురించి కూడా ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావుఖీ అని చంద్రబాబు అన్నారు. హైటెక్ సిటి రాకముందు హైదరాబాద్ ఎకరం రూ.లక్ష ఉండేది.. ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, అభివృద్ధితో భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతులకు అన్యాయం జరగదు. అమరావతి అభివృద్ధి అనేది కంటిన్యూగా ఉంటుంది. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే,అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా మహానగరంగా మారుతుంది. గుంటూరు-విజయవాడ- తెనాలిగ్రామాలు కలిస్తేనే మహానగరంగా మారుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం..విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది.. అవసరమైన మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. క్వాంటం వ్యాలీకి శ్రీకారం చుట్టాం... క్వాంటం కంప్యూటింగ్ కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టడానికి పలు సంస్థలు ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి... ఇంకొన్ని రాబోతున్నాయి.ఒకప్పుడు రాయలసీమలో 10 ఏళ్లల్లో 8 ఏళ్లు కరవు ఉండేది. ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేది. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం... కానీ నీళ్లను ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారింది. కోస్తా జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో టాప్ పొజిషన్లో ఉంది. హార్టికల్చర్ సాగు వల్లే ఇది సాధ్యం.నీళ్లు లేకపోయినా ఫర్వాలేదు.. రోడ్లు లేకపోయినా ఫర్వాలేదంటే..మనం ఇక్కడే ఉంటాం. పైగా వృధా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని చెబుతున్నాం. పెద్ద పెద్ద సంస్థలన్నీ సొంత డబ్బులతో పెడుతున్నారా? బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చుకుంటున్నారు.పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం కూడా అదే తరహాలో ప్రాజెక్టులు చేపడుతోంది. చిన్న చిన్న విషయాల్లో ఆలోచనలతోనే ఆపేస్తే ఇక్కడితోనే ఆగిపోతాం. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారు. పలు అంశాలపైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

# వచ్చే మూడేళ్లలో అన్ని ఇళ్లకు మంచినీరు

>> అమలు చేస్తున్న చెత్త నిర్వహణపై అమలు చేస్తున్న విధానాలు ఇక్కడ కూడా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. అందులో భాగమే రాష్ట్రంలో పెద్ద నగరాల్లో డంపింగ్ యార్డులు లేకుండ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి చెత్తను బర్న్ చేసి విద్యుత్ ను ఉత్పత్తి చేయగలుగుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. మృత స్కీం టెండర్లను త్వరలో పిలవనున్నామని మంత్రి నారాయణ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర డైరక్టర్లు తమ శక్తి మేర పనిచేయాలని, నూతన డైరక్టర్లు వారి ప్రాంతాల్లో వేస్ట్ మేనేజ్ మెంట్‌పై దృష్టి సారించాలని, చెత్త నుండి సంపద సృష్టి పై అవగా హన పెంచుకోవాలని సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త మీద సైతం పన్ను వేసిందని, కాని కూటమి ప్రభుత్వం చెత్త పన్ను తొలగించి ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికే ఉందని నిరూపించిందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం,మంత్రి నారాయణ కృషితో దేశం లోనే అత్యంత ఉత్తమ నగరాలుగా మన రాష్ట్రంలోని ఐదు నగరాలు టాప్ లో నిలిచాయన్నారు. దీంతో జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న మన రాష్ట్ర పౌరులను 48 గంటలపాటు శ్రమించి మన రాష్ట్రానికి విజయవంతంగా తీసుకురాగలగటంలో మంత్రి లోకేష్ చేసిన కృషి మహోన్నతమైనదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రకు పెద్దపీట వేస్తూ తాను సైతం స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిడమే కాకుండ కార్యక్రమం విజయవంతం చేయడంలో చూపుతున్న శ్రద్ధ ఎనలేనిదని కొనియాడారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనలో అందరం ఒక కుటుంబంలా టీమ్ వర్క్ చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఒక విజన్ తో పనిచేస్తాడని, ఆయన ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. స్వచ్ఛత అనేది మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛతా హీ సేవా అనే కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 17న రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించనున్నామని, అలాగే ఈ నెల 25న ఎక్ దిన్, ఎక్ ఘంటా, ఎక్ సాత్ అనే కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని కోరారు. అదేవిధంగా అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివాస్‌ను పెద్ద ఎత్తున నిర్వహించనున్నామన్నారు.



శుక్రవారం తిరుమలలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు శ్రీవారి చిత్రపటం బహూకరిస్తున్న అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

## దేశప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

### శ్రీవారి సేవలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**తిరుమల,సెప్టెంబరు 12ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో భారతప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఆకాంక్షించారు. దేశప్రజలకు సేవలందించేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని తిరుమలేశుని వేడుకున్నారు. దేశప్రజలు సిరిసంపదలతో,సుఖశాంతులతో వుండేలా ఆశీర్వదించాలని స్వామిని కోరుకు న్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. సామాన్యభక్తురాలిలాగే వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ నుండి మహాద్వారం వద్దకు విచ్చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, భానుప్రకాశ్‌రెడ్డి,డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆలయంలోనే కొద్దిసమయం గడిపారు.హుండీలో కానుకలు సమర్పించారు. రంగనాయకులమం డపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అర్చకులు, టిటిడిఅదనపు ఇఒ వెం కయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలుఅందజేశారు.శేషవస్త్రంతో సత్కరించి, చిత్రపటాన్ని బహుకరించారు.

# అదుపులో డయేరియా

>> రాజరాజేశ్వరి పేటలో డయేరియా పూర్తిగా అదుపులో ఉందన్నారు.ఈ ప్రాంతంలో తాను పర్యటించానన్నారు.రోగపీడితులందరికి వైద్య అందుతుందన్నారు.అక్కడ నీటి కాలుష్యం వలన డయేరియా ప్రబలలేదని ప్రాథమిక నివేదికలు తెలిపాయన్నారు.ఆయినా మళ్ళీ నీటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. డయేరియా వలన ఎవ్వరు మరణిం చలేదన్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 100 పడకల విస్తరణ కోసం భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ఏపీ ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్యతో కలిసి చేసారు. శంకుస్థాపన శిలా పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలలను నిర్మిస్తుందన్నారు.గత సీఎం జగన్ మెడికల్ కళాశాల నిర్మిస్తామని ప్రకటించి,భవన వసతులు,ఇతర మౌలిక సదుపాయాలు లేకుండా చేసారన్నారు.ఫలితంగా పలువురు విద్యార్థులు సీట్లు కోల్పోవాల్సి వచ్చిందన్నారు.మెడికల్ కాలేజీల నిర్మాణానికి తమ ప్రభుత్వం పిలిచిన టెండర్లు ఆపే దమ్ము జగన్‌కు లేదన్నారు.వైద్య రంగానికి సీఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అనతి కాలంలోనే నందిగామ హాస్పిటల్ అభివృద్ధిని శరవేగంగా పరుగులు పెట్టిస్తామని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు అనునిత్యం అభివృద్ధి కోసం తనతో చర్చలు జరుపుతారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ,ఈ ఆసుపత్రి శంకుస్థాపన 1998 సెప్టెంబర్ 10న జరిగిందని, ఆనాటి శాసనసభ్యులు స్వర్గీయ దేవినేని వెంకటరమణ దూరదృష్టి మరియు ప్రజాసేవా భావనతో ఈ ప్రాజెక్ట్ మొదలైందని గుర్తు చేశారు. దేవినేని ప్రయత్నాలతో డివిఆర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నిర్మాణం మొదలైంది. కానీ, దురదృష్టవశాత్తు వారు మరణించిన తర్వాత, 1999 డిసెంబర్ 2న ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగింది. ఆనాటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దీనిని ప్రారంభించారని తెలియజేశారు. ముఖ్య అతిథిగా అప్పటి విజయవాడ పార్లమెంట్ సభ్యులు గద్దె రామ్మోహన్ రావు గారు హాజరయ్యారు అని ఆమె తెలిపారు. గత వైసీపీ పాలకుల రాక్షస పాలన కారణంగా 100 పడకల ఆసుపత్రి ప్రాజెక్ట్ అటకెక్కిందని, దానిని తిరిగి ఈ రోజు శంకుస్థాపన చేయడానికి ముఖ్యంగా సహకరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంపీ కేశినేని శివనాద్ చిన్నికి పేరుపేరునా ధన్యవాదాలన్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, తన సోదరి తంగిరాల సౌమ్య హాస్పిటల్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఆమె అని నిత్యం అభివృద్ధికై తన ప్రజల యోగక్షేమాల కోసం పరితపిస్తారు. ఇటువంటి నేత ఉండటం అదృష్టం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి,లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, పిట్టల శ్రీదేవి, వివిధహోదాల్లోగల కూటమి నేతలు, ఆసుపత్రి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హాస్పిటల్‌లో రాబోయే కాలంలో కావలసిన సదుపాయాలు, వసతులనిమిత్తం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖతో కూడిన వినతి పత్రాలను మంత్రికి అందజేసారు.

## నేతన్నలకు ఆప్కో బకాయిల చెల్లింపు

>>రూ.61,07,690లు, విజయవాడ డివిజన్లో ఉన్న 21 సొసైటీలకు రూ. 48,29,780లు చెల్లించారు.తిరుపతి డివిజన్లో ఉన్న 17 సొసైటీలకు రూ.36,64,628 లు, కడప డివిజన్లో ఉన్న 5 డివిజన్లకు రూ.40,30,894లు బకాయిలు విడుదల చేశారు. కర్నూలు డివిజన్ లో ఉన్న ఏడు సొసైటీలకు రూ.2,98,472ల మొదటి విడత బకాయిలు చెల్లించారు.

## జగన్ మాటల్లో ఆలోచన శూన్యం

>> సవాళ్ళయిన తట్టుకునే దిశలో ఉందన్నారు.చంద్రబాబు ఏపీ అభివృద్ధిని గాడి పెటా ్టరన్నారు.ఆయన తీసుకునే ప్రతి నిర్ణయానికి కూటమి పక్షాలు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు.ప్రతి అంశంలోనే చంద్రబాబు సమన్వయంతో వ్యవహరిస్తారన్నారు.

## లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం

### మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కి పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ కీలక నేత నారాయణ స్వామి మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కి పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో నారాయణ స్వామి కాల్ డేటాతో పాటు, బ్యాంక్ లావాదేవీలపై ఫోకస్ పెట్టారు సిట్ అధికారులు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు నారాయణ స్వామి. ఇప్పటికే లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి నారాయణస్వామిని విచారించారు సిట్ అధికారులు. నారాయణ స్వామి మొబైల్‌లో కీలక ఆధారాలు లభిస్తాయని సిట్ అధికారులు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తున్నారు.ఇక ఈ కేసులో నారాయణ స్వామిని సిట్ అధికారులు మూడు సార్లు వరకు వర్చువల్‌గా విచారణ జరిపారు.ఈ సందర్భంలో సిట్ విచారణకు సహకరిస్తానని స్వామి వెల్లడించారు, విచారణ సందర్భంగా నారాయణ స్వామి తమకు సహకరించలేదని,డొంక తిరుగుడుగా మాట్లాడారని సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో సిట్ అభ్యర్ధన మేరకు స్వామి మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కి పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతించింది.

## మరో మూడు రోజులు వర్షాలు

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేశారు. దీని ప్రభావంతో రాబోయే రెండు ,మూడు రోజుల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో ఇది పశ్చిమ వాయవ్యదిశగా పయనించేఅవకాశం ఉన్నట్లు తెలిపారు.అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు ఏపీలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

13-09-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి ఉ.7.24, సప్తమి తె.4.05
కృత్తిక ఉ.10.12
వర్జ్యం : రా.1.12-2.43
దు.తె.5.56-ఉ.7.33
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికంగా చెప్పకోదగిన లాభాలు ఉండకపోయిన లోటు వుండదు.

**వృషభం :** సంతాన పరంగా విశేష శ్రద్ధను కనబరుస్తారు. ఖర్చులు అదుపు చేయలేకపోతారు.

**మిథునం:** బంధువుల రాకపోకలు, పూర్వం మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసిన రావల్సివస్తుంది.

**కర్కాటకం :** బాధ్యతలు వరుసగా నిర్వహించవలసి రావడం ఆర్థికంగా వెనుకబాటుకు కారణం అవుతాయి.

**సింహం:** అధిక ప్రయోజనాలు కలిగి చౌకగా వచ్చే వస్తువులను కొనుగలు చేస్తారు.

**కన్య :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి.

**తుల :** ఎంతటివారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు. వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం:** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** చాకచక్యంగా శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు. శుభవార్తలు.

**మకరం:** నూతన పెట్టుబడులకు తగిన సహాయం అందుతుంది. అనుకోని విధంగా కాంట్రాక్టులు దక్కుతాయి.

**కుంభం:** తగాదాలకు, వివాదాలకు దూరంగా ప్రశాంతతంగా కాలం గడుపుతారు.

**మీనం :** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేదాంత ధోరణి అలవరచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎరువుల కొరతలేదు

>> రవాణా దశలోఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీసంస్థల ద్వారా రాష్ట్రా నికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదని అచ్చెన్నాయుడు అన్నారు.

## తురకపాలెం మరణాలపై వారంలోగా నివేదిక అందజేయాలి

### అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సమగ్ర నివేదికను వారంలోగా అందజేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తురకపాలెంలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని సూచించారు. తురకపాలెంలో నమోదైన వరుస మరణాల గురించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. ఎ.ఎన్.ఎం.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థ (సర్వైలైన్స్) ను శాఖాపరంగా పటిష్టం చేయాలన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలు, స్థానికుల నుంచి సేకరించిన రక్త నమూనాలు, వాటి ఫలితాల గురించి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వివరించారు. తురకపాలెంలో 2018 మంది 18ఏళ్లు పైబడిన వారున్నారు. వీరిలో 1,501 మంది స్థానికంగా ఉన్నారు. ఉన్న 1501 మందికి 42 రకాల పరీక్షలు చేశాం. 1,501లో 109మంది జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించాం.

13-09Pg3FKV.qxd:13-09Pg3FKV.qxd 1/1/02 7:02 AM Page 1

: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
13-9-2025
శనివారం సంపుటి: 31 సంచిక: 223
పేజీలు: 16
వెల: 6.50

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కి

**ఖాట్మండు, సెప్టెంబరు 12:** నేపాల్‌లోనెలకొన్న జెన్‌జడ్ కల్లోలానికి తెరపడుతోంది. ఉద్యమకారులు ప్రతిపాదించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కినే తాత్కాలిక ప్రధానమంత్రిగా ఎంపికచేసారు. ఉద్యమకారుల్లో చీలికలు వచ్చినప్పటికీ సుశీలాకర్కి పేరుకు మెజార్టీ మద్దతు లభించడంతో అధ్యక్ష భవన్‌లో అత్యవసరంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు రామచంద్రపౌడేల్ ప్రధానిగా కర్కి చేత ప్రమాణం చేయించారు. రాత్రి 9.30గంటలకు ఆమె ప్రమాణ స్వీకారం చేసారు. కొద్దిమంది మంత్రులతో ఆమె ప్రభుత్వంకూడా ఏర్పాటుచేసారు. ఆ వెంటనే కేబినెట్ సమావేశం నిర్వహించి వచ్చే ఏడాదే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దేశంలోనే మొట్టమొ దటి మహిళా చీఫ్‌జస్టిస్‌గా పనిచేసిన మహిళ గానే కాకుండా నేపాల్‌కు మొట్టమొదటి మహిళాప్రధానమంత్రిగా ఇపుడు సుశీల కర్కి రికార్డు నమోదుచేసారు. వచ్చే ఏడాది అంటే 2026 మార్చి ఐదవ తేదీ నేపాల్ సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.




## రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో
# ప్రజలకు భాగస్వామ్యం

ఏ వ్యవస్థను ప్రైవేటుకు అప్పగించడం లేదు..
నాలుగోసారి కూడా ప్రధాని మోడీయే..
గుంటూరు, విజయవాడ, తెనాలి గ్రామాలు కలిస్తేనే అమరావతి మహానగరం
వచ్చే దశాబ్దంలో అద్భుతాలు జరుగుతాయి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏవ్యవస్థను తాము ప్రైవేటు రంగానికి అప్పగించడం లేదని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. పీపీపీ విధానం అంటే ఆయా రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యం,అంటే ప్రజా సహకారం తీసు కుంటున్నారు. పీపీపీ పద్దతిలో ఏదీ చేసినా అధిపత్యం,నిర్వహణ ప్రభుత్వానిదన్నారు. అభివృద్దిలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజీలు కట్టకుండా కట్టేశామని చెబు తున్నారు. మేం వైద్యకళాశాలను ప్రైవేట్ వారికి అప్పజెప్పడం లేదు. పీపీపీ పద్ధతినే నిర్మాణం చేపడుతున్నాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. నిర్వహణ ప్రభుత్వానిదేనన్నారు. భారతదేశానికి నాలు గోసారీ ప్రధానిగా నరేంద్ర మోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు. చంద్రబాబు తన మాటల్లో ఇలా వివరించారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ సామాజిక మీడియాసంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్ర బాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయస్థాయిలో వికసిత్ భారత్2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్లను సిద్ధంచేశామని తెలిపారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్1 అవుతుంది. ఇందులో

>>2



శుక్రవారం ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రపతి ముర్ముకు అభివాదంచేస్తున్న దృశ్యం

## భగవంతుని సాక్షిగా..
## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
# పదవీ స్వీకారం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

హాజరైన ముఖ్యుల్లో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, జెపి నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతులు ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హాజరుకాని రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశ 15వ ఉపరాష్ట్రపతిగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిపిరాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణ స్వీకారంచేసారు. రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాధాకృష్ణన్‌చేత ప్రమాణం చేయించారు. ఎర్రటికుర్తాలో అక్కడకు చేరుకున్న రాధాకృష్ణన్ ఇంగ్లీష్‌లో భగవంతునిసాక్షిగా ప్రమాణం చేసారు. 67ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా

>>2




## జగన్ మాటల్లో ఆలోచన శూన్యం
### డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆలోచనా శూన్యతతో మాట్లాడుతున్నారని ఏపీడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రజలు ఇచ్చిన తీర్పును సైతం గౌరవించలేని స్థితిలో ఉన్నారన్నారు. వైసీపీ అధినేత జగన్‌పై బడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఢిల్లీలో శుక్రవారం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అస్సలు జగన్‌కు రాజ్యాంగంపై గౌరవం ఉన్నట్లు లేదన్నారు. శాసనసభకు జగన్ రానంటున్నారు కదా అని మీడియా ప్రశ్నిస్తే అసెంబ్లీకి రానని జగన్ చెప్పారా? అసెంబ్లీకి రాకపోవడానికి వైసీపీకి ప్రత్యేక రాజ్యాంగం ఉందేమో?నని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజ్యాంగంపై గౌరవం లేదు. ప్రజల మంచి చేయాలనే ఆలోచన లేదు. అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజల క్షేమంపై లేదన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆయన సద్వినియోగం చేసుకోలేదన్నారు. అందుకే ప్రజలు ఆయనను తిరస్కరించారన్నారు. జగన్ ప్రతిపక్ష హోదా సాధించలేకపోయారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అంతర్జాతీయంగా ముందుకు దూసుకుని వెళ్తుందన్నారు. ఎటువంటి

>>2

# ఎరువుల కొరతలేదు
### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. నేడు ఆయన విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ,పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయి. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుం టామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. రైతులసమస్యలు వెంటనే పరిష్క రించేలా జిల్లాకలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నా రని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. వివిధపోర్టుల నుండి, తయారీ సంస్థల నుండి 29,236,మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు

>>2

## నేతన్నలకు ఆప్కో
# బకాయిల చెల్లింపు

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతన్నలకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. తాజాగా చేనేతలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిల్లో 20 శాతం మేర చెల్లించాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు రూ.2,00,32,615.41లను ఆప్కో అధికారులు శుక్రవారం విడుదల చేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చింది. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలు పెంచేలా జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో చేనేత బజార్లు నిర్వహిస్తోంది. టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకుంది. 93 వేల చేనేత కుటుంబాలుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 11,488 మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తోంది. 50 ఏళ్లు నిండిన 92,724 మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కోకు వస్త్రాలు విక్రయించే నేతన్నలకు అయిదు శాతం జీఎస్టీ మినహాయిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 84 చేనేత సొసైటీల నుంచి ఆప్కోవస్త్రాలను కొనుగోలు చేస్తుంటుంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలకు సంబంధించి బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశాలు జారీచేశారు. తక్షణమే ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిలను చెల్లించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. మంత్రి ఆదేశాలకనుగుణంగా మొదటి విడతగా ఆప్కో అధికారులు రూ. 2,00,32,615.41లను శుక్రవారం విడుదల చేశారు. ఈ నిధులు ఆయా చేనేత సొసైటీల ఖాతాల్లో జమకానున్నాయి. రాష్ట్రంలో ఏడుడివిజన్లలో 84 సొసైటీలు ఉన్నాయి. ఆ సొసైటీలకు మొదటి విడ తగా రూ.2,00,32,615.41లబకాయిలుచెల్లించారు. శ్రీకాకుళం డివిజన్లలో ఉన్ననాలుగు సొసైటీలకు రూ.7,57,142లు, విజయనగరం డివిజన్లలో ఉన్న ఏడుసొసైటీలకు రూ. 3,44,007ల బకాయిలు విడుదలచేశారు. రాజమండ్రి డివిజన్లో 27 సొసైటీలకు

>>2

# అదుపులో డయేరియా



శుక్రవారం నందిగామలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సత్యకుమార్. చిత్రంలో ఎంపి కేశినేని చిన్ని, విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు

ఆ వ్యాధితో ఎలాంటి మరణాలు లేవు..
ఆరోగ్యరంగంలో ప్రయోగాత్మక సంస్కరణలు
పిపిపి విధానంలో 10 వైద్యకళాశాలలు
నందిగామలో 100 పడకల ఆస్పత్రికి మంత్రి సత్యకుమార్ శంకుస్థాపన

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యరంగంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేసారు. క్షేత్రస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. వైద్యరంగంలో మందులకు కొరత లేదన్నారు. తరుణ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్‌ల నుంచి పీహెచ్‌సీలు,సీహెచ్‌సీలు,ఏరియా ఆస్పత్రులకు అత్యాధునీక భవన వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. తురక పాలెంలో అనారోగ్య సమస్యలు. పలువురి మృతిగల కారణాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి పెట్టిందన్నారు. అక్కడిప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామన్నారు. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ

>>2

## బిసిల రక్షణ చట్టం
# కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



### మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** బీసీల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తమ ప్రభ్నుత్వ కట్టుబడి ఉందని, విష ప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్లో ఆయనమీడియాతో మాట్లాడుతూ

>>2

# వచ్చే మూడేళ్లలో అన్ని ఇళ్లకు మంచినీరు



రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చడానికి ప్రజల్లో చైతన్యం రావాలి: మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం జరిగింది. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రగా మార్చాలంటే ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని, ఎవరికి వారు తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రాష్ట్రమంతా స్వచ్ఛత నెలకొంటుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీల్లో ముందుగా స్వచ్ఛమైన తాగునీరు, సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లైట్లు, రోడ్లు ఇలా 18 రకాల సేవలు అవసరమని, ప్రజలు అందరికీ ఈ సేవలను అందించడానికి సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీల్లో వచ్చిన ఆదాయంలో సగం గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతుందని, అయినా దార్శనికుడైన సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలకు సుపరిపాలన అందించగలుగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు గతేడాది అక్టోబర్ 2న ప్రారంభించడం జరిగిందని, అప్పటికే గత ప్రభుత్వం వదిలివెళ్లిన 85లక్షల టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి క్లియర్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. అంత పెద్ద మొత్తంలో చెత్తను క్లియర్ చేయడానికి కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని, కాని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, ఎండీల సహకారంతో ఇప్పటికే 81 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని వివరించారు. మరో 20 రోజుల్లో మొత్తం చెత్తను క్లియర్ చేసి అక్టోబర్ 2 నాటికి లక్ష్యాన్ని నూరు శాతం చేరుకుంటామన్నారు. జపాన్, రష్యా, చైనా, ఇలా నేను ఏ దేశం వెళ్లినా మొదట సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణను పరిశీలిస్తానని తెలిపారు. ఆయా దేశాలు

>>2

వార్త

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకిరాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.

-నెహ్రూ

# ఓటర్ల సవరణకు 'సర్' కొత్తదారి!

సర్వసత్తాక ప్రజాస్వామిక దేశంలో ప్రజలు ఓటింగ్ హక్కులను కాపాడే సమగ్ర ఓటర్ల జాబితా తప్పక ఉండాల్సిందే. కానీ రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ ఏర్పాటైన నాటి నుంచి ఇంతవరకు ఓటర్ల జాబితాలు కాలానుగుణంగా మారుతూనే ఉంటాయి. దేశకాలమాన పరిస్థితుల ఆధారంగా ప్రతి ఒక వయోజనునికి ఓటు హక్కు ఉండితీరాల్సిందేనన్న లక్ష్యంతో ప్రతి ఎన్నికల సందర్భంలోనూ ఓటర్ల రివిజన్ కొత్త ఓటర్లు చేర్పు చిరునామాల మార్పు, కూర్పు వంటి విషయాల కోసం ప్రత్యేక రివిజన్లు, విస్తృత ఓటర్ల జాబితాలు రూపకల్పన జరుగుతూనే ఉంటుంది. అదొక నిరంతర ప్రక్రియ. ఎప్పటికప్పుడు అదొక సమగ్ర ఓటర్ల జాబితాయే. కాగా తాజాగా ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్రసవరణ (ఎస్ఐఆర్) పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి కొన్ని ప్రత్యేక నియమనిబంధనలు చేర్చింది. ఇలాంటి కార్యక్రమాలను ఎన్నడూ రాజకీయ పార్టీలు అడ్డు చెప్పలేదు. చెప్పగలిగిన సందర్భాలూ లేవు. ఎన్నికల కమిషన్ తనపని తాను చేసుకునిపోతుందనే ఓ దృఢఅభిప్రాయంతో రాజకీయ పక్షాలు ముందుకు సాగిపోయేవి. కాగా తాజాగా బీహార్‌లో తాజా సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలు సామాన్య ఓటరుకి అసౌకర్యంగా ఉందనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వంటి ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు వెలువడ్డాయి. అభ్యంతరాల వెంట ఆరోపణలు కూడా. 68లక్షల మంది ఓట్లు గల్లంతు చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల సంఘం ఎన్‌డిఏ పార్టీ పనుపున జాబితా రూపకల్పనలో అసాధారణ నియమాలు పెట్టిందని ఆరోపించాయి. చివరకు పేచీ దేశ అత్యున్నత ధర్మాసనం ఎదుటకి చేరి ఉభయ వర్గాలకూ మందలింపులు జరిగాయి. అయినా ఇంకా వివాదం పూర్తిగా ఓ కొలిక్కి వచ్చిందని చెప్పలేం.ఈ పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఆర్) చేపట్టేందుకు ఎన్నికల సంఘం ప్రణాళికలు వేస్తోంది.నిజానికి ఇలాంటి ఓటర్ల సర్వే కార్యక్రమాలు భారతదేశ జనాభాకు కొత్తేమీ కాదు. వలస వెళ్లిన ఓటర్లు చిరునామాలు, వారు ఓటు వేసే నియోజకవర్గాలు మారతాయి. ప్రతి ఓటరుకీ ఓటు హక్కు ఎక్కడికీపోదు.తాత్కాలిక కూలి పనులకో, సంచార జీవనానికి అలవాటుపడినవారికో వారి స్వస్థలాల్లోనే ఓట్లు నమోదై ఉంటాయి. ఓట్ల ప్రాంతీయ బదలీలలో కూడా సంబంధిత ఫారమ్‌లలో పూర్తిగా వివరాలన్నీ నింపి ఇచ్చినా కొన్ని చోట్ల ఆ ఓటర్ల పాత ప్రాంతాల్లో ఓట్లు తొలగించకుండా కొత్త ప్రాంతాల్లో ఓట్లు అమల్లోకివచ్చేస్తాయి. ఇక్కడే ఓటర్ల జాబితా తప్పుల తడక అనో, రెండేసిచోట్ల ఓటరు కార్డులు అమలులో ఉన్నాయనో ఆరోపణలు వస్తుంటాయి. ఎన్ని కార్డులున్నా ఒకే ఓటు వేయగలరు.

ఇలాంటి అంశాలనే క్రోడీకరించుకుని కేంద్రప్రభుత్వం 'ఒకే దేశం ఒకే ఓటు'అన్న నినాదాన్నిచ్చింది.అందుకోసం తమ ఓటర్ల నమోదు ప్రక్రియలో తమవంతు భాగస్వామ్యం ఉండేట్లు చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక ఓటరుదీ! ఈఅంశం మీద జాతిలో చైతన్యం రావాల్సి ఉంది. ఎన్నికల సంఘానికి శేషన్ వంటి మహాశయులు అందించిన మార్గదర్శకాలు, సూచనలు అన్ని ఆచరణాత్మకమైనవే. అనుసరణీయమే. తాజాగా ప్రస్తుతం ఎన్నికల సంఘం కేవలం కేంద్ర పాలకుల అడుగులకు మడుగులొత్తే దిశగా 'సర్' నిబంధనలు రూపొందించిందని, ఆ నేపథ్యంలోనే బీహార్‌లో తమకు సానుకూలమైన ప్రజల ఓట్లు గంపగుత్తగా తొలగించారన్న ఆరోపణలు విన్నాము. బీహార్ విషయంలో అటు ఎన్నికల సంఘామూ, కాంగ్రెస్ తదితర విపక్షాలు బాధ్యతారహితంగా వ్యవహరించాయని సుప్రీంకోర్టు దుయ్యబట్టింది. దేశవ్యాప్తంగా 'సర్' ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మొదలెట్టేస్తే కేవలం బీహార్ ఎన్నికల కోసమే సవరణ ప్రక్రియ మొదలెట్టారన్న ఆరోపణలకు చెక్ బెట్టడం కోసమా?అన్నట్లు ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలకూ కేంద్ర పాలిత ప్రాంతాలకూ విస్తరిస్తూ 'సర్' బాధ్యతను తలకెత్తుకుంది. సాధారణ స్థాయిలో చాపకింద నీరు చందాన జరిగిపోయే విస్తరణ, సవరణ, ప్రక్రియ జరపాల్సిన ఎన్నికల సంఘం తనప్రత్యేక ఆలోచనలతో ముందుకెళ్లడం విమర్శనాత్మకంగాఉంది. ఓటరు దరఖాస్తు లేకుండా వారి తరపున వీధులకెక్కుదామనుకున్న విపక్షాల తీరును ఎండగట్టినట్లే, ఆధార్ గుర్తింపు కార్డును అనుమతించని ఎన్నికల సంఘం ధోరణినీ సుప్రీం సరికాదదంది. బీహార్ పరిస్థితులు చక్కబరచకుండా ఆఘమేఘాల మీద కేంద్ర ఎన్నికలసంఘం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టొరల్ అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నాడు ఢిల్లీ వర్క్‌షాప్‌లో 'సమగ్ర సవరణ' నిర్వహణకు ఆమోదముద్ర వేసింది. అక్టోబరు 1నుంచి ఇందుకోసం సన్నద్ధమవ్వాలని సూచించింది. నిర్దిష్ట విధానాలను క్రోడీకరించకుండా ఈ నిర్ణయం తీసుకుని ఉంటే మళ్లీ బీహార్ తకరారుతప్పదు. రాష్ట్రాల వారీవివాదాలు తలెత్తకుండా సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలకు లోబడి సమగ్ర ఓటర్లు సర్వే, విశ్లేషణ ప్రక్రియ మొదలుకావడం అత్యవసరం.వచ్చే యేడాది తమిళనాడు, ఒడిశా, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్ శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడం ఎన్నికల సంఘం విధి. గతంలోలా విపక్షాలపై సవాళ్లు, నోటీసులు, వంటి తీవ్ర చర్యల ప్రస్తావనలేకుండా ఎన్నికలసంఘం సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. ఇంతక్రితం అన్ని ఎన్నికల సంఘాల బాధ్యులు ఇదేపద్ధతిలో బాధ్యతలు నిర్వహించారు. వారి అనుభవాలే ప్రస్తుత ఇ.సి.కి అనుభవైక వేద్యమే!

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



స్వామి వివేకానంద

కొంతమందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.



ఫ్రాంక్లిన్

# విస్తరిస్తున్న విష సంస్కృతి

**మమ్మీ డాడీ చదువులుంటే ఉండనివ్వండి వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచే పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానంలోమార్పు తేవాలి. దశాబ్దాల తరబడి శ్రమించి వడబోసి రచించి జాతికి అందించిన వేమన, సుమతీ, నర్సింహో, దాసరి లాంటి శతకాలకు బోధనలో కాస్త చోటుకల్పించాలి. అలాగే సైబర్ కేఫ్ పబ్‌లు,నీలిచిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ప్రభుత్వం ఉక్కుపాదంమోపాలి. ముందుగా చెవులు భరించలేని విధంగా శబ్దకాలుష్యాన్ని పరాకాష్ఠకు చేరుస్తూ ప్రజారోగ్యానికి చేటుతెస్తున్న డిజేలను పూర్తిగా నిషేధించాలి.పండగలన్నీ శుభప్రదంగా జరిగేలా చూడాలి.మాదకద్రవ్యాల వ్యాపారం విస్తరించేందుకు ఈ పండగలను ఉపయోగించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పాలకులతోపాటు ప్రజలు,స్వచ్ఛందసంస్థలు ఇందులో భాగస్వామ్యం కావాలి. ప్రధానంగా తల్లిదండ్రులు తమపిల్లలు ఈ విషవలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణాజ్ఞానం ఈ చదువులతోపాటు పెంపొందాలి. అందుకు విద్యాబోధనే కాదు పరిసరాలు కూడా ఎంతో దోహదపడతాయి. గతంలో రాజులు తమ కుమారుల విద్యాబోధన కోసం ఆశ్రమాలకు పంపించేవారు. ఇతర విద్యార్థులతో పాటు కలిసిమెలిసి చదువుకొని సాధ్యమైనంతవరకు తాము రాచబిడ్డలమనే రాజరిక ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం.విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అత్యంత ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేసి దేశ విదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. అందులో సందేహం లేదు. కానీ అదే సమయంలో పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతుండడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. జరిగిన, జరుగుతున్న పరిస్థితులు గమ నిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతున్న దేమోననిపిస్తున్నది. మొన్న వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కొందరు యువతీయువకులు చేసిన అల్లర్లు అంతా ఇంతా కాదు. వాహనాలపైనే దేవుడి ముందు వెర్రి గంతులు, వేసిన చిందులు, కేరింతలు, వెకిలి చేష్టలతో వెర్రి తలలు వేస్తున్న విషసంస్కృతి పరాకాష్ఠకు చేరిందని చెప్పొచ్చు.అసలు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. ఈ ఆనందకేళిలో అదుపు తప్పి స్పృహకోల్పోయినవారు కూడా ఉన్నారు. ఈసారి చెవులు బద్దలయ్యే డిజే (డిస్కో జాకీ) శబ్దాలు పోలీసుల కృషితో కొంత తగ్గినా కళ్లు చెదిరే రంగురంగుల జిలుగు వెలుగులతో వారు చేసిన హడావిడి హంగా మా అంతా ఇంతా కాదు. కొన్ని ప్రాంతాల్లో ఆస్పత్రుల్లో రోగులుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. భరించలేని శబ్దాలు, గుండెరోగులకు, చెవుల సమస్యలున్నవారికి ప్రమా దకరమని డాక్టర్లే చెబుతున్నారు. ఎవరు ఎంత పెద్ద శబ్దాలు చేస్తే కళ్లుమిరిముట్లు గొలుపే లైట్ల కాంతుల్లో నాట్యం పేరుతో ఎంత కుప్పిగంతులు వేస్తే అంతగొప్ప అన్నట్లు తెగరెచ్చిపోయారు. అందరూ అలా చేశారని చెప్పడం లేదు. సంప్ర దాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించనివారు కూడా ఎందరో ఉన్నారు. జంట నగరాలతోపాటు శివారు ప్రాంతాల్లో ఈ యేడాది దాదాపు రెండు లక్షల అరవైవేలకు పైగా విగ్రహాలు కొలువు తీరాయి. అందులో ఈ డిజేలతో హంగామా చేస్తూ లూజ్‌పేపర్ శాట్స్ ఇష్టానుసారంగా వెదజల్లుతూ కేరింతలు కొడుతూ అదే మన నాగరికత అని భావించి అందులో మునిగితేలుతున్నవారు పది,ఇరవై శాతం మందికంటే ఎక్కువ ఉండక పోవచ్చు. కానీ ఆ శోభాయాత్ర అంతా తమదైనట్లుగా విష సంస్కృతిని చూపిస్తున్నారు. ఈసారి వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందో బస్తు చేశారు.వేలాది మంది పోలీసు బలగాలు ఏకంగా నలభైగంటలకుపైగా భద్రతా ఏర్పాట్లలలో నిమగ్నమైనారు. రెండులక్షలా అరవై వేలకు పైగా విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరగడంలో పోలీసులు పాత్ర విస్మరించలేనిది. కాని రానురాను ఈ పాశ్చాత్య విషసంస్కృతి విస్తరించడం పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమౌతున్నాయి. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోనే కాదు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆ మాటకొస్తే దేశ వ్యాప్తంగా ఇదే తంతు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఇప్పుడు నగరాలను దాటి కుగ్రామాలకు సైతం దాటిపోతున్నది. జనజీవన ప్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే కూచి పూడి,

## ఒక్క మాట

భరతనాట్యం, జానపద కళలు, పాశ్చాత్య నాగరికత వెల్లువలో ఆధునిక ముసుగులో క్రమేపీ కనుమరుగైపోతున్నాయి. కళాసంస్కృతిని కాపాడుకోలేకపోతున్నామేమోననిపిస్తున్నది. గతంలో మనం వినాయక చవితికే కాదు దసరా, దీపావళి సంక్రాంతి ఇలాంటి పండుగలకు అన్నింటికి కూడా ఆయా ఆచార వ్యవహారాలకు అద్దం పట్టే జానపద కళలు, పురాణాలతో, హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, నాటకాలు, పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించుకునేవారు. ప్రతి కళారూపం మన సంస్కృతికి అద్దం పట్టడమేకాక ప్రజలకు ధర్మాధర్మా వివేచన, ఆలోచనలో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేది. తాము వేసే ప్రతి అడుగులోనూ సంస్కృతీ నాగరికతల విశిష్టత పరిణామాలు గుబాళిస్తుండేవి. ప్రతిమాటలోనూ సభ్యతా సంస్కారాలు తొణికిసలాడుతుండేవి. ఇక దసరా గురించి చెప్పక్కర్లేదు. ముఖ్యంగా తెలంగాణలో అత్యంత ప్రధాన పండుగ కొన్ని రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మ పాటలు జనజీవనాన్ని అద్దం పట్టే విధంగా ఉంటాయి. ఒక్కొక్కరోజు ఒక్కోరకం పాటలు పాడుతూ ముఖ్యంగా మహిళలు ఆటపాటలతో అలరిస్తారు. చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఆహ్లాదకరంగా గడుపుతారు. ఇక సంక్రాంతి అతి పెద్ద పండుగ. ఆంధ్ర ప్రాంతపు ప్రజలు నిర్వహిస్తారు. అక్కడ గొబ్బెమ్మ పాటలు, బోగిమంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటలు, పారువేటలతోపాటు ఎన్నో కళలు ప్రదర్శించేవారు. అలాంటి వాటిలో కొన్ని నేటికీ కొనసాగుతున్నా రానురాను కనుమరుగవుతున్నాయి. ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసే కోడిపుంజుల పోటీలు,పందాలు ఇప్పుడు ఒక జూదంగా మారిపోయింది. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. మొత్తం మీద ఆనాటి కళలు అన్నీ కనుమరుగవుతూ వాటి స్థానంలో ఇప్పుడు డిస్కో, రికార్డింగ్ డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ప్రజల ముందు అంగంగ ప్రదర్శన చేస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు కూడా తమ హోదా, వయసు మరిచి స్టేజీలు ఎక్కి తైతక్కలాడుతూ జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్నారు. పండగలైనా, శుభసందర్భాల్లోనే కాదు విషాద సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు కూడా ఇలాంటి కుప్పిగంతులు వేస్తున్నారు. పండుగల్లో మద్యం వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. పాలకులు కూడా ఈ పండుగలను తమకు ఆదాయవనరుగా మార్చుకుంటున్నారనే ఆరోపణను కొట్టివేయలేం. దసరా పండుగ దినాల్లో మద్యం రికార్డుస్థాయిలో అమ్మకాలు జరుగుతున్నాయి. ఆ మత్తులో వారు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక గ్రామంలో జాతర సందర్భంగా అమ్మవారికి పొట్టేల్‌ను బలి ఇచ్చేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఆ మేరకు పొట్టేల్‌ను తీసుకువచ్చి అమ్మవారి ముందు నిలబెట్టారు. పొట్టేల్‌ను నరికే మనిషి పూర్తి మైకంలో తాను ఎవరిని నరుకుతున్నాడో తెలియని పరిస్థితిలో పొట్టేలుకు బదులు ఆ పొట్టేల్‌ను పట్టుకున్న యువకుడి తలను నరికివేశాడు. ఇలాంటి ఎన్నో విషాద సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వపరంగా కూడా మనసంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు అవసరమైన కృషి జరగడం లేదనే చెప్పొచ్చు. కొత్తగా ఇటీవల క్యాషినో సంస్కృతికి కూడా శ్రీకారం చుడుతున్నారు. పబ్‌లు, క్లబ్‌లు పెరిగిపోతున్నాయి. ఈ సంస్కృతి గతంలో పురుషులకే పరిమితమయ్యేది. క్రమేపీ యువతులు కూడా భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే విషయం మధ్యతరగతి యువతీయువకులు ఏదో విధంగా వాటిలో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు.ఇందులో మాదకద్రవ్యాలను చొప్పించడంతో యువత బలైపోతున్నది. అసలు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి కార్యక్రమాలు జరగడం లేదని చెప్పొచ్చు. మమ్మీ డాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి వాటితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానంలో మార్పు తేవాలి. దశాబ్దాల తరబడి శ్రమించి వడబోసి రచించి జాతికి అందించిన వేమన, సుమతీ, నర్సింహో, దాసరి లాంటి శతకాలకు బోధనలో కాస్త చోటు కల్పించాలి. అలాగే సైబర్ కేఫ్ పబ్‌లు, నీలి చిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి. ముందుగా చెవులు భరించలేని విధంగా శబ్దకాలుష్యాన్ని పరాకాష్ఠకు చేరుస్తూ ప్రజారోగ్యానికి చేటు తెస్తున్న డిజేలను పూర్తిగా నిషేధించాలి. పండగలన్నీ శుభప్రదంగా జరిగేలా చూడాలి. మాదకద్రవ్యాల వ్యాపారం విస్తరించేందుకు ఈ పండగలను ఉపయోగించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పాలకులతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యం కావాలి. ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ విషవలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చివరిగా ఒక్కమాట వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించేది పిల్లలకు వారు ఇచ్చిన ఆస్తిపాస్తులు కాదు. సభ్యతాసంస్కారాలు.ప్రజల భాగస్వామ్యమే సంస్కృతి సంప్రదాయాలకు పరిరక్షణకు ఏకైక మార్గం. ●

# ఇంటికో ఇంకుడు గుంత ఇంకెప్పుడు!

పూసాల సత్యనారాయణ

భాగ్యనగరం సొగసులు చూడతరమా? ఒంపులు సొంపులతో వర్షాకాలాన్ని వాటేసుకుంది. రోడ్లు సెలఏరులైదుముకు చౌరస్తాలు నదులై పొంగి పొరలుజలదిగ్బంధనలో చిక్కి పోయేరు.మ్యాన్ హోల్స్‌లో మునిగిపోయేరు. ఆ దృశ్యాలు అదృశ్యం కాని చరిత్రలో నిలిచిన గాయాలు. శతాబ్దాలు గడిచినా రోడ్ల గతిఇంతేనా! ఇంతకు ప్రజలు ఎన్నుకున్న పాలకులు ఏమి చేస్తున్నట్లు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడమేనా! ప్రజాధనం ఎక్కడ జారిపోతుంది. నీటి సమస్య సమస్యగానే ఉండిపోవాలా? ప్రజా సంక్షేమం కాలుష్య కోరల్లో చిక్కుకొని మరణం అంచున ఉండాలా? అరచేతిలో స్వర్గం చూపెట్టే ఈ రాజకీయ నాయకుల మత్తు ఎప్పుడు వదిలేది? ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వాడుకొని అమెరికాలోని రోడ్ల మాదిరిగా చేయలేరా? ప్రభుత్వ ఆదాయం కార్పొరేట్ దిగ్గజాల జేబుల్లోకి బడా నాయకుల ఇంటిలోకి పరుగులు పెడుతుందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. తెలంగాణ రాష్ట్రసంపద మిషన్ భగీరథ పైప్‌లలో లీకై అక్రమ నల్లా కనెక్షన్‌లతో వీకై నీటిఎద్దడి తీర్చేనా ! మరోపక్క జి.హెచ్.ఎం.సి అధికారులు నియమ నిబంధనలు తుంగలో తొక్కి అవినీతి పంట పండించి భవన నిర్మాణ కార్మికుల నిండుప్రాణాలు తీస్తున్నారే తప్ప ఇంటికో ఇంకుడు గుంత ఉండేలా శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నారా? మచ్చుకైనా కానరాని అజమాయిషీ.నీటి వినియోగదారులలో కూడా ఆలోచన విధానం మారాలి. ఇంటి పైకప్పు నుండిపడే ప్రతివాన చినుకును ఒడిసి పట్టి ఇంకుడు గుంతలద్వారా భూమిలో ఇంకిపోయేలా చేయాలి.వాటర్ ట్యాంకర్లు ఇంకెందుకు? బహిరంగ ప్రదేశాలలో వర్షపు నీరుకు కళ్లెం వేసి గుంతలలోకి మళ్లిస్తే రోడ్లపైకి నీరు వచ్చేనా! చిన్న పెట్టుబడితో నీటి సమస్య పరిష్కారం అయ్యేది ట్యాంకర్లు తెప్పించుకొని లక్షలుఖర్చుపెట్టడం ఎందుకు?అదే డబ్బుతో పొదుపు చేయవచ్చు కదా ! మైండ్ సెట్ మారినప్పుడే ఫలాలు అందిపుచ్చుకోవచ్చు. సంస్కృతి, సంప్రదాయాల, పేరిట డబ్బు వృథా చేసేవారు, కల్తీఫుడ్ ఆన్‌లైన్‌లో తెప్పించుకొని రుగ్మతలు కొని తెచ్చుకొనువారు, లక్షలు ఖర్చు పెట్టి పుణ్యక్షేత్రాలు దర్శించువారు, ప్రాణం నిలిపే నీటి కొరకు వర్షపు నీటిని ఒడిసిపట్టి ఇంకుడు గుంతలలోకి మరల్చలేక పోతున్నారే! ఇదేమీ విడ్డూరం! ప్రగతికి కడు దూరం.చెట్లు పెట్టిపోషించ లేరా? నీరు వృథా కాకుండా చూడలేరా? మరో వైపు చూస్తుంటే మన పాలకులు ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి ఉచిత పథకాలతో అప్పులుచేసి వడ్డీలు కడుతూనే ఉన్నారు. ప్రజల కిచ్చిన హామీలు నెరవేర్చలేక పథకాలు అమలు చేయలేక ప్రతిపక్షాలు ప్రశ్నించితే సరైనసమాధానం ఇవ్వలేక అయోమయ పరిస్థితిలో ఉండడం ప్రతిరోజుమనం దినపత్రికలలో చూస్తూనే ఉన్నాం. ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు జనజీవనాన్ని స్తంభింపచేసినాయి. గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలు పొంగి పొరలినా భూగర్భ జలాలు ఇంకా అడుగంటే ఉన్నాయి. వెయ్యిఅడుగుల లోతు తవ్వినా బోర్లలో నీటి చుక్కఉంటే ఒట్టు.ఈ పాపం మనిషి చేసిందే కదా ! అడవులను నరకడం ఇష్టారాజ్యంగా బోర్లతో భూమి చిల్లులు చేయడం.ప్రకృతిని ఏడిపించడం మొదలైన వాటికి బ్రేక్ వెంటనే పడాలి. బాధ్యత ఒక్క ప్రభుత్వానిదే కాదు ప్రజలపై కూడా ఉన్నదన్న సంగతి మరచిపోరాదు. ఏదిఏమైనా భూగర్భ జలాలు అడుగంటకుండా చూడాల్సిన బాధ్యత జలమండలి పరిధిలోకి వస్తుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతలు ఉంటేనే నల్లా కనెక్షన్‌తో క్యాన్ నెంబర్ కేటాయించబడుతుంది. చుట్టుపక్కల పడిన వర్షపు నీరు ఆ ఇంకుడు గుంతలోకి చేరే విధంగా పైపుల ద్వారా ఏర్పాటు చేయాలి. ●

# ప్రజావాక్కు



### నేపాల్‌లో పాలనా సంక్షోభం

నేపాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత ( జెన్ జెడ్) చేపట్టిన దేశవ్యాప్త నిరసనలు తీవ్రరూపం దాల్చడం, వారిని అదుపు చేసేందుకు జరిపిన అణిచివేతలో ముప్పై మంది ప్రాణాలు కోల్పోవడం, వందల మంది గాయాల పాలు కావడం బాధాకరం.ప్రస్తుతం అక్కడి ప్రధాని రాజీనామా చేయడం,సైన్యం పరిస్థితిని అదుపులోకి తీసుకోవడంతో కొంతమేరకు శాంతినెలకొంది. సామాజిక మాధ్యమాల్ని ప్రభుత్వం నిషేధించడం,తమ స్వేచ్ఛను నిరోధించడంలో భాగంగా యువత భావించడంతో ఉద్యమం మరింత ముదిరిపోయినా,అంతకు మించి ఎన్నాళ్లుగానో తమలో గూడుకట్టుకున్న అసంతృప్తి, విసుగు నిరసనలు అంతర్లీనంగా అసలుపాత్రవహించాయి. రాజకీయ పక్షాలు కుప్రజల్లో పలుకుబడి తక్కువ.ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడిన ముప్పైఏళ్లలో ముప్పైమంది పాలకులు మారారు.

- డా.డి.వి.జి. శంకరరావు,పార్వతీపురం

### దసరా సెలవులు ఈనెల 22 నుంచి ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలకు సెప్టెంబర్ 24తేదీ నుంచి ఇస్తున్నట్లు అకాడమిక్ క్యాలండర్‌లో తెలిపింది.కానీ సాధారణంగా దసరా పండుగ సెలవులు ప్రతీ సంవత్సరం స్కూళ్లకు మహాలయ అమావాస్య రోజు నుంచి ఇస్తారు.కానీ ఈ విద్యాసంవత్సరం మూడు రోజులు తగ్గించి దసరాసెలవులు అకడమిక్ క్యాలండర్‌లో చూపారు. ప్రభుత్వం సెలవులు కుదించడం తగదని పలు ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి.దసరా పండుగ సెప్టెంబర్ 22నుంచి ప్రారంభమవుతున్నది కాబట్టి ప్రభుత్వం స్కూళ్లకు దసరా పండుగ సెలవులు సెప్టెంబరు 22 నుంచి ఇవ్వాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### సినీ పరిశ్రమను విభజించాలి

తెలుగు రాష్ట్రాల విభజన జరిగింది కాబట్టి సినీ పరిశ్రమ కూడా విభజించాలి. తెలంగాణాకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఛాంబర్‌లు ఏర్పాటు చేయాలి.అలాగే అవార్డులను రెండు తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకంగా ఇవ్వాలి. నటులు ఎక్కడైనా నటించవచ్చుకాని సినీపరిశ్రమలను మాత్రం విభజించాలి. ఆంధ్రప్రదేశ్‌లో స్టూడియోల నిర్మాణంసినిమాల నిర్మాణం జరగాలి. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- డి చాంద్ బాషా,కర్నూలు

### కృత్రిమ మేధస్సు ఉపయుక్తం

ఈరోజు వేగంగా మారుతున్న కాలంలో మనం చేసే సమావేశాలు చాలాసార్లు గందరగోళంగానే ముగుస్తున్నాయి. ఏ నిర్ణయం తీసుకున్నామో, ఏంచేయాలో స్పష్టంగా తెలియకపోవడం సాధారణం అయిపోయింది. ఇలాంటి సమయంలో కృత్రిమ మేధస్సు ఒక కొత్త ఆశగా మారుతోంది. ఇది మనం మాట్లాడిన విషయాలను సారాంశంగా రాసి పెట్టడం, ముఖ్యమైన నిర్ణయాలను గుర్తుంచుకోవడం, పదేపదే వచ్చే సమస్యలను చూపించడం చేస్తుంది. ఇలా చేయడంవల్ల సమయం కూడా ఆదా అవుతుంది, పనులు కూడా సులభంగా జరుగుతాయి. మన దేశంలో వ్యాపారాలు, కార్యాలయాలు అనేక ప్రాంతాల్లో, భిన్నమైన సమయాల్లో పనిచేస్తున్నాయి.ఈపరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు చాలా ఉపయుక్తం. ఇది మన ఆలోచనలకు బదులు కాదు, కానీ మన పనులకు తోడ్పడుతుంది. దాంతో పెద్దలు నిజంగా ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టగలరు. మరి దీన్ని సరిగ్గా వాడితే, అంటే భద్రతా నియమాలు పాటిస్తూ, మన పనితీరులో కలపగలిగితే, సంస్థల పనితీరు ఇంకా మెరుగవుతుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాస్వామ్యానికి అడ్డంకి కాకూడదు

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ల వైఖరిపై సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లినఅంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగపరంగా సముచితం కాదని రాష్ట్రం స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యంలో శాసనసభ అనేది ప్రజల సంకల్పానికి ప్రతిబింబం. ఆ సభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ తక్షణమే ఆమోదం తెలపాలి లేదా అభ్యంతరం ఉంటే తిరిగి పంపాలి. కానీ దీర్ఘకాలం నిర్ణయం తీసుకోకుండా వాయిదా వేయడం పాలనా ప్రక్రియను అడ్డుకుంటుంది.ఇది ప్రజలమద్దతుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని నిలువరించే ప్రయత్నంగా మారుతుంది.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

విజయనగరం జిల్లాలోని అన్ని గ్రామాల్లో మున్సిపల్ కార్పొరేషన్‌ల్లో శునకాల బెడద తీవ్రంగా ఉంది. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాళ్లకు పాదచారుల వెంటబెడుతున్నాయి. కారు, స్కూటర్‌ల సీట్‌లను కొరికి పాడు చేస్తున్నాయి. కుక్కలకు సంతానోత్పత్తి కలగకుండా ప్రభుత్వం ఇంజెక్షన్‌లు చెయ్యాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పిల్లలను నేరస్తులను చేస్తున్నదెవరు?

డాక్టర్ నీలం సంపత్

మన దేశం తరతరాలుగా మాతృ దేవోభవ ,పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ అనే ఆర్యోక్తిని త్రికరణ శుద్ధిగా అమలు పరుస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి నిలువెత్తు నిదర్శనంగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. నిన్న మొన్నటి వరకూ బలమైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తోడ్పాటుతో ప్రభుత్వ విద్యా వ్యాసంగం పునాదిగా పసితనం నుండే నేటి బాలలు అత్యున్నతమైన మానవీయ విలువలతో కూడిన రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడేవారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బాల్యంనుండి శైశవ దశకూ,ఆ తదనంతరం యుక్తవయస్సుకూ ఎదిగే పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తప్పులు చేస్తే వాటిని సరిచేస్తూ వారిలో సత్ప్రవర్తనకుఊపిరులూదుతూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కుటుంబ సభ్యులు ఎంతగానో కృషిచేసేవారు.ఆదర్శ సమాజంలో పిల్లల ఎదుగుదలపై సమాజం సైతం నిరంతర నిఘానిఘా కొనసాగించేది. ఎక్కడైనా ఒకరో ఇద్దరో జన్యులోపాల రీత్యా ఒకటీ అరా తప్పులో, నేరాలో చేస్తే సదరు సమాచారాన్ని తల్లిదండ్రులకూ, కుటుంబానికి చేరవేయడం ద్వారా నాడే వారిని గుర్తించి భవిష్యత్‌లో అలాంటి తప్పులు మళ్ళీ చేయకుండా నిరోధించి మంచి నడవడికతో జీవించేలా తగు చర్యలను తీసుకోవడానికి వెనుకాడకపోయేదని చెప్పక తప్పదు. ఈ సమాజంలో ప్రతి మనిషికీ తల్లే తొలి గురువు. కుటుంబమే మొదటి పాఠశాల అనే నానుడి ఉమ్మడి కుటుంబాల్లో అక్షర సత్యంగా భావించబడేది. ఐతే నేటితరం పిల్లలకు ఈ సౌలభ్యం అందుబాటులో లేదనే చేదు నిజాన్ని జీర్ణించుకోక తప్పదు. వయస్సుతోపాటు వారిలో వచ్చేశారీరక, మానసిక మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సన్మార్గంలో నడిపించే గురుతరమైన బాధ్యతను నిర్వర్తించే ఉమ్మడి కుటుంబం దాదాపు అంతరించే దశకు చేరువలో వుంది. ఆకాశాన్నంటుతున్న ధరల్లో ఓ కుటుంబం తన కనీస అవసరాలను తీర్చుకోవాలన్నా భార్యాభర్తలు ఇద్దరూ ఏదో ఒక ఉద్యోగం చేయక తప్పడం లేదు.మరికొన్ని కుటుంబాలు మంచి సౌకర్యవంతమైన లేదా భోగ లాలసతతో కూడిన జీవనాన్ని గడపడం కోసం ఇద్దరూ ఉద్యోగాలు చేయడం తప్పని సరిగా మారుతోంది. ఇక మూడో కోవకు చెందిన కుటుంబాలు అత్యంత పేదరికంతో ఇద్దరి రెక్కాడితే గాని ఆ కుటుంబం ఆకలి తీరని పరిస్థితుల్లో వారి పిల్లలు ఇంటి వద్ద ఒంటరిగా జీవించాల్సివస్తున్న నేపథ్యంలో సాంకేతికత వెన్నుదన్నుగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లే అందరి పిల్లల సర్వస్వంగా మారిపోతున్నాయి. కోట్లున్న కోటీశ్వరుల దగ్గర నుండి మధ్యతరగతి వారే కాదు పేదవారు సైతం మొబైల్ ఫోన్లను స్టేటస్ సింబల్‌గా భావించి తమ పిల్లలకు వాటిని సమకూరుస్తున్నారు. తద్వారా పిల్లలు ఆన్‌లైన్‌కి అడిక్ట్‌అవుతూకొన్ని



సందర్భాలలో కొంత మంది పిల్లలు మొబైల్ కొనివ్వని తమ తల్లిదండ్రులను చంపుతుంటే మరికొంత మంది పిల్లలు మొబైల్ కోసం మారాం చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిన్న జగిత్యాల జిల్లాలో ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసగా మారిన పిల్లవాడిని వారించినందుకు ఆత్మహత్య చేసుకున్నవైనం ఈధోరణికి ఓ ఉదాహరణగా భావించకతప్పదు. కృత్రిమ మేధస్సు ఆవిష్కరణ తోడ్పాటుతో నేటి సమాజ పురోభివృద్ధికి విజ్ఞానపు గవాక్షంగా మారిన ఆండ్రాయిడ్ ఫోన్ దాని వినియోగదారులకు అది లేని మానవ జీవనమే అసాధ్యమనే స్థాయిలో వారి దైనందిన జీవనాన్ని ఎంతో సౌకర్యవంతంగా మార్చిందనేది తిరుగులేని సత్యమే. ఐతే నాణానికి మరో వైపుగా ఫోక్సో చట్టంతో పాటు హిందూ న్యాయ సంహిత తదితర చట్టాలను బేఖాతర్ చేస్తూ అంచనాలకు అందకుండా ఇంటర్ నెట్ ఓ ఘోర విలయాన్నే సృష్టిస్తోంది. స్మార్ట్ ఫోన్ సున్నితంగా టచ్ చేయడం ద్వారానో,లేదా అది కూడా కష్టమనిపిస్తే వాయిస్ కమాండ్ ద్వారానోమనిషిని మృగంగా మార్చే క్రైమ్ కంటెంట్‌తోపాటు అత్యంత జుగుప్సాకరమైన పోర్న్ సైట్‌ల ద్వారా, వాటితో సరిసమానమైన అశ్లీలాన్ని ప్రసారం చేస్తున్న నెట్‌ఫ్లిక్స్,ఒటిటిలూ, క్రైమ్ సీరియళ్ల తమకు అత్యంత ప్రీతిపాత్రమైన ఆండ్రాయిడ్ స్క్రీన్‌పై నాట్యం చేస్తూ ఆకర్షిస్తుంటే వాటిని చూస్తున్న పిల్లల మనస్సుల్లో విషం నిండుతుందనడానికి సజీవ సాక్ష్యాలుగా నేడు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో స్మార్ట్ ఫోన్ల సావాసంలో పిల్లలు కరడుగట్టిన నేరస్తులుగా మారుతున్న దృష్టాంతాలు కోకొల్లలు.పెద్ద వారి దుష్కృత్యాల బారి నుండి మైనర్లను రక్షించడం కోసం జారీ చేయబడిన ఫోక్సో చట్టాలను సవరిస్తూ నేరస్తులుగా మారుతున్న మైనర్లను శిక్షించాల్సిరావడాన్ని బట్టి మైనర్ల ప్రవృత్తి ఎంత ప్రమాదకరంగా మారుతుందో గమనించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పోయినేడాది మన పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో అశ్లీల వీడియోల మైకంలో మునిగిన ముగ్గురు మైనర్ బాలురు ఓ తొమ్మిదేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా రేప్‌చేసి హత్యచేసినారనేది పోలీసుల అభియోగం.ఇవన్నీ సమీప గతానికి సంబంధించిన ఘోర నేరఘటనలైతే నిన్న గాక మొన్న హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలోసహస్ర అనే చిన్నారిని ఆమెసోదరుడి స్నేహితుడైన మైనర్ బాలుడు ఓ క్రికెట్‌బ్యాట్ దొంగతనం కోసం ఆమె ఇంట్లో ప్రవేశించి అడ్డుకున్న ఆమెను అత్యంత కిరాతకంగా హత్యచేసినకథనం దిగ్భ్రాంతిని గొలిపేదే. ఇలా పోలీస్ స్టేషన్ల గడప తొక్కినవి కొన్నైతే అక్కడ వరకూ చేరని దురంతాలు మరెన్నోననే నిజం గుర్తుకొస్తే గుండె ముక్కలౌతోంది. ఓ అధ్యయనం ప్రకారం మొత్తం బాలనేరస్తులుగా మారుతున్న వారిలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు మద్యం,గంజాయి తదితర మాదకద్రవ్యాలకు అలవాటుపడి నేరస్తులుగా జీవనాన్ని కొనసాగిస్తున్న వారు కేవలం పది శాతమే.ఇది జరగకుండా వుండాలంటే తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులంతా వారి పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి.ముఖ్యంగా ఎలక్ట్రానిక్‌గ్యాడ్జెట్లు ఓ.టి.టీలు, నెట్‌ఫ్లిక్స్ తదితర రకరకాల సోషల్ మీడియాల నుంచి పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత నిస్సందేహంగా తల్లిదండ్రుల దీ, సమాజానిదేనని చెప్పక తప్పదు. ●

# నేటి నుంచి ప్రధాని ఐదు రాష్ట్రాల్లో పర్యటన



## రూ.72వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఆ ఐదు రాష్ట్రాల్లో మిజోరం, అస్సాం, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ నెల 13 నుంచి 15 వరకు అంటే రేపటి నుంచి సోమవారం వరకు ఈ పర్యటనలు జరగనున్నాయి. ఈ పర్యటనల్లో భాగంగా ప్రధాని మొత్తం రూ.71,850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం ఉదయం 10 గంటలకు మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో రూ.9 వేలకోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసే బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు మణిపూర్‌లోని చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంఫాల్‌లో రూ.1200 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించి బహిరంగసభలో మాట్లాడతారు. సాయంత్రం 5 గంటలకు అస్సాం రాజధాని గువాహటికి చేరుకుంటారు. అక్కడ భారత రత్న భూపేన్ హజారికా 100వ జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఆదివారం అస్సాంలో రూ.18,530 కోట్ల విలువైన పారిశ్రామిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు దర్రాంగ్‌లో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అస్సాం బయో ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గోలాఘాట్‌లో నుమాలిగఢ్ రిఫైనరీలో ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో 16వ 'కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025' ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. అనంతరం బీహార్‌కు వెళ్లి పూర్నియా ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ బిల్డింగ్‌ను ప్రారంభిస్తారు. అనంతరం పూర్నియాలో రూ.36 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత నేషనల్ మఖానా బోర్డును ప్రారంభిస్తారు.



## ఉదయం ఢిల్లీ.. మధ్యాహ్నం ముంబయి హైకోర్టులకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశ రాజధాని ఢిల్లీలోని హైకోర్టులో శుక్రవారం తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ హైకోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఆగంతుకులు పంపిన ఒక ఈమెయిల్ భద్రతా వర్గాలను ఉరుకులు పరుగులు పెట్టించింది. ఈ బెదిరింపుతో అప్రమత్తమైన పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే హైకోర్టు ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం లోపు హైకోర్టులో బాంబు పేలుతుందని హెచ్చరిస్తూ గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించారు. ముందు జాగ్రత్త చర్యగా హైకోర్టు ప్రాంగణంలోని సిబ్బందిని, న్యాయవాదులను, ఇతర సందర్శకులను వెంటనే బయటకు పంపించి, ప్రాంగణాన్ని పూర్తిగా ఖాళీ చేయించారు. సమాచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటాహుటిన హైకోర్టుకు చేరుకున్నాయి. కోర్టులోని ప్రతి గదిని, ప్రాంగణంలోని అన్ని ప్రవేశాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. ప్రస్తుతానికి ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మెయిల్ వచ్చిన ఐపీ అడ్రస్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కనిమొళి తేవిడియా పేరుతో వచ్చిన ఆమెయిల్‌లో ఈ వారంలో తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కుమారుడి పైనా దాడులు చేస్తామని బెదిరింపులు పాల్పడినట్లు వెల్లడించారు. బాంబే హైకోర్టుకుకూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు ముంబై పోలీసులు తెలిపారు. కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. న్యాయస్థానం ప్రాంగణంలో ఎలాంటి పేలుడుపదార్థాలు లభ్యంకాలేదని,ఇది నకిలీబాంబు బెదిరింపుగా గుర్తించినట్లు తెలిపారు. మధ్యాహ్నం బాంబేహైకోర్టుకు బాంబుబెదిరింపు మెయిల్ వచ్చింది. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లాయర్లను, కేసుల విచారణ కోసం వచ్చిన ప్రజలను, కోర్టు సిబ్బందిని వెంటనే ఖాళీ చేయించారు. పోలీసులు,బాంబ్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలు చేపట్టారు. ఎలాంటి బాంబు లేదని తనిఖీల్లో తేలడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. మెయిల్ పంపిన వ్యక్తిని ట్రేస్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# భారత్ సైనికుల్ని కరిగించేందుకు చైనా ఆయుధాలు



## అమెరికా సెనెటర్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** అమెరికా సెనెటర్ బిల్ హాగెర్టీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను వాడిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందట సరిహద్దు ఘర్షణ సందర్భంగా డ్రాగన్ వాటిని మోహరించిందని పేర్కొన్నారు. పరోక్షంగా గల్వాన్ ఘర్షణను ప్రస్తావించారు. 'సుదీర్ఘ కాలంగా చైనా, భారత్ మధ్య సంబంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి. ఐదేళ్ల క్రితం వివాదాస్పద సరిహద్దు వద్ద ఘర్షణపడ్డాయి. అప్పుడు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను ఉపయోగించింది' అని బిల్ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనా సైనికుల మధ్య 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ జరిగింది. ఈ సమయంలో ఇరు దేశాల సైనికులు రాళ్లు, కర్రలతో తలపడ్డారు. ఈ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు అమరుల య్యారు. తమవైపు ఐదుగురు సైనికులు మరణించినట్లు చైనా చెప్పింది. అయితే మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువే ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల కాలంలో రెండు దేశాల సంబంధాలు కాస్త మెరుగుపడుతోన్న వాతా వరణం నెలకొంది. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి)వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది కీలక గస్తీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసి వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. ఎస్‌సిఒ సదస్సులో పాల్గొన్నారు. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగిస్తోన్న తరుణంలో ఈ పర్యటన జరిగింది.ఇది అమెరికాకు షాకిచ్చింది. ఈ నేపథ్యంలోనే సెనెటర్ వ్యాఖ్యలు రావడం గమనార్హం.



## భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా లక్ష్యం

### యుఎస్ రాయబారి సెర్గీ గోర్

**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** భారత్-అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యల చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యుఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్య మన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను యుఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో దాన్ని చైనా నుంచి దూరం చేయాల్సి ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జి కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు. యుఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువన్నారు. ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుందన్నారు.

ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న అడ్డంకులు త్వరలోనే తొలగిపోతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యుఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఇతర ప్రతినిధులను ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారని గోర్ పేర్కొన్నారు. వారు, అమెరికా వాణిజ్య ప్రతినిది రాయబారి జామిసన్ గ్రిర్‌తో సమావేశమవుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆశించదగిన ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా ప్రజల ప్రయోజనాలు, పరస్పర ప్రయోజకరమైన వాణిజ్య ఒప్పందాలను తాము కుదుర్చుకుంటామన్నారు.

**ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్?:** నవంబరులో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశంఉందని సెర్గీ గోర్ తెలిపారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూ స్తున్నారన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

**భారత్‌పై సుంకాలకు జి-7 దేశాలపై ఒత్తిడి:** ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో యుద్ధం ముగింపునకు రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని అమెరికా చేస్తోంది.

### కత్తితో తల నరికి.

## అమెరికాలో భారత సంతతి వ్యక్తి దారుణహత్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. డాలస్ నగరంలోని ఓ మోటల్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న చంద్రమౌళి నాగమల్లయ్య (50)ను సహోద్యోగి కత్తితో నరికి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోటల్ మేనేజర్ నాగమల్లయ్య వద్ద మార్టినెట్ అనే వ్యక్తి పని చేస్తున్నాడు. బుధవారం మల్లయ్య, మార్టినెజ్‌ల మధ్య చిన్న విషయంపై వాగ్వాదం జరిగింది. నిందితుడు మార్టినెజ్ మోటల్ గదిని శుభ్రం చేస్తుండగా.. విరిగిపోయిన వాషింగ్ మెషీన్‌ను ఉపయోగించవద్దని తెలిపాడు. ఈ విషయాన్ని తనకు డైరెక్ట్‌గా చెప్పకుండా మరో మహిళా ఉద్యోగితో చెప్పిం చడంతో మార్టినెజ్ ఆగ్రహానికి గురయ్యాడు. ఈ క్రమంలో వీరి మధ్య వాగ్వాదం పెరగడడంతో ఆవేశంలో మార్టినెజ్, మల్లయ్యను కత్తితో పలుమార్లు పొడిచాడు. అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా, వెంటాడి అతడి తలను నరికి చెత్తకుప్పలో పడేశాడు. ఈ దాడిని ఆపేందుకు బాధితుడి కుటుంబసభ్యులు ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. ఈ హత్యపై భారత కాన్సులేట్ ఎక్స్‌లో స్పందించింది. మల్లయ్య హత్య తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. నిందితుడిని పోలీ సులు అదుపులోకి తీసుకున్నారని వెల్లడించింది. బాధిత కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారికి సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది.

# హోసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం

### తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్



**హోసూరు, సెప్టెంబరు 12:** తమిళనాడులోని పారిశ్రామిక నగరం హోసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తెలిపారు. కృష్ణగిరి జిల్లాలో పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో 2,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. హోసూరులో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సదస్సు వేదికగా తమిళనాడు ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. మొత్తం 92 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, వీటి ద్వారా రాష్ట్రానికి రూ.24,307 కోట్ల పెట్టుబడులు రానున్నాయని స్టాలిన్ తెలిపారు. కొత్తపరిశ్రమల రాకతోప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 49,353 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పారిశ్రామిక, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో 53 పెద్ద కంపెనీలతో రూ.23,303 కోట్లకు, ఎంఎస్ఎంఈ శాఖ ద్వారా 39 సంస్థలతో రూ.1003.85 కోట్లకు ఒప్పందాలు జరిగాయి.సభలో సీఎంస్టాలిన్ మాట్లాడుతూ, 'మ్యాన్ ఆఫ్ స్టీల్' మాదిరి తాను తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించేలా ఉంటాయని అన్నారు. గతంలో ఒక చిన్న పట్టణంగా ఉన్న హోసూరు, నేడు దేశవిదేశీ పారిశ్రామికవేత్తల ను ఆకర్షించే స్థాయికి చేరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.400 కోట్లతో అధునాతన ఐటీ పార్క్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇటీవలే జర్మనీ, ఇంగ్లండ్ పర్యటనల ద్వారా రూ.15,516 కోట్ల పెట్టుబడులు సాధించామని, ఆ ఉత్సాహంతోనే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8,000 మందికి ఉపాధి కల్పించేలా రూ.1600 కోట్ల విలువైన నాలుగు కొత్త పథకాలకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. తమ నాలుగన్నరేళ్ల పాలనలో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 77 శాతం ఇప్పటికే ఫ్యాక్టరీల రూపంలో కార్యరూపం దాల్చాయని స్టాలిన్ వివరించారు.

# బీహార్ ట్రిక్కులు తమిళనాడులో చెల్లవు

### ఓటర్ల జాబితా సవరణపై మంత్రి దురైమురుగన్



**వెల్లూరు, సెప్టెంబరు 12:** తమిళనాడులో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరగనివ్వమని డీఎంకే సీనియర్ నేత, ఆ రాష్ట్ర మంత్రి దురై మురుగన్ అన్నారు. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ఒప్పుకోవడానికి ఇది బీహార్ కాదు. తమిళనాడు. ఇక్కడ ఆ ట్రిక్కులు పనిచేయవు' అని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడు రాష్ట్రం బీహార్ లాంటిది కాదని, ఇక్కడి ప్రజలు రాజకీయంగా బాగా చైతన్యం కలిగి ఉన్నారని దురై మురుగన్ అన్నారు. తమిళులను తప్పుదోవ పట్టించడం ఎవరివల్లా కాదని చెప్పారు. వెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీహార్‌తో పోల్చితే తమిళనాడులోపరిపాలన,నాయకత్వం మెరుగ్గా ఉన్నాయని అన్నారు.మాకు దళపతి నాయకత్వం ఉన్నదని, ఇక్కడ ఆ ట్రిక్కులు పనిచేయవని వ్యాఖ్యానించారు. ఇప్పటికే బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేంద్రఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సవరించింది. అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈసీ హడావిడిగా ఓటర్ల జాబితాను సవరించడం వివాదాస్పదమైంది. ఎన్నికల సంఘం కేంద్రంలోని అధికార బీజేపీకి అనుకూలంగా ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని విమర్శలు వెల్లువె త్తాయి. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌చేపట్టే అంశంపై ఎన్నికల సంఘం సమాలోచనలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రయత్నాలను మీడియా దురై మురుగన్ ముందు ప్రస్తావించింది. దాంతో ఆయన పైవిధంగా స్పందించారు.



## చక్రం ఊడిపోవడంతో స్పైస్‌జెట్ వెంటనే టేకాఫ్

**కాండ్లా(గుజరాత్), సెప్టెంబరు 12:** సాధారణంగా విమానంలో ఏలోపం తలెత్తినా పెను ప్రమాదానికి దారితీస్తుంది. అందుకే విమానాల టేకాఫ్‌కు ముందు సుదీర్ఘ తనిఖీ ప్రక్రియ ఉంటుంది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరిగినప్పటి నుంచి తనిఖీలు మరింత ఎక్కువయ్యాయి. ఏ చిన్న లోపం ఉన్నా టేకాఫ్‌కు ముందే విమానాలను నిలిపేస్తున్నారు. ఒకవేళ టేకాఫ్ అయిన తర్వాత సమస్యను గుర్తిస్తే వెంటనే తగుజాగ్రత్తలు తీసుకుని సేఫ్‌లాండ్ చేస్తున్నారు. శుక్రవారం కాండ్లా నుంచి ముంబైకి వెళ్తున్న స్పైస్‌జెట్ విమానానికి కూడా పెనుముప్పు తప్పింది. కాండ్లా ఎయిర్‌పోర్టు నుంచి విమానం టేకాఫ్ అయ్యింది. కానీ ఆ తర్వాత ఆ విమానం బయటివైపు చక్రం ఊడిపోయి రన్‌వేపై కనిపించింది. దాంతో పైలట్‌ను అప్రమత్తం చేసి ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమనాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు. శుక్రవారం మధ్యాహ్నం 15.51 గంటలకు విమానం సురక్షితంగా ముంబై ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యింది. ఈ విషయాన్ని స్పైస్ జట్ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు.

# సంస్థ సిబ్బందికి బ్రిటిష్ ఎయిర్‌వేస్ కొత్తరూల్స్

**లండన్, సెప్టెంబరు 12:** ప్రముఖ విమానయాన సంస్థ బ్రిటిష్ ఎయిర్‌వేస్ తమ పైలట్లు, క్యాబిన్ సిబ్బంది కోసం కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. సంస్థ ప్రతిష్ఠ, సిబ్బంది వృత్తిపరమైన రూపాన్ని కాపాడే లక్ష్యంతో ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఇకపై సిబ్బంది యూనిఫాంలో ఉన్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో కాఫీ, టీ లేదా ఇతర శీతల పానీయాలు తాగడంపై పూర్తి నిషేధం విధించింది. విమాన సిబ్బంది యూనిఫాంలో ఉండగా కేవలం నీళ్లు మాత్రమే తాగేందుకు అనుమతి ఉంది. అయితే, ఆ నీటిని కూడా ఇతరులకు పెద్దగా కనిపించకుండా జాగ్రత్తగా తాగాలని స్పష్టం చేసింది. కాఫీ, టీ వంటి ఇతర పానీయాలను కేవలం సిబ్బందికి కేటాయించిన స్టాఫ్ రూములు లేదా కేఫ్టేరియాలలో మాత్రమే సేవించాలని ఆదేశాలు జారీ చేసింది. పానీయాలకే పరిమితం కాకుండా, సిబ్బంది సోషల్ మీడియా వాడకంపై కూడా బ్రిటిష్ ఎయిర్‌వేస్ కఠిన ఆంక్షలు విధించింది. తాము బస చేసే లేఓవర్ హోటళ్లకు సంబంధించిన ఫొటోలు లేదా



వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. అధునాతన ఏఐ టూల్స్ ద్వారా ఫొటోల బ్యాక్‌గ్రౌండ్‌ను విశ్లేషించి హోటల్ లొకేషన్‌ను గుర్తించే ప్రమాదం ఉందని, ఇది సిబ్బంది భద్రతకు ముప్పుగా పరిణమించవచ్చని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఉన్న హోటల్ కంటెంట్‌ను కూడా తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించింది. సిబ్బంది యూనిఫాంలో విధులకు రావడం, ఇంటికి వెళ్లడం వంటివి కూడా చేయకూడదని ఆదేశించింది. సిబ్బందిపై బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఇలాంటి కఠిన నిబంధనలు విధించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాంలో ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని నిషేధించింది. సంస్థ తన బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకునేందుకే ఈ మార్పులు చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఈ నిబంధనలపై సిబ్బందిలో అంతర్గతంగా విమర్శలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం.

# బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారోకు 27 యేళ్ల జైలు



**బ్రాసిలియా, సెప్టెంబరు 12:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారోకి జైలు శిక్ష పడింది. సైనికకుట్ర కేసులో బోల్సొనారోకి 27 ఏండ్ల 3 నెలల జైలు శిక్ష విధిస్తూ ఆ దేశ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. 2022 ఎన్నికలలో తన ప్రత్యర్థి, వామపక్ష నాయ కుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా చేతిలో ఓడిపోయిన తర్వాత కూడా అధికారాన్ని చేజిక్కించుకోవాలని బోల్సొనారో కుట్ర పన్నినట్లు తేలడంతో ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ప్యానల్ శిక్ష ఖరారు చేసింది. దీంతో ప్రజాస్వామ్యాన్ని కూల్చేందుకు కుట్ర పన్నిన కేసులో జైలు శిక్ష పడిన మొదటి మాజీ అధ్యక్షుడిగా నిలిచారు. 2022 నాటి ఎన్నికల్లో ఓటమి తర్వాత బోల్సొనారో మద్దతుదారులు రాజధాని బ్రసీలియాలో విధ్వంసం సృష్టించారు. దేశాధ్యక్షుడి అధికార నివాసం, పార్లమెంటు, సుప్రీం కోర్టు భవనాల్లోకి చొరబడి ధ్వంసం చేశారు. బోల్సో నారో నేతృ త్వంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సైన్యం చర్యలు తీసుకో వాలని, డి సిల్వాను దింపేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన కారులను రెచ్చగొడుతూ 'అధికారం మీ చేతుల్లోనే ఉంది. సైన్యం ఇప్పటికీ నా మాటే వింటుంది. దొంగల పాలనను కూలదోయండి' అంటూ బోల్సొనారో పిలుపునిచ్చారు. దేశ సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం కారణంగా లూలా డిసిల్వా గెలుపొందారని, ప్రజల ఓట్ల కాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బోల్సొనారో కొట్లాటలను ప్రేరేపించినట్లుగా ఉందని దేశ ప్రాసిక్యూటర్ జనరల్ అభ్యర్థనమేరకు సుప్రీంకోర్టు ఆయనతోపాటు మరో 33 మందిపై విచారణకు అనుమతించింది. కాగా, తన మిత్రుడు బోల్సొనారోకు శిక్ష విధించడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఖండించారు.

## కిర్క్ హంతకుడిని పట్టుకున్న పోలీసులు: ట్రంప్



**న్యూయార్క్, సెప్టెంబరు 12:** కన్జర్వేటివ్ నేత, పొలిటికల్ ఇన్‌ఫ్లూయెన్సర్ ఛార్లీ కిర్క్‌ను హత్య చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఉటా వాలీ యూనివర్సిటీలో ప్రసంగిస్తున్న కిర్క్‌ను నిందితుడు ఓ బిల్డింగ్ రూఫ్ మీద నుంచి షూట్ చేసి పరారీ అయ్యాడు. అయితే ఆ నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నట్లు ట్రంప్ చెప్పారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. నిందితుడికి సన్నిహితంగా ఉన్న వ్యక్తే అతని సమాచా రాన్ని ఇచ్చినట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఆ వ్యక్తి ఎవరన్న అంశాన్ని చెప్పబోనన్నారు. కానీ దీనికి సంబంధించిన అప్డేట్స్ ఉంటాయన్నారు. కొన్ని క్షణాల క్రితం నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నట్లు సమాచారం తనకు అందినట్లు ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో వెల్లడించారు. స్థానిక అధికారులు అద్భుతంగా పనిచేసినట్లు ట్రంప్ మెచ్చుకున్నారు. కిర్క్ హంతకుడికి డెత్ పెనాల్టీ విధిస్తారని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. కిర్క్ చాలా మంచి వ్యక్తి అని, కానీ ఆయన హత్యకు గురికావడం సరిగా లేదన్నారు. కిర్క్‌ను హత్య చేసిన ఘటనకు చెందిన షూటింగ్ వీడియోను చూడాలని లేదన్నారు. కిర్క్‌ను అలా చూడటానికి ఇష్టం లేదన్నారు. చాలా దారుణంగా ఆవీడియో ఉన్నట్లు తెలిసిందన్నారు. నిందితుడి తండ్రే సమాచారం ఇచ్చినట్లు ఓ దశలో ట్రంప్ పేర్కొన్నారు. షూటర్ వయసు 28 లేదా 29 ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు.

# 51కి చేరిన నేపాల్ కల్లోల మృతులు

**ఖాట్మండు, సెప్టెంబరు 12:** హిమాలయదేశం నేపాల్‌లో అవినీతికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో మృతులసంఖ్య 51కి పెరిగింది. వారిలో 30మంది బుల్లెట్‌గాయాలతో మరణించిన వారు ఉన్నారు. మిగతా 21మంది మంటలు అంటుకుని, ఇతర గాయాలతో మరణించారు. మృతుల్లో పౌరులతోపాటు పోలీసులు కూడా ఉన్నారు. నేపాల్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం మధ్యాహ్నం ఈ వివరాలను వెల్లడించింది. కాగా, నేపాల్ రాజధాని ఖాట్మండులో మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయ్యింది. దాంతో కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించే కార్యక్రమం మొదలైంది. ఈ క్రమంలో ఆస్పత్రి పరిసరాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబసభ్యులు,బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా వందలమంది గాయాలతో చికిత్స పొందుతుండటంతో మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

# సంక్షిప్తంగా..

### కర్ణాటకలో మళ్లీ కులగణన: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 12:** రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిననివేదికను అంగీకరించబోమని సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడిం చారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని ప్రజలం దరికీ సమాన సామాజిక న్యాయం జర గాలని రాజ్యాంగం చెబుతోంది.దాని ప్రకారమే ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజా స్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుంది అని సిద్ధరామయ్య తెలిపారు.

### ట్రంప్ వ్యవహారశైలి గందరగోళం: శశిథరూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు భారత్‌పై ప్రభావం చూపుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేర్కొన్నారు. ఇప్పటికే అనేక మంది ఉద్యోగాలు కోల్పో తున్నారని అన్నారు. ట్రంప్ వ్యవహారశైలి, స్వభావం పూర్తి గందరగోళంగా ఉందంటూ మండిపడ్డారు. సింగపూర్‌లో క్రెడాయ్ ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ సంప్రదాయ దౌత్య ప్రమాణాలను అమెరికా అధ్యక్ష డు గౌరవించడం లేదన్నారు. ట్రంప్ కన్నా ముందు 44 లేదా 45 మంది అధ్యక్షులుగా పనిచేసి నప్పటికీ వైట్‌హౌస్ నుంచి ఈ రకమైన ప్రవర్తన ఎన్నడూ చూడలేదు.

### నటి కంగనా రనౌత్‌కు సుప్రీంలో చుక్కెదురు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 12:** బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు సర్వో న్నత న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన పరువు నష్టం కేసును రద్దు చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఈ సందర్భంగా కంగనా తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీరు చేసింది కేవలం రీట్వీట్ మాత్రమే కాదు, దానికి మసాలా కూడా జోడించారు అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మోహతాలతో కూడిన ధర్మాసనం ఘాటుగా స్పందించింది. కంగనా అభ్యర్థనను తోసిపుచ్చుతున్నట్లు స్పష్టం చేసింది. 2020-21 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు.

### పరిహారం కోసం భర్తను హతమార్చిన కలియుగ సావిత్రి



**మైసూరు, సెప్టెంబరు 12:** వన్యప్రాణుల దాడిలో ఎవరైనా మరణిస్తే ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం కట్టుకున్న భర్తనే కడతేర్చిందో భార్య. పులి దాడి చేసిందంటూ ఓ కట్టుకథ అల్లింది. కానీ, పోలీసుల దర్యాప్తులో అసలు నిజం బయట పడటంతో ఆమె ప్లాన్ విఫలమైంది. ఈ దిగ్భ్రాంతికర ఘటన కర్ణాటకలోని మైసూరుజిల్లాలో శుక్రవారం వెలుగుచూసింది. హుణసూరు తాలూకా పరిధి లోని చిక్కహెజ్జూరు గ్రామానికి చెందిన వెంకటస్వామి (45), సల్లాపురి దంపతులు. వీరు పోక తోటల్లో కూలీలుగా పనిచేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం సోమవారం వీరి గ్రామంలో పులి సంచరిస్తున్నట్లు పుకార్లు వ్యాపించాయి. ఇదే అదనుగా భావించిన సల్లాపురి, తన భర్తను హత్య చేసి పరి హారం పొందాలని కుట్రపన్నింది.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

బహిరంగ టెండర్ ప్రకటన నం.: B-E29-TRD-TNDR-23-2025-26 Date : 10.09.2025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ వారిచే IREPSలో క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: B-E29-TRD-TNDR-23-2025-26, పని యొక్క పేరు: విజయవాడ డివిజన్-రాజమండ్రి స్టేషన్: దక్షిణ మధ్య రైల్వేలో రాజమండ్రి రైల్వే స్టేషన్ యొక్క పునర్ అభివృద్ధికి సంబంధించి OHEకు మార్పులు మరియు అదనాలు. సుమారు విలువ (రూ): 1,78,33,310.00/-, పూర్తి చేయు కాలం: 06 నెలలు, బిడ్ సెక్యూరిటీ (బయానా) (రూ): 2,39,200/-, ముగింపు తేది: 01.10.2025 15.00 గం వద్ద. క్ర.సం.: 1 టెండర్ ఫారం ధర (రూ): నిల్.

పూర్తి వివరాలు మరియు నిబంధనలకు "మా వెబ్‌సైట్" www.ireps.gov.in వద్ద వీక్షించండి.

N.B.: తెరచు తేదీ ఒకవేళ సెలవు తేదీగా సంబంధించినట్లయితే, టెండర్, మర్నాటి పనిరోజున తెరవబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TrD/విజయవాడ

బహిరంగ టెండర్ ప్రకటన నం.: DRM/Works/BZA/22/2025 తేది : 10.09.2025

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారులు క్రింది పనులకు ఒక్కొక్కదాని ఎదురుగా పేర్కొనబడిన తేదీ మరియు 15.00 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 1, టెండర్ నం.: E-30-North-BZA-2025, పని యొక్క వివరాలు: పని యొక్క పేరు: SW-1: BZA డివిజన్-BZA-VSKP సెక్షన్: KVR: కొవ్వూరు స్టేషన్ వద్ద 6m వెడల్పుతో 2వ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ఏర్పాటు. SW-2: BZA డివిజన్-BZA-VSKP సెక్షన్: GVN: గోదావరి స్టేషన్ వద్ద 6M వెడల్పుతో 2వ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ఏర్పాటు. పూర్తి చేయు కాలం: 09 (నెలలు), టెండర్ విలువ (రూ): 4,06,01,442/, బయానా (రూ): 3,53,000/-, ముగింపు యొక్క తేది: 04.10.2025.

క్ర.సం.: 2, టెండర్ నం.: E-31-North-BZA-2025, పని యొక్క వివరాలు: పని యొక్క పేరు: SW-I): విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/AKP పరిధి: వివిధ యార్డ్‌లలో యార్డ్‌ల అభివృద్ధి & స్థాయి పెంపుదల సంబంధిత భద్రతా ప్రతిపాదన. SW-II: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/ TUNI పరిధి, వివిధ యార్డ్‌ల వద్ద యార్డ్‌ల అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల భద్రతా ప్రతిపాదన. పూర్తి చేయు కాలం: 12 నెలలు, టెండర్ విలువ (రూ): 1,84,68,606/-, బయానా (రూ): 2,42,400.00/-, ముగింపు యొక్క తేది: 04.10.2025.

క్ర.సం.: 3, టెండర్ నం.: E-32-North-BZA-2025, పని యొక్క వివరాలు: పని యొక్క పేరు: SW-I): విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/TDD పరిధి: వివిధ యార్డ్‌లలో యార్డ్‌ల అభివృద్ధి & స్థాయి పెంపుదల సంబంధిత భద్రతా ప్రతిపాదన. SW-II: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/RJY పరిధి, వివిధ యార్డ్‌ల వద్ద యార్డ్‌ల అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల భద్రతా ప్రతిపాదన. పూర్తి చేయు కాలం: 12 నెలలు, టెండర్ విలువ (రూ): 5,63,01,384/-, బయానా (రూ): 431500.00/-, ముగింపు యొక్క తేది: 04.10.2025.

1. టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు పని పేరు యొక్క పూర్తి వివరాలు, పై పనుల యొక్క అటువంటి స్వభావం కలిగి ఉండటం, అర్హతా ప్రమాణాల వగైరాలు వెబ్‌సైట్ వద్ద www.ireps.gov.in పై ప్రచురింపబడిన టెండర్ డాక్యుమెంట్స్‌లో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీకి ముందుగానే కాగోరు టెండర్‌దార్లు టెండర్‌కు ఏవైనా మార్పులు/సవరణలు గమనించడానికి వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించవలసినదిగా సూచించడమైనది.
3. టెండర్ ప్రకటన డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) S.C. రైల్వే విజయవాడ మరియు ADEN సబ్-డివిజనల్ ఆఫీసులు విజయవాడ డివిజన్ కార్యాలయంలో ఉన్న నోటీస్ బోర్డ్‌పై కూడా టెండర్ ప్రకటన చూడడానికి వీలుగా ప్రదర్శించడమైనది.
4. రైల్వే వారు దానికి ఏ కారణం చెప్పనక్కర్లే కుండానే టెండర్ రద్దుకు హక్కు వారికి రిజర్వ్ అయి ఉన్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్), విజయవాడ

A1407

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

13-09Pg6exHMNWJQE.qxdo/p:13-09Pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1



## శిల్పకారుల ప్రతిభకు పురస్కారం

# లేపాక్షి హస్తకళల డిజైన్ అవార్డులు



లేపాక్షి హస్తకళల డిజైన్ అవార్డులు సాధించిన కళాకారులు

**విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** హస్త కళా కారుల జీవన ప్రమాణ స్థాయి పేరిగినప్పుడే ఆ కళలు భవిష్యత్తు తరాలకు అందుబాటులోకి వస్తాయని లేపాక్షి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ డిజైన్ పోటీ 2025 అవార్డుల కార్యక్రమం శుక్రవారం సాయంత్రం విజయవాడ అమ్మ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. శిల్పకళల్లో వినూత్నత ప్రదర్శించిన కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. రానున్న కాలంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ప్రతి ఒక్క ఉత్పత్తికి జీ ఐ సాధించేలా కృషి ఈ సందర్భంగా హరి ప్రసాద్ అన్నారు. కార్యక్రమానికి చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అధ్యక్షత వహించగా అవార్డులు శిల్పకారుల ప్రతిభను మాత్రమే కాదు, రాష్ట్ర సంప్రదాయ కళలకు ప్రోత్సాహాన్ని కూడా ప్రతిబింబించాయన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అవార్డులు శిల్పకారుల ప్రతిభను మాత్రమే కాదు, రాష్ట్ర సంప్రదాయ కళలకు ప్రోత్సాహాన్ని కూడా ప్రతిబింబించాయి. కొండపల్లి, ఎటికొప్పాక, వుడ్ కార్వింగ్, తోలుబొమ్మలు, కలంకారీ బ్లాక్ ప్రింటింగ్ విభాగాల్లో పోటీ నిర్వహించి నిపుణులతో కూడిన జ్యూరీ ద్వారా నూతన ఆవిష్కరణలను ఎంపిక చేశారు . మొత్తం 15 అవార్డులకు గాను గోల్డ్, సిల్వర్, బ్రోంజ్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు, నగదు బహుమతులు కలిపి రూ.3 లక్షలు పంపిణీ చేశారు. నూతక్కి శ్రీనివాసరావు (కొండపల్లి బొమ్మలు – శ్రీనివాస కల్యాణం), టాంగేటి అయ్యన్న (ఎటికొప్పాక బొమ్మలు – మల్టీపర్పస్ యుటిలిటీ బాక్స్), దలవాయి ఆనంతమ్మ (తోలుబొమ్మలు – టేబుల్ ల్యాంప్ షేడ్), సుబ్రహ్మణ్య ఆచార్య (వుడ్ కార్వింగ్ – షోకేస్ ఐటమ్), కె.వి.ఎస్.ఎన్. కిషోర్(కలంకారీ బ్లాక్ ప్రింటింగ్ – వాల్ పెయింటింగ్ క్లాత్) లు బంగారు పతకాలు గెలుచుకున్నారు. అదనంగా ఐదుగురు శిల్పకారులు ప్రత్యేక అవార్డులు అందుకున్నారు. వీరిలో ఒక్కొక్కరికి రూ.10,000, సర్టిఫికెట్లు బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా గాంధీ శిల్ప్ బజార్, మాస్టర్‌పీసెస్ ప్రదర్శన – అమ్మకాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14 వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది.



### 22 నుండి తాతయ్య గుంట

# గంగమ్మ నవరాత్రి ఉత్సవాలు

**తిరుపతి,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే ఎంతో ప్రాశస్త్యం కలిగిన, తిరుపతి నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈనెల 22వతేదీ నుండి నవరాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ తొమ్మిదిరోజులు ఒక్కోరోజు ఒక్కో అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శనమిస్తారు. దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంగమ్మ ఆలయంలో ఉభయదారులు భక్తులకు సేవలందిస్తారు. 22వతేదీ సోమవారం ఉదయం శుక్లపాడ్యమిరోజు మహాగణపతిపూజ, కలశ స్థాపనతో ఆరంభమవుతాయి. 23వతేదీ మంగళవారం బాలత్రిపురసుందరీదేవి ఆలంకారంలో, 24వతేదీ గాయత్రిదేవి అలంకారం, 25న అన్నపూర్ణాదేవి ఆలంకారం, 26న మహాలక్ష్మీదేవిగా, 27న లలితాత్రి పుర సుందరిదేవిగా, 28న వారాహిదేవిగా, 29న సరస్వతిదేవి అలంకారంలో, సెప్టెంబర్ 30న దుర్గాదేవిగా, అక్టోబర్ 1వతేదీ మహిషాసుం మర్ధినీదేవి అలంకారంలో, 2వతేదీ రాజ రాజేశ్వరిదేవి అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆలయంలో ఆ తొమ్మిది రోజులు ప్రతిరోజూ ఉదయం 7గంటలకు అభిషేకం, 8గంటలకు హోమం, 9గంటలకు సహస్రనామార్చన, సాయంత్రం ఊంజల్‌సేవ ఉంటుంది. భక్తులు దేవీ నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని ఆలయ ఛైర్మన్ మహేశ్‌యాదవ్, ఆలయ ఇఒ జయకుమార్ కోరారు.

# కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం

**- ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్**

**- అంతర్జాతీయ స్థాయి కార్టూన్ పోటీలు**

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు 2026 సన్నాహాలలో భాగంగా ఆంధ్ర సారస్వత పరషత్తు ఆధ్వర్యంలో ..కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం.. కార్టూన్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఏ వయసు వారైనా పాల్గొనవచ్చునన్నారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి 5116/, ద్వితీయ బహుమతి 3116/, తృతీయ బహుమతి 2116/, మూడు ప్రత్యేక బహుమతులు ఒక్కొకరికి 516/ ప్రశంసా పత్రాలు అందజేయబడతాయని తెలిపారు. ఒక్కొక్కరు రెండు కార్టూన్స్ పంపవచ్చు.కార్టూన్స్ ఏ4 సైజ్ లో వుండాలని, ఇంతకు ముందు ప్రచురితమైనవి పంపరాదని డా.శ్రీనివాస్ కోరారు. కార్టూన్స్ అక్టోబర్ 10 వ తారీఖు లోపున నిర్వాహకులకు అందాలని. విజేతలను అక్టోబర్ 29 వ తారీఖున ప్రకటిస్తామని తెలిపారు. విజేతలకు తెలుగు మహాసభల్లో బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. ఎంపిక అయిన కార్టూన్లను 3 వ ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రత్యేక వేదికపైన ప్రదర్శిస్తామని, కార్టూన్స్ పంపవలసిన ఈమెయిల్, వాట్సాప్ నెంబర్ .98660 84124. ఈ పోటీలకు సమన్వయకర్తగా ప్రముఖ కార్టూనిస్ట్ బి . హరి వెంకట రమణ వ్యవహరిస్తారని సంస్థ కార్యదర్శి ధవేజీ, ముఖ్య సమన్వయ కర్త పి. రామచంద్రరాజు సహ సమన్వయ కర్త వాసిరెడ్డి విద్యా సాగర్ ,తెలుగు మహాసభలు తెలిపారు.

# మహిళా పాల ఉత్పత్తిదారుల సేవలు భేష్

**- కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్**



**చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మహిళా పాల ఉత్పత్తిదారుల సేవలు భేష్ అంటూ కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ, డైరీశాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్ అభినందించారు. మండల పరిధిలోని మల్లయ్య పల్లిలోని శ్రీజ పాలశీతలీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీజ పాల ఉత్పత్తిదారుల సంస్థ అధికారులు, కార్యవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో డెయిరీ రంగ అభివృద్ధిలో శ్రీజ సంస్థ భాగస్వామ్యం పట్ల అభినందించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు మహిళలందరూ పాల ఉత్పత్తులతో పాటు కోళ్ళ పెంపక ం, చేపల సాగు, పందుల పెంపకం వంటి రంగాలలో సైతం పాలుపంచుకోవాలన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళలు, మహిళా పాడి రైతులకు, కేంద్రా గ్రామీణాభివృద్ధిసంస్థ అనేక కార్యక్రమాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. పాడిపరిశ్ర అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు రాయితీ రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శ్రీజ సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం న్విహించి ఎన్‌డిడిబి అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. ఉత్తమ మహిళా పాడిరైతులను సన్మానించిఇ, జ్ఞాపికలను బహూకరించారు.

# మెడికల్ కాలేజీలపై మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి తప్పుడు ప్రచారం :హోం మంత్రి అనిత



శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న హోం మంత్రి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** 2027 నాటికి కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించే లక్ష్యం తో పీ3 మోడల్‌ను అనుసరిస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మెడికల్ కాలేజీల నిర్మాణంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."ఫుల్ టైమ్ బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని, పార్ట్ టైమ్‌గా తాడేపల్లికి వచ్చి రాష్ట్రంపై బురద జల్లే జగన్‌కు ఈ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. లండన్ మెడిసిన్ మానేసి మెడికల్ కళాశాలల నిర్మాణంపై ఏదేదో మాట్లాడుతున్నారని, ప్రజలను భయపెట్టి రాజకీయ లాభం పొందడమే జగన్ లక్ష్యం" అని స్పష్టం చేశారు. 17 మెడికల్ కాలేజీలు కట్టాం అని అబద్ధాలు అల్లుతున్న జగన్ రెడ్డి వాస్తవానికి శంకుస్థాపన రాళ్లు, బోర్డులు తప్ప జగన్ కట్టానని చెప్తున్న 17 మెడికల్ కాలేజీల్లో మరేమి లేవు. 17 మెడికల్ కాలేజీలు కట్టడానికి అయ్యే రూ.8,500 కోట్లలో ఐదేళ్లలో జగన్ ఖర్చు పెట్టింది కేవలం 1,450 కోట్లు మాత్రమే. జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను చూసి ప్రజలు ఆహా అంటున్నారు అని వైసీపీ నేతలు అనడం హాస్యాస్పదం అన్నారు. మదనపల్లి, మార్కాపురం, బాపట్ల, పాలకొల్లు, నర్సీపట్నం, మచిలీపట్నం, ఏలూరు ఇలా ఎక్కడ చూసినా జగన్ స్థాపించిన మెడికల్ కాలేజీలు అంటే మసిపూసిన మారేడుకాయలే.అని అన్నారు. ఈ కాలేజీల్లో బోర్డును చూసి జనం ఆహా అనుకుంటున్నారు. వీటన్నింటిలో జగన్ ఏదైనా పర్ఫెక్ట్ గా కట్టింది మాత్రం శిలాఫలకాలే.

ఎటువంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదన్నారు. పునాదులకే మెడికల్ కాలేజీలను పరిమితం చేశారన్నారు. తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బందులు ఇలా ఏమి లేకుండా కేవలం బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు నిర్మించడం అయిపోదు.. అవి పూర్తి చేసి యువతకు వైద్య విద్యను అందించాలి. జగన్ హయాంలో కట్టానంటున్న మెడికల్ కాలేజీల పరిశీలనకు 2024 జూన్‌లో వచ్చిన విలీది ప్రతినిధులు తన ఆహా కట్టడాలు చూసి సీట్లు ఇవ్వడానికి నిరాకరించింది. మీరు చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యింది" అని మండిపడ్డారు.పీపీపీ అంటే జగన్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ కాదు పీపీపీ మోడల్‌ను జగన్ తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భయం పుట్టిస్తున్నారన్నారు. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావట్లేదన్నారు. పీపీపీ విధానంలో కళాశాల యాజమాన్య హక్కులు అంతా ప్రభుత్వానిదే అని అన్నారు. నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి ప్రైవేట్ భాగస్వామ్యంతో జరుగుతాయన్నారు. జీరో ప్రాఫిట్‌తో ప్రైవేట్ సంస్థలు ఈ కళాశాలలను అభివృద్ధి చేస్తాయని, 33 సంవత్సరాల తర్వాత మెడికల్ కాలేజీలు ప్రభుత్వ అధీనంలోకి వస్తాయని, కానీ జగన్ మాత్రం పుకార్ల వ్యాపారం చేస్తున్నారన్నారు.

# గణనాధునికి ఘనంగా విమానోత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్ధిబుద్ధి సమేతుడైన గణనాధుడు విమాన వాహనంపై కాణిపాకం గ్రామ పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐరాలకు చెందిన కీ॥శే॥ కె.రామకృష్ణ పిళ్ళై కుటుంబీకులు, దేవస్థానం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. వీరు పగలు మంగళ వాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో సిద్ధిబుద్ధి సమేతుడైన గణనాధుని ఉత్సవమూర్తులను వుంచి మరోమారు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేసి దూదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం అలంకరించిన విమానవాహనంపై వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులు సమర్పించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబులతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఆయేషా మీరా తల్లిదండ్రులకు సిబిఐ నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** బీ ఫార్మసీ విద్యార్థి ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ కోర్టు నోటీసులు జారీ చేసింది.ఆయేషా మీరా హత్య కేసులో పిడదల సత్యంబాబుపై 376, 302 సెక్షన్లు నమోదు చేసినట్లు నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ అంవంపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ కోర్టు నోటీసులిచ్చింది. ఈ నెల 19న విజయవాడ సీబీఐ కోర్టుకు అభ్యంతరాలు తెలపాలని నోటీసులో పేర్కొంది. ఆయేషా మీరా హత్య కేసులో నిందితుడిగా గతంలో ఏడేళ్ళకుపైగా శిక్షను అనుభవించిన పిడతల సత్యంబాబు అనంతర పరిణామాల్లో ఏపీ హైకోర్టు తీర్పు మేరకు నిర్దోషిగా విడుదలయ్యారు.ఈ కేసులో ఏపీ ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను అనుసరించి సీబీఐ విచారణకు ఆదేశించింది. ఈ కేసులో సుదీర్ఘ కాలం విచారణ నిర్వహించింది. అనంతరం విచారణ ముగిసినట్టు ఇప్పటికే కోర్టుకు తుది నివేదిక సిబిఐ కోర్టుకు సమర్పించింది.ఈ కేసులో సీబీఐ నివేదికను అనుసరించి అతనిపైనే నిందితునిగా పేర్కొన్నట్లు కీలక సమాచారం! అయితే ఈ కేసులో సత్యంబాబు నిందితుడు కాదనే అభిప్రాయాన్ని ఆయేషా మీరా తల్లి దండ్రులు మొదటి నుంచి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సీబీఐ నివేదికలోని అంశాలపై న్యాయస్దానం వారికి వివరించి, అభ్యంతరాలు తెలపాలని కోరింది.

# అవినీతి ఆరోపణలపై మోపిదేవి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో అలసత్వం,ఇతర అవినీతి ఆరోపణలపై మోపిదేవి పంచాయతీ కార్యదర్శిని జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందన మోపిదేవి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉంటూ .. పెదకళ్ళపల్లి ఇంచార్జి కార్యదర్శిగా ఉన్న ఎం మల్లేశ్వరావు ను జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో అలసత్వం, రాష్ట్ర, జిల్లా అధికారుల కాన్ఫరెన్స్ కు గైర్హాజరవుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహించినందుకు గాను పంచాయతీ అధికారిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా రైల్వే పర్సనల్ అధికారుల బదలీలు

**- బాలమురళీధర్‌కు గుంతకల్లు సీనియర్ డిపిఒగా అదనపు బాధ్యతలు**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 12,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో పర్సనల్ విభాగంలో భారీగా బదిలీలతో పాటు పలువురికి స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జోనల్ ప్రధాన కార్యాలయంలో పారిశ్రామిక సంబంధాల విభాగం డిప్యూటీ సిపిఓగా పనిచేస్తున్న యం బాల మురళీధర్‌కు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓగా అదనపు విధులు, బాధ్యతలు నిర్వహించాలని ఈ మేరకు ఆదేశించారు. అలాగే ఉన్నత శ్రేణి గ్రేడ్‌లో పనిచేస్తున్న మరికొందరితో పాటు గ్రూప్–సి క్యాడర్ నుంచి గ్రూప్–బి(ఏపిఓ)గా ఎంపికైన వారిలో కల్పనకు గుంతకల్లు ఏపిఓగాను, పలువురికి ఖాళీల ప్రతిపాదికన పోస్టింగ్స్ కల్పించారు.



# వేడుకగా ఆరంభమైన రాయలసీమ రంగస్థలి నృత్యోత్సవాలు

**తిరుపతి,సెప్టెంబర్12ప్రభాతవార్తప్రతినిధి:** అంతరించిపోతున్న నాటకరంగాన్ని పునరుజ్జీవం చేయడానికి రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలతో కళాకారులకు చేదోడు అందించినట్లవుతుందని బిజెపి నాయకుడు పి.నీవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మహతి ఆడిటోరియంలో చిన్నారుల నృత్యప్రదర్శనలు ఇవ్వడం పూర్వజన్మసుకృత మని, అలాంటి వారికి వారి కుటుంబసభ్యులకు టిటిడి అధికారులు 300 రూపాయలు వేంకటేశ్వరస్వామి దర్శన భాగ్యం కల్పిస్తే మరింత పునీతులవుతారని ఆయన సూచించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో మూడురోజులు పాటు జరిగే రాలయసీమ రంగస్థలి స్వర్ణ నృత్యోత్సవాలు శుక్రవారం ఉదయం వేడుకగా ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, ,కళాకారులు కెవన్ రాజ, విజయభాస్కర్‌రెడ్డి, సురేష్‌స్వామి, కోండే చెంగారెడ్డి ఉన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవకుల సేవలు అమోఘం

### భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



**తిరుమల, సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం విచ్చేస్తున్న అశేష సంఖ్య భక్తులకు అన్ని రకాలుగా సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల సేవలు అమోఘమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కొనియాడారు. శ్రీవారి సేవకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. స్వయంగా ఆమె భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించి భక్తిభావంతో సేవానిరతిని చాటుకున్నారు. అంతేగాక తనూ స్వయంగా అన్నప్రసాదభవనంలో అన్నప్రసాదాలను స్వీకరించి నాణ్యత, రుచి అద్భుతంగా ఉందని అభినందించారు. భక్తులతో కలసి తానూ అన్నప్రసాదం స్వీకరించడం తన హృదయానికి హత్తుకుందని తెలిపారు. భక్తులను పలకరించి సేవలు గురించి తెలుసుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, భానుప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, రాజేంద్ర, విఎస్ఒ సురేంద్ర కేంద్రమంత్రి వెంట ఉన్నారు.అన్నదానం భవనంలోని ఫీడ్‌బ్యాక్ పుస్తకంలోనూ ఆమె తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్న కేంద్రమంత్రి బాగల్



**తిరుమల, సెప్టెంబర్12ప్రభాత వార్తప్రతినిధి:** దేశ ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, అంతా మంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి సత్యపాల్‌సింగ్‌బాగాల్ తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి 22నుండి నవరాత్రి ఉత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశునికి అంగరంగవైభవంగా జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలో పట్టపురాణి తిరూచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరిపించేందుకు టిటిడి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో తోమ్మిదిరోజులుపాటు పద్మావతిఅమ్మవారికి విశేష అలంకరణలల్లో పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటల నుండి 4.30గంటల వరకు ఆలయంలోని కృష్ణస్వామి ముఖమండపంలో పద్మావతిఅమ్మవారి ఉత్సవమూర్తికి పాలు,పెరుగు, తేనె ,చందనం, కొబ్బరినీళ్ళుతో విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్టోబర్ 2వతేదీ విజయదశమిరోజు పద్మావతిఅమ్మ రాత్రి 7.45గంటలకు విశేషమైన గజవాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కారణంగా 10రోజులు కల్యాణోత్సవం రద్దుచేశారు. సెప్టెంబర్ 26న లక్ష్మీపూజ సేవలు రద్దయ్యాయి.

## శ్రీవారి ఆలయం మినీహుండీలో చోరీ తమిళనాడు వ్యక్తి పట్టివేత



**తిరుమల,సెప్టెంబర్12ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులతోబాటు నిందితుడుగా ఉన్న తమిళనాడు వాసి శ్రీవారిని దర్శించుకున్న తరువాత బంగారుబావివద్ద ఉన్న స్టీల్‌హుండీలో చోరీచేశాడు. ఈ సంఘటనను సిసికెమెరా కమాండ్ రూమ్‌నుండి భద్రత సిబ్బంది గమనించేలోపు అతను తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఆలయం వెలుపలకు వచ్చేసమయంలో భద్రత సిబ్బంది పట్టుకున్నారు. గురువారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. తమిళనాడు తిరువణ్ణేలికి చెందిన వేణు భక్తుల్లాగే ఆలయంలోనికి వచ్చాడు. ఆనందనిలయం పక్కనే ఉన్న బంగారుబావి వద్ద స్టీల్‌హుండీలో సాధారణ భక్తుడిలా కానుకలు వేసేలా నటిస్తూ అందులోంచి 4వేల రూపాయలు నగదును చోరీ చేశాడు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిశితంగా గమనించిన భద్రత సిబ్బంది వెంటనే ఆలయంలోని విజిలెన్స్ కు సమాచారం అందించారు. అతనిని పట్టుకుని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతను జేబుదొంగ తనాలకు అలవాటుపడి ఇప్పుడు ఏకంగా ఆలయంలోపల మినీహుండీలోనే చోరీచేయడంతో ఆలయంలో భద్రతపై మరింత పటిష్టంగా ఉండాలని భక్తులు కోరుతున్నారు.

# ఎస్వీడబ్ల్యూలో గుజరాత్ అధ్యాపకులు



**తిరుపతి విద్య సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలను గుజరాత్ రాష్ట్రంలోని వడాలి ప్రభుత్వ కామర్స్ కళాశాల అధ్యాపకుల బృందం శుక్రవారం సందర్శించింది. పద్మావతి కళాశాల అటానమస్ సాధించిన తీరు,మౌలిక వసతుల కల్పనపై వారు కళాశాల అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ గుజరాత్ అధ్యాపక బృందాన్ని సాదరంగా స్వాగతించి కళాశాలలో నడుస్తున్న కోర్సులు,మౌలిక వసతులపై సమాచారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఉమాదేవి, గుజరాత్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ డాక్టర్ కేసరిసింగ్ ఎస్ పర్మార్, అధ్యాపకులు పారేశ్ ఎస్ ఖేతల్,గురుప్రకాష్ సింగ్, శైలేష్ కుమార్ ఎస్ బారియా పాల్గొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.24/VMC/CDB/2025-26, Dt.12-09-2025
Roads, Drain, Culvert, Water supply, Lights, repairs (Total 57 works)-Est. Amount Rs.1147.00 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
Sd/-
For COMMISSIONER

# ఆన్‌లైన్ వద్దు ఆఫ్‌లైన్ ముద్దు!



'ఈ అమ్మాయిలు షాపింగ్ చేస్తూ రోజంతా గడిపేయగలరు' గంటలకొద్దీ నడిచినా నీరసమే రాధేంటో... మన గురించి ఇలాంటివి చాలాసార్లే వింటాం కదా! అయినా పట్టించుకుంటామా ఏంటి? స్నేహితులు, కజిన్స్ ఎవరు పిలిచినా సరేననేస్తాం. నిజానికి ఇది అమ్మాయిలకు ఒత్తిడి పోగొట్టుకునే మార్గం.అయితే ఇప్పుడు చాలామంది తీరు మారింది. మనసు బాగాలేకపోతే ఆన్‌లైన్‌లో వెదికేస్తున్నారు. అదే ఆనందం తిరగాల్సిన పని లేకుండా దొరుకుతున్నప్పుడు తప్పేముంది? పైగా చాలా సమయమూ కలిసొస్తుంది. అనేస్తున్నారు. నిజానికి అది మంచి తీరేనా?

మామూలు షాపింగ్ అయితే ప్రయాణం, ట్రాఫిక్ ఇబ్బందులు, ట్రయల్ రూమ్ వద్ద వేచి ఉండటం... ఇలాంటి తిప్పలెన్నో! ఆన్‌లైన్‌లో కొంటే షాపింగ్ తేలిగ్గా పూర్తవుతుంది. ఆనందాన్నిచ్చే డోపమైన్ అదే స్థాయిలో విడుదలవుతుంది. అలాంటప్పుడు ఇదే మేలు అనుకుంటున్నాం కానీ... శరీరాన్ని బద్ధకంగా తయారు చేస్తున్నాం. ముఖ్యంగా షాప్‌ని కనుక్కోవడం, అమ్మేవారితో మాట్లాడటం సహా ఎన్నో సోషల్ స్కిల్స్‌ని మర్చిపోతున్నాం. ఎంత లావుగా ఉందో చూడు... తన రంగుకి ఈ దుస్తులు నప్పలేదు...

. ఎంత లావుగా ఉందో చూడు.. తన రంగుకి ఈ దుస్తులు నప్పలేదు. ఎంత చీప్‌వి ఎంచుకుంటోందో.... పక్కనుంచి ఇలాంటి గుసగుసలు వినిపిస్తోంటే ఎంత ఇబ్బంది? ఆత్మవిశ్వాసం కోల్పోతాం. మన గురించి ఎవరేమను కుంటున్నారో అన్న ఆందోళన అన్నీ వెరసి కూడా చాలామంది ఆన్‌లైన్‌లో బాట పడుతున్నారు. కానీ ఇది తప్పించుకోవడమే. వాటిని ఎదుర్కొంటేనే బయటపడటం సాధ్యం. నేరుగా కొనేటప్పుడు చూడండి ప్రతిదీ పట్టుకుని చూస్తాం. ఒంటి మీద పెట్టుకుని ప్రయత్నించాం. తోడుగా ఉన్నవాళ్ల సలహాలూ కొత్త పరిజ్ఞానాన్ని ఇస్తాయి. పైగా ఎంత పెడుతున్నామన్న స్పృహ ఉంటుంది. ముఖ్యంగా ఖర్చు అంచనా వేసుకుని బేరాలాడతాం. దీంతో ఖర్చు అదుపులో ఉంటుంది. అదే ఆన్‌లైన్‌లో అయితే చకచకా కార్ట్‌లోకి కొట్టడమే... చేతిలో బరువుండదు కదా మోయడానికి డిస్కౌంట్, రంగు నచ్చాయంటూ కొనేస్తాం. తీరా అకౌంట్ ఖాళీ అయ్యాక అనవసరంగా కొన్నానే అని బాధపడతాం. అదీ ఇబ్బందే!

ఆనెలైన్ కొనుగోళ్లు కనిపిస్తున్నాయి. ఎక్కువ శ్రమ అవసరం ఉండదు. కానీ దీనిమీద అతిగా ఆధారపడొద్దు. ఇది ప్రపంచానికీ, మానవ సంబంధాలకీ దూరం చేస్తుంది. తప్పనిసరి అయితే తప్ప బయట అడుగుపెట్టడానికే మొగ్గ చూపండి. పోలికలు, కామెంట్లకు భయపడి ఇంట్లో ఉండటమూ మానసిక సమస్యలకు చిహ్నాలే. వాటి బారిన పడొద్దన్నా కొను విషయంలో బ్యాలెన్సింగ్ కావాల్సిందే. ఈసారి నుంచి గమనించుకుంటారా మరి? □

# 82 యేళ్ల బామ్మ పవర్‌లిఫ్టింగ్..



వయసుతో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించడంలో ముందుంటారు. ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర. వాళ్ల కథల్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ అటు తాను స్ఫూర్తి పొందుతూ.. ఇటు మనందరిలోనూ ప్రేరణ కలిగిస్తుంటారు. అలా తాజాగా ఎక్స్ వేదికగా మరో పోస్ట్ పెట్టారు మహీంద్ర. అదీ **82** ఏళ్ల బామ్మ గురించి! ఈ వయసులోనూ పవర్‌రిఫ్టింగ్ చేస్తూ పతకాలు కొల్లగొడుతోన్న ఈ గ్రానీ.. మనసులోని తపనను నెరవేర్చుకోవడానికి వయసు అడ్డు కానే కాదని నిరూపిస్తోంది. 'ఎవరీ పవర్ లిఫ్టింగ్ బామ్మా?

తమిళనాడులోని పొల్లాచికి చెందిన కిట్టమ్మాళ్ వయసు 82. వయసులో ఉన్నప్పుడు పనులు, పిల్లల బాధ్యతలతోనే ఆమెకు సమయం సరి పోయేది. దాంతో తనకు ఇష్టమైన ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టే అవకాశం దొరికింది. అయితే తన మనవళ్లిద్దరూ జిమ్ చేయడం, ఫిట్ పెంచుకోవడం, జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు నెగ్గడం.. వంటివన్నీ చూసిందామె. దీనితో తనకూ పవర్‌లిఫ్టింగ్ చేయాలన్న కోరిక కలిగింది. నాలుగు 'పసిడి' పతకాలు! అసలే ఎనిమిది పదుల వయసు. ఈ సమయంలో పవర్‌లిఫ్టింగ్ వంటి సాహసాలు చేస్తానంటే ఇంట్లో వాళ్లు అస్సలు ఒప్పుకోరు. కానీ కిట్టమ్మాళ్ విషయంలో అందుకు భిన్నంగా ఇంట్లో వాళ్లు అందుకు అంగీకరించడమే కాదు ప్రోత్సహించారనీ చెబు తోంది గ్రానీ. నా భర్త వెంకట్రామన్.. ఆరోగ్య శాఖలో పనిచేసి రిటైరయ్యాడు. ఇక నా మనవళ్లిద్దరూ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్లే. వాళ్ల స్ఫూర్తి నేనూ పవర్‌రిఫ్టింగ్‌ని ఎంచుకోవచ్చు. భర్త, నా మనవళ్లు నన్ను ప్రోత్సహించారు. కొన్ని వారాల పాటు నా పెద్ద మనవడితో కలిసి జిమ్‌కు వెళ్లి డెడ్‌లిఫ్టింగ్ టెక్నిక్స్ నేర్చుకున్నాను. అప్పట్నుంచి పవర్‌లిఫ్టింగ్ పోటీలు ఎక్కడ జరిగిన అందులో పోటీ పడుతున్నా. అలా జాతీయ స్థాయిలో ఒకటి, రాష్ట్రస్థాయి మూడు బంగారు పతకాలు గెలుచుకున్నా. అంటోన్న ఈ బామ్మ.. గతేడాది 'స్ట్రాంగ్ మ్యాన్ ఆఫ్ సౌత్ ఇండియా' పోటీలో పాల్గొంది. ఇందులోభాగంగా 30 ఏళ్లు కూడా దాటని 17 మంది అమ్మాయిలతో పోటీపడి ఐదో స్థానంలో నిలిచింది. ఈ పోటీలో 50 కిలోల బరువెత్తి అందరినీ ఆశ్చర్యపరిచింది కిట్టమ్మాళ్.

**అవి తింటా.. ఆరోగ్యంగా ఉంటా !**

ప్రస్తుతం 82 ఏళ్ల వయసులోనూ పవర్‌రిఫ్టింగ్‌లో రాణిస్తూ.. తన పవరేంటో నిరూపించుకుంటోన్న కిట్టమ్మాళ్ తాను తీసుకునే ఆహారం, పాటించే రోజువారీఅలవాట్లే ఈ వయసులోనూ తనను ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుతున్నాయని చెబుతోంది. పాటించే రోజువారీ అలవాట్లే ఈ వయసులోనూ ఆరో గ్యంగా, ఫిట్‌గా ఉంచుతున్నాయని చెబుతోంది. 'నేను రోజూ 25 కిలోల బియ్యం బస్తా ఎత్తుతా.. 25 కుండల నీళ్లు మోసు కొస్తా. ఇక చిన్నతనం నుంచీ ఆహారం విషయంలో కచ్చితంగా వ్యవహరించేదాన్ని. ఈ క్రమంలోనే



మిల్లెట్స్, కోడిగుడ్లు మునక్కాయ సూప్, ఉడికించిన కాయగూరలు, పప్పులు ఎక్కువగా తీసుకునే అలవాటైంది.ఇప్పటికీ ఈ ఆహార నియమాలే పాటిస్తున్నా. ఎక్కడికెళ్లినా ఇంటి ఆహారమే తీసుకెళ్తా నూనె పదార్థాలు, ప్యాకేజ్‌డ్ ఫుడ్స్‌కి దూరంగా ఉంటా. బహుశా ఈ రోజువారీ అలవాట్లే ఈ వయసులోనూ యాక్టివ్‌గా, ఆరోగ్యంగా ఉంచుతున్నా యేమో అనిపిస్తోంది. ఇప్పుడు రోజూ స్థానిక ఫిట్‌నెస్ నిపుణుల సమక్షంలో పవర్‌లిఫ్టింగ్ సాధన చేస్తున్నాను.. ప్రస్తుతం 82 ఏళ్ల వయసులోనూ పవర్ ఎఫ్‌టిం పతకాలు కొల్లగొడు తోంది.. ఈ క్రమంలో ఆమె బరువు మాత్రమే ఎత్తట్లేదు. తన పవర్‌తో మనందరిలోనూ స్ఫూర్తి నింపుతోంది. కలలు కనడానికి, వాటిని సాకారం చేసుకోవడానికి వయసు అడ్డు కానే కాదని చెప్పడానికి ఇదే తాజా ఉదాహరణ. ఏ లక్ష్యాన్ని చేరుకోవడానికి వయసు అడ్డు కానే కాదని చెప్పడానికి ఈమే తాజా ఉదాహరణ. ఏ లక్ష్యాన్ని చేరుకోవడానికైనా సంకల్ప బలం కావాలి. □

# అద్దంలో కుందనపు బొమ్మ !



మిర్రర్ సెల్ఫీ... ఆధునిక అమ్మాయి నేస్తమే ఇది. కానీ దీని ఉనికి మాత్రం ఎప్పటిదో! ఒక్కసారి పాత ఆల్బమ్ తిరగేయండి. పట్టు పరికిణీ ఓణీ లేదంటే ఫుల్ జాకెట్టు.... పొడవుగా సవరం వేసి మరీ అల్లిన జడ దానికి అమర్చిన అందమైన పూలజడ చెవులకు బుట్టలు, దాని వెంటే చెంప సవరాలు.. మెడలో నగలు! వీటన్నింటితో అద్దం ముందు నిలబెట్టి తీయించుకున్న అమ్మదో, పిన్నిదో ఫొటో తప్పక కనిపిస్తుంది. ముందు అమ్మాయి, అద్దంలో జడ లేదంటే... అద్దంలో ముఖం, వెనకవైపుగా జడ కనిపించేలా ముచ్చటగా తీయించుకునేవారు. ఆ అలంకరణలో ఉన్న





అమ్మాయిని చూస్తూ మురిసిపోతూ అమ్మతోనో, బామ్మతోనో నా బంగారు తల్లి, కుందనపు బొమ్మ అనిపించుకున్న అనుభూతిని ఊహించుకోండి. 'వావ్' అనిపించడం లేదూ? అంతటి సౌందర్యం ఏ సెల్ఫీ మాత్రం బంధించగలదు? అందుకే కెమెరాతో క్లిక్ మనిపించుకుంటున్నారు. ఆఫ్బట్ మిర్రర్ ఫొటోషూట్ అంటూ ప్రత్యేకంగా చేయించుకుంటున్నారు. తలలో పూలు తురుముకుంటూ... చెవులకు దిద్దులు పెడుతూ... కళ్లకు కాటుక అద్దుతూ... అలంకరించుకున్న అందాన్ని తనివితీరా చూసుకుంటూ... ఎన్నెన్ని ఫోజులో. సహజత్వానికి చిరునామాల లేవూ? చూస్తుంటేనే మనసు దోచేస్తాయంటే కాదనగలమా? సింపుల్ లుక్లోనూ తెగ ఆకట్టుకుంటున్నాయి. కాబట్టే నేటి అమ్మాయిలు భారతీయ సంప్రదాయం... చీర లేదా ఓణీలో ఈ ట్రెండ్‌ని అనుసరిస్తున్నారు. కోరి మరీ ఫొటోలు తీయించుకుంటున్నారు. మీకూ అలాంటి ఓ జ్ఞాపకం కావాలనుందా? మిర్రర్, ఫార్ మిర్రర్, లైట్ సిమ్మర్, ప్రొఫైల్ షాట్ అంటూ బోలెడు రకాలున్నాయి. వాటిల్లో నచ్చిందేదో ఎంచుకుంటే సరి.












# మిల్లెట్ ధోక్లా



డోక్లా మనకు తెలుసు. శనగపిండి, బియ్యం రుబ్బులతో మామూలుగా చేస్తుంటాం. కానీ దీన్ని మిల్లెట్స్‌నూ తయారుచేయొచ్చు తెలుసా! అందుకే ఓసారి ఇలా చేసి చూడండి.

**కావలసిన పదార్థాలు:** నచ్చిన రకం మిల్లెట్స్ కప్పు, సగ్గుబియ్యం పావుకప్పు, ఉప్పు చెంచా, చక్కెర చెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్ చెంచా, పుల్లటి పెరుగు 3 చెంచాలు, నూనె సరిపడా, నెయ్యి చెంచా, బేకింగ్ సోడా అరచెంచా, ఆవాలు అరచెంచా, జీలకర్ర2.

**తయారీ:** ఒక కడాయిలో మిల్లెట్ను దోరగా వేయించి పక్కకు పెట్టుకోవాలి. చల్లారాక మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. మరో పాత్రలో ఈ చిరుధాన్యాల పొడి, సబ్బుబియ్యం, ఉప్పు, చక్కెర, కొద్దిగా నూనె, అల్లంవెల్లుల్లి పేస్ట్, పుల్లటి పెరుగు వేస్తే కొద్దిగా నీళ్లు పోసి కలపాలి. చిక్కటి మిశ్రమంలా చేసుకొని బేకింగ్ సోడా వేసి 20 నిమిషాలు పక్కకు పెట్టుకోవాలి. తర్వాత అరిటాకు లేదా బటర్ పేపర్‌పై నెయ్యి రాసి నానబెట్టిన మిశ్రమాన్ని వేసి 25 నిమిషాలు ఆవిరిపై ఉడికించాలి. చల్లారాక నచ్చిన ఆకారంలో కట్ చేసుకోవాలి. తర్వాత ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, మిర్చి, పసుపు వేసి కలపాలి. ఈ తాలింపును డోక్లా పైన వేయాలి. అంతే, ఎంతో ఆరోగ్యకరమైన రెసిపీ సిద్ధం. □

# మునగాకు ప్రయోజనం

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

మునగచెట్టు **ఆవశ్యకత** గురించి 150 బి.సి.లోనే పేర్కొ నడమైనది. దీన్ని 5వేల సంవత్సరాల క్రితమే భారత్‌లోని హిమాలయాల్లో పుట్టి ఆసియా, ఆఫ్రికా ఖండమంతటా పెరిగే అద్భుతచెట్టుగా గుర్తించడమైనది. ఆయుర్వేదంలో దాదాపు 300 వ్యాధుల్ని నయం చేసే మునచెట్టుని ఆయుర్వేథ అమృతం, ఆయుర్వేద నిధి అని అంటారు. 96 పోషకాలున్న ఒకే ఒక చెట్టు మునగ చెట్టు అని చెప్పవచ్చు. ఉత్తర భారతదేశానికి చెందిన దీన్ని కరువునిరోధక చెట్టు అని పిలుస్తారు. దక్షిణ భారతదేశంలో దాదాపు 500 వ్యాధులకి గ్రామీణులు సంప్రదాయ మూలికా ఔషధంగా వినియోగిస్తారు. దీనికి చెట్టులోని ఆకు నుండి వేరు దాకా ఔషధాల గనిగా ప్రత్యేకస్థానం ఉంది. ఇది ఉష్ణమండల మొక్క. పొడి ప్రాంతాలకి అనువుగా ఉంటుంది. దీని ఆకులు, బెరడు, కాయలు, పువ్వులు కొమ్మలు, పసరు అన్నీ పేదవాడి ఆహారంగా, ది నెక్స్ట్ క్వినోవాగా ప్రత్యేక స్థానాన్ని కల్గి ఉంటుంది.

దీని శాస్త్రీయనామం మొరింగా ఓలేఫెరా. ఇది మొరింగేసి ఫ్యామిలీకి చెందినది. దీనిలో 13 రకాల జాతులున్నాయి. దీన్ని డ్రమ్‌స్టిక్ ట్రీ, బెన్ ఆయిల్ ట్రీ, గుర్రపు ముల్లంగి చెట్టు (మూలాల రుచిని బట్టి), ఆసియన్ మొరింగ, ఆఫ్రికన్ మొరింగా, అరంగో, బాడుంబో, మంగ్‌నా, ముంగా, సునజాన్‌పాడ్, కరగువా, మురిన్నా, మొరింగో, ఎబిరిండో, షాజ్‌నా, రంగ-కలాలు, మురిన్నా, సాహిజన్, దన్సషముల మలుంగ్‌గే (ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో), ములక ఆకులు, హార్స్‌రాడిష్, శోభాంజన, మొరింగ, శిగ్రు, మునగ, తీక్షణగంధా, సహింజన్, సైంజినా అని వివిధ పేర్లతో వివిధ ప్రాంతాల్లో వ్యవహరిస్తారు. మొరింగ అనే జాతిపేరు తమిళపదం మురుంగై నుండి వచ్చింది. దీనికి వక్రీకృత పాడ్ అని అర్థం. ఒలిఫెరా లాటిన్ పదాలైన ఒలియం ఆయిల్ ఫెర్రె 'టుబేర్' నుండి వచ్చింది. మన దేశంలో తమిళనాడు, ఆంధ్ర, కర్నాటకలో విస్తారంగా మునగ సాగులో ఉండి మునగ ఆకులు సన్నగా, చిన్నవిగా, గుండ్రంగా ఉంటాయి. ఆకులు కొద్దిగా కారంగా, చేదుగా ఉన్నప్పటికి ఆరోగ్య వర ప్రదాయిని అనే చెప్పాలి. ఇవి శరీరానికి వేడిని కల్గిస్తాయి. వీటిని జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి.

**పోషక** విలువలు : 100 గ్రాముల మునగాకులో ఉండే పోషకాలు: తేమ : 75గ్రా. శక్తి: 92 కిలో కేలరీలు. ప్రోటీన్స్ : 6.7 గ్రా. కార్బొహైడ్రేట్స్ : 14 గ్రా. క్రొవ్వు : 2గ్రా. ఫైబల్: 2.5 గ్రా. కాల్షియం : 445 మి.గ్రా ఫాస్ఫరస్ : 70 మి.గ్రా. ఐరన్ : 7 మి.గ్రా. అయోడిన్ : 51 మి.గ్రా. విటమిన్ ఎ : 11,300 టియు, విటమిన్ బి: 220 మినరగా జింక్: 0.6 మి.గ్రా. విటమిన్ సి: 200 మి.గ్రా. మెగ్నీషియం : 147 మి.గ్రా. బి కెరోటిన్-6, 250 గ్రా. ఖనిజలవణాలు : 2.3%, పొటాషియం : 337 మి.గ్రా, ఖనిజలవణాలు : 2.3%, ఆక్సలేట్స్: 430-1050 ఎం.జి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** మునగాకులో 46 రకాల ఆంటి ఆక్సిడెంట్ల భాండాగారం వుండడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతున్నాయి. అంతేగాకుండా క్యారట్‌కన్నా 10 రెట్లు విటమిన్ ఎ, పాలకన్నా 17 రెట్లు, పెరుగు కన్నా 9 రెట్లు, అరటిపండు కన్నా 15 రెట్లు, బచ్చలి,పాలకూర కన్నా 24 రెట్లు ఎక్కువ పోషకాలు మునగాకులో ఉన్నాయి.


**స్థూలకాయం :** మునగాకులోని నక్రోరోజెనిక్ ఆసిడ్ శరీరంలో నిల్వ ఉండే క్రొవ్వుని, పొట్టచుట్టూ పేరుకుపోయిన క్రొవ్వుని కరిగించి అధిక బరువుని తగ్గిస్తుంది. రక్తంలో, శరీరంలో క్రొవ్వు శాతాన్ని తగ్గించి బిఎమ్ఐని మెరుగుపరుస్తుంది.

**కిడ్నీలు :** కిడ్నీ రాళ్ళను కరిగించి మూత్రం ద్వారా బైటికి పంపిస్తుంది. మూత్ర విసర్జనలో మంట, నొప్పి ఇన్ఫెక్షన్స్‌ని తగ్గిస్తుంది. డయూరిటిక్‌గా పనిచేస్తుంది. కిడ్నీడామేజ్ కాకుండా కాపాడుతుంది. **లివర్:** లివర్‌ని డీటాక్స్‌పై చేస్తుంది. లివర్ సిర్రోసిస్, కామెర్లు, హెపటైటిస్ ఫ్యాటీ లివర్ వంటి కాలేయవ్యాధులు రాకుండా ఆరికడుతుంది. గాల్ బ్లాడర్‌ని స్టిములేట్ చేసి పైత్యరస ఉత్పత్తిని పెంచుతుంది. సిత్తాశయంలో రాళ్ళు ఏర్పడకుండా చేస్తుంది. **గుండె/బి.పి:** మునగాకులోని బ్యూటనాల్, ఫ్లేవనాయిడ్స్ వల్ల రక్తంలో పేరుకుపోయిన చెడుకొత్తె స్ట్రాల్‌ని తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. బీటాకెరోటిన్, క్వెర్సెంటిన్, ఒమెగా-3 ఫ్యాటీఆసిడ్స్ బి.పిని నియంత్రించి గుండెపని తీరుని మెరుగుపరుస్తుంది. గుండెపోటు, పక్షవాతం గుండె జబ్బులు రాకుండా గుండె సమస్యల్ని దూరంగా ఉంచుతుంది. ఇది హైపోలిపిడెమిక్స్‌గా రక్తనాళాల్ని గట్టిపరిచి బ్లాక్‌లు ఏర్పడకుండా చేస్తుంది.

**డయాబెటిస్ :** మునగాకులోని ప్రోటీన్స్, క్లోరోజెనిక్ ఆసిడ్ రక్తంలో షుగర్ లెవల్స్‌ని తగ్గించి గ్లూకోజ్ మెటబాలిజాన్ని మెరుగ్గా ప్రాసెస్ చేయడంలో సహాయపడతాయి. దీనిలోని జింక్‌వల్ల ముగాదు ఇన్సులిన్‌లాగా పని చేసి ఇన్సులిన్స్ రెసిస్టెన్సీని తగ్గించి ఇన్సులిన్ సెన్సివిటీని పెంచి 40% వరకు షుగర్‌ని తగ్గిస్తుంది. ఇది ఆంటి డయాబెటిక్‌గా షుగర్‌ని రాకుండా చేస్తుంది. □

# భాషా నైపుణ్యాలు కీలకం

పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటేపిల్లలకు



బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపుణ్యాలు పెరుగుతాయని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలింది. కొంతమంది తల్లిదండ్రులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించి నప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేట ప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగుతుంట. □

# చిలుకకు ఇంద్రుని వరం

స్కందపురాణం కృతజ్ఞత ఆవశ్యకతను ప్రబోధిస్తూ ఒక అద్భుత కథను వివరించింది. పూర్వం బ్రహ్మదేవుడి ఉపదేశం మేరకు.. లక్ష్మీ మదేవి అనుగ్రహం కోసం ఇంద్రాది దేవతలు లోక సంచారం చేస్తూ, ఒక వనంలో ప్రవేశించారు. అక్కడ ఓమహావృక్షం క్షీ ణదశలో ఉండటాన్ని గమనించారు. వారు ఆ చెట్టును ఉన్నప్పటికీ ఒక పెద్ద తొర్ర కనిపించింది. అందులో చిక్కిశల్యమైన ఒక చిలుక ఉంది. వారు ఆ చిలుకను ఓ పక్షి ! ఈ వృక్షం ఫల పత్ర రహితంగా, ఎందుకూ పనికిరాని స్థితిలో ఉంది. అయినా నువ్వు ఇక్కడ నివసించ డంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అప్పుడా చిలుక ఓ దేవతలారా! ఇది ఓ గొప్ప వృక్షం. ఎంతోకాలంపాటు నాకు ఆశ్రయ మిచ్చింది. దీని మధురఫలాలు తిని నేను ఆనందంగా జీవిస్తూ వచ్చాను. కాలధర్మాన్ని బట్టి ఈ చెట్టు నేడు క్షీ ణదశకు చేరింది. నాకు ఆశ్రయం ఇచ్చిన ఈ వృక్షాన్ని ఈ రోజు ఇలాంటి స్థితిలో వదలివెళ్లడం భావ్యం కాదు. అందుకే నేను ఈ వీడి వెళ్లడం లేదు. అని బదులు చెప్పింది. చిలుక ఇచ్చిన చక్కని సమాధా నంతో సంతోషించిన ఇంద్రుడు దాన్ని ఒక వరం కోరుకోమన్నాడు. దాంతో చిలుక ఓ దేవేంద్రా! నాకువ భోగాలపై, సౌఖ్యాలపై కోరిక లేదు. నాకెన్నో ఇచ్చిన ఈ వృక్షం రుణం తీర్చుకోవాలని ఉంది. ఇది బాగుంటే అందరికో ఆశ్రయం దొరుకుతుంది కనుక ఈ వృక్షాన్ని తిరిగి సజీవంగా మార్చండి. అని కోరింది. ఆ మాటకు ఇంద్రుడు ముగ్ధుడై అలాగే కానిమ్మని వరం ప్రసాదించి, చిలుకను దీవించాడు.

ఆధ్యాత్మికం

# వేధింపులు సహించొద్దు..

జీవితంలో ఒక దశలో వేదింపులు ఏదో ఎదుర్కొన్న అమ్మాయిల శాతం ఎక్కువ అయితే, వీటిని తేలిగ్గా తీసుకోవద్దంటున్నారు పరిశోధకులు. ఎందుకంటే.. వీటివల్ల దీర్ఘకాలంలో మహిళల్లో హృద్రోగాలు వచ్చే ముప్పు అధికమని హార్వర్డ్ యూనివర్సిటీ తాజా పరిశోధనలు చెబుతున్నాయి. 60 వేలమందికి పైగా మహిళలపై అధ్యయనం చేశారు. వీటి ప్రకారం... వేధింపులు ఎదుర్కొని వారితో ప్రస్తుతం ఎదుర్కొన్న మహిళల్లో గుండెపోటు పక్షవాతం... వచ్చే ప్రమాదం 41 శాతం ఎక్కువ. ఇక, అది చేయొద్దు, ఇది చేయొద్దు. అలా ఉండాలి... ఇలా ఉండాలి.... అంటూ తరచూ ఎదుర్కొన్న వారిలో అయితే ఈ ప్రమాదం 70శాతానికి ఎగబాకింది. గృహహింస, ఆర్థిక ఇబ్బందులు... వంటి వాటివల్ల కలిగే ఒత్తిడి, భయాందోళనలు మన ఆరోగ్యానికి ఎంత హాని చేస్తాయో ఇవి అంతకంటే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. గతంలో జరిగిన ఈ ఘటనలు పదే పదే గుర్తుకురావటం, అప్పుడూ ఇవే భయాందోళనలు, ఒత్తిళ్లను ఫీలవటం వల్ల మానసిక సమస్యలతోపాటు శారీరక ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి, ఈ వేధింపులు కేవలం న్యాయపరమైనవో లేదా రక్షణకు సంబంధించినవో కాదనీ ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన విషయమని నిపుణులు సూచిస్తున్నారు.అవసరమైతే కుటుంబం, స్నేహితులు, నిపుణుల సాయం వెంటనే తీసుకోవాలనీ, సూచిస్తున్నారు. □



12-09pg10.qxd:12-09pg10.qxd 1/1/02 6:02 AM Page 1



# ఆసియా కప్‌లో.. మహాపోరు




## హై వోల్టేజ్ మ్యాచ్‌పై దృష్టి
## పాకిస్థాన్‌తో టీమిండియా ఢీ

**న్యూఢిల్లీ:** యుఎఇపై టీమిండియా ఘన విజయం సాధించిన తర్వాత, ఇప్పుడు అందరి దృష్టి పాకిస్థాన్‌తో జరగబోయే హైవోల్టేజ్ మ్యాచ్‌పై పడింది. ఈ నెల 14 సూపర్ సండే రోజున జరిగే ఈ మహా పోరులో భారత జట్టులో ఏయే ఆటగాళ్లు ఉంటారో అనేదానిపై బిసిసిఐ సెలక్టర్ల కమిటీ కసరత్తు చేస్తోంది. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఐదుగురు బ్యాట్స్ మెన్లు, ముగ్గురు ఆల్ రౌండర్లు, ముగ్గురు బౌలర్లు ఈ 11 మందితోనే టీమిండియా బరిలోకి దిగే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. యూఎఇతో ఆడిన జట్టునే పాకిస్థాన్‌తో కూడా ఆడనుంది.

భారత ప్లేయింగ్ ఎలెవన్ బ్యాట్స్‌మెన్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్) ఇక ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, అక్షర్ పటేల్, బౌలర్లుగా కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా ఉండనున్నారు. మరోపక్క భారత్‌తో తలపడే పాకిస్థాన్ జట్టులో సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రర్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకార్ జమాన్, హ్యారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ టలట్, ఖుష్దిల్ షా, మహమ్మద్ హారీస్(కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ వసీం జూనియర్, సహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయుబ్, సల్మాన్ మిర్జా, షాహిన్ షా అఫ్రిది, సుఫ్యన్ మోఖిమ్ ఉన్నారు. ఇక ప్రస్తుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకున్నా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా కనిపిస్తోంది. టీ20ల్లో టీమిండియా వరల్డ్ ఛాంపియన్‌గా ఉండగా, పాకిస్థాన్ 8వ స్థానంలో ఉంది. అంతేకాకుండా పాక్‌లో సీనియర్ ఆటగాళ్లు ఎవరూ లేరు. ఆ జట్టు పూర్తిగా కుర్రాళ్లతో ఉంది. మరోవైపు భారత్ వరల్డ్ బెస్ట్ టి20 ప్లేయర్లతో భీకరంగా కనిపిస్తోంది.

అయితే టి20 ఫార్మాట్‌లో ఏజట్టును తక్కువ అంచనావేయలేం. అంతేకాకుండా భారత్-పాక్ మ్యాచ్ అంటే ఒత్తిడితో కూడినపోరు. ఎవరు ఈ ఒత్తిడిని అధిగమిస్తే ఆ జట్టునే విజయం వరిస్తుంది. కాగా ఆసియా కప్‌లో భారత్‌దే పూర్తి ఆధిపత్యం. 1984లో ఈ టోర్నీ మొదలవ్వగా ఇప్పటి వరకు 16 ఎడిషన్స్ జరిగాయి. ఇందులోభారత్, పాకిస్థాన్ 15 ఎడిషన్స్ ఆడాయి. అత్యధికంగా భారత్ 8 సార్లు విజేతగా నిలిస్తే పాకిస్థాన్ కేవలం రెండు సార్లు మాత్రమే గెలుపొందింది. శ్రీలంక 6సార్లు గెలిచింది. భారత్, పాకిస్థాన్ ఆడిన 15 ఎడిషన్లలో ఇరు జట్లు ఒక్కసారి కూడా ఫైనల్లో తలపడలేదు.



## హాంకాంగ్ ఓపెన్.. సెమీఫైనల్లో
## సాత్విక్, చిరాగ్ జోడీ

**న్యూఢిల్లీ:** హాంకాంగ్ ఓపెన్ 2025లో సాత్విక్ చిరాగ్ జోడీ అద్భుతమైన విజయంతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో భారత ద్వయం మలేషియాకు చెందిన జునైదియాప్‌ను ఓడించింది. శుక్రవారం జరిగిన హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత స్టార్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి మలేషియాకు చెందిన ఆరిఫ్ జునైది-రాయ్ కింగ్ యాప్‌పై విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇటీవలి బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన తర్వాత ప్రపంచ 9వ ర్యాంక్‌లో ఉన్న ఈ జంట, సమన్వయం, అవిశ్రాంతమైన దాడి ప్రదర్శించి, 64 నిమిషాల ఉత్కంఠభరితమైన టోర్నీలో మలేషియా ప్రత్యర్థులను 21-14, 20-22, 21-16 తేడాతో ఓడించారు. ఎనిమిదో సీడ్ జట్టు ఆట మొదలుపెట్టినప్పటికీ, తొలి గేమ్‌లో 12 పాయింట్లను నమోదుచేసుకుంది. రెండవ గేమ్‌లో జునైది-యాప్ భారత్‌తో హోరాహోరీగా నిలిచారు. 6-ఆల్‌తో సమం చేశారు. సాత్విక్-చిరాగ్ 20-ఆల్‌తో సమంచేయడానికి పోరాడినప్పటికీ, మలేషియన్లు అడ్డుకున్నారు. అయితే, మూడవ గేమ్‌లో, భారత ఆటగాళ్లు తమస్థాయిని గణనీయంగాపెంచుకుని చివరినాలుగులో తమస్థానాన్ని పదిలం చేసుకున్నారు.

## గ్రాండ్ స్విస్‌లో నిహాల్, వైశాలి విజయం
### గుకేష్ వరుసగా మూడో ఓటమి



**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025లో నిహాల్ సరిన్, వైశాలి విజయాలు సాధించి ఆధిక్యాన్ని సాధించారు. ఇదే సమయంలో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్ టోర్నమెంట్‌లో వరుసగా మూడో ఓటమిని ఎదుర్కొన్నాడు. ఉజ్బెకిస్థాన్‌లో శుక్రవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ నిహాల్ సరిన్, గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్‌బాబు తమ తమ విభాగాలలోని 7వ రౌండ్‌లో విజయాలు నమోదు చేసి మంచి ఫామ్‌ను కొనసాగించారు. నిహాల్ సరిన్ అప్పటి ఛాంపియన్ ఇరాన్‌కు చెందిన పర్హామ్ మాగ్‌సూద్లూపై విజయం సాధించాడు.

ఇప్పుడు 5.5/7 పాయింట్లతో జర్మనీకి చెందిన మాథియాస్ బ్లూబామ్‌తో కలిసి ఓపెన్ విభాగంలో టోర్నమెంట్‌లో జాయింట్ లీడర్‌గా ఉన్నాడు. మథియాస్ అర్జున్ ఎరిగైసిని ఓడించి నిహాల్‌తో సమం చేశాడు. దీంతో ఏడు ఆటలలో అతని ప్రస్తుత 4.5 పాయింట్లతో అర్జున్ లీడర్‌బోర్డ్‌లోని టాప్ 10 నుండి పడిపోయాడు. ఇక మహిళల గ్రాండ్ స్విస్‌లో వైశాలి ఏకైక ఆధిక్యంలో ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ వైశాలి, చైనాకు చెందిన గువో క్విపై ఏడో రౌండ్ విజయంతో మహిళల విభాగంలో మరోసారి ఏకైక ఆధిక్యాన్ని సాధించి టైటిల్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. ఆమె ఇప్పుడు ఏడు ఆటల నుండి 6 పాయింట్లను కలిగి ఉంది. అలాగే ఓపెన్ విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్ విదిత్ గుజరాతీ వరుసగా రెండు విజయాలతో టోర్నీలోకి తిరిగి వచ్చాడు. మరోవైపు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు పోరాటం కొనసాగింది. అతను ఈ టోర్నీలో వరుసగా మూడో ఓటమిని ఎదుర్కొన్నాడు. లీడర్‌బోర్డ్‌లో టాప్ 80 నుండి బయటపడ్డాడు.

## భారత్, ఆసీస్‌ల మధ్య
## 14 నుంచి వన్డే సిరీస్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, భారత మహిళల జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది. తొలి రెండు మ్యాచ్‌లు న్యూ చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ స్టేడియంలో జరగనున్నాయి. మూడో వన్డేకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇప్పటి వరకు భారత్, ఆస్ట్రేలియా జట్లు వన్డే క్రికెట్‌లో 56 సార్లు ముఖాముఖిగా తలపడ్డాయి. ఇందులో 46 మ్యాచ్‌ల్లో ఆసీస్ విజయం సాధించింది. టీమ్‌ఇండియా కేవలం 10 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. చివరి ఐదు వన్డేల్లోనూ ఆసీస్ గెలవడం గమనార్హం. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగాటోర్నీకి భారత్, శ్రీలంక దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ క్రమంలో ఈ మెగాటోర్నీకి సన్నాహకంగా వన్డే సిరీస్‌ను ఉపయోగించుకోవాలని ఇటు భారత్, అటు ఆస్ట్రేలియాలు భావిస్తున్నాయి. భారత్, ఆస్ట్రేలియా మహిళల వన్డే సిరీస్ షెడ్యూల్ ప్రకారం తొలి వన్డే ఈ నెల 14న, రెండో వన్డే 17న, మూడో వన్డే 20న జరగనుంది. భారత జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి , రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ సత్‌ఘరే, రాధా యాదవ్, శ్రీ చరణి, స్నేహ రాణా, ఉమా చెత్రీ (వికెట్ కీపర్). ఇక ఆస్ట్రేలియా జట్టులో అలిస్సా హీలీ (కెప్టెన్), నికోల్ ఫాల్టమ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, బెత్ మూనీ, జార్జియా వోల్, తహ్లియా మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), ఆష్లీ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, అలానా కింగ్, చార్లీ నాట్, ఎల్లీస్ పెర్రీ, అన్నాబెల్ సదర్లాండ్, డార్సీ బ్రౌన్, సోఫీ మోలినెక్స్, మేగాన్ షట్, జార్జియా వేర్‌హామ్ ఉన్నారు.

## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో..
## ఒకే ఒక్క ఆశాకిరణం గాథా ఓటమి
### పతకం లేకుండా ముగిసిన భారత్ ప్రచారం



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్, ఆర్‌ఒ16లో ఒకే ఒక్క ఆశాకిరణం గాథా ఖడకే నిష్క్రమణతో భారత్ రికర్వ్ ఆర్చరీ ప్రచారం పతకం లేకుండా ముగిసింది. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో శుక్రవారం జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2025లో 15 ఏళ్ల గాథా ఖడకే యొక్క ఆశాజనక ప్రదర్శన 16వ రౌండ్‌లో ముగిసింది. ఆమె దక్షిణ కొరియాకు చెందిన పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ లిమ్ సిహియోన్ చేతిలో 0-6 తేడాతో వరుస సెట్ల ఓటమిని ఎదుర్కొంది. అనుభవజ్ఞురాలైన లిమ్ సిహియోన్ ముందు గాథాకు ఎలాంటి అవకాశం దక్కలేదు. ఆమె మ్యాచ్‌ను 30 పరుగులతో ప్రారంభించి, తొలి సెట్‌ను 4 పాయింట్ల తేడాతో గెలుచుకుంది. గాథాకు ఎటువంటి లయతో పాటుగా, 10-రింగ్‌లో ఒక్క షాట్ కూడా దొరకలేదు, అలాగే 8-రింగ్‌లో రెండు షాట్లు కూడా వేసింది. ఇది లిమ్‌కు మరింత అవకాశంగా మారింది. దీంతో గాథా చివరి 8 స్థానాల్లోకి చేరుకోలేకపోయింది. ఆమె నిష్క్రమణతో భారత్‌వరుసగా మూడవ ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రికర్వ్ విభాగంలో పతకం లేకుండా పోయింది. ఈ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం కేవలం రెండు పతకాలను మాత్రమే సాధించింది.

## ఎనిమిదోరోజూ లాభాల్లోనే సెన్సెక్స్,నిఫ్టీ!

**ముంబయి,సెప్టెంబరు 12:** దేశీయ ఈక్విటీమార్కెట్ల బెంచ్‌మార్క్ సూచీలు వరుసగా ఎనిమిదోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. ప్రత్యేకించి వారాంతంరోజున నిఫ్టీ 50 సూచీ 25,100వద్ద నమోదుచేసింది. ఇండోఅమెరికా ఉద్రిక్తతలు కొంతమేర సడలుతాయన్న అంచనాలు, అమెరికా



కార్మికగణాంకాల విడుదల కూడా సెంటిమెంట్‌కు తోడయింది. ఫెడ్‌రిజర్వు రేట్‌కట్ కూడా ఉండవచ్చన్న అంచనాలు సూచీలకు మద్దతునిచ్చాయి. అలాగే భారత్‌పై సుంకాలు వేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఈయూ దేశాలు తిరస్కరించవచ్చని ఇన్వెస్టర్లు బలంగా నమ్మారు.

అలాగే రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలు విడుదలయినా మార్కెట్ల తర్వాతే రావడంతో ప్రభావం కనిపించలేదు. ఇక ఖనిజవనరుల కంపెనీలు, ఆర్థికసేవల కంపెనీలు లాభాల్లో ముగిస్తే ఎఫ్‌ఎంసిజి, పిఎస్‌యు బ్యాంకులు క్షీణించాయి. రక్షణరంగ షేర్లు భారీగాపెరిగాయి. ఆరు భావితరం సబ్‌మెరైన్ల తయారీకి చర్చలు ప్రారంభించడమే ఇందుకు కారణం, బిఎస్‌ఇ సెన్సెక్స్ 355.97 పాయింట్లుపెరిగి 81,904.70 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 108.50 పాయింట్లుపెరిగి 25,114వద్ద ముగిసింది. ఎనిమిది సెషన్లలో నిఫ్టీసూచీ 2.17శాతం పెరిగింది. ఇక బెల్ 3.67శాతం, బజాజ్‌ఫైనాన్స్ 3.41శాతం, ఐసిసిఐబ్యాంకు 1.13శాతం నిఫ్టీలోపెరిగాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.09పెరిగితే స్మాల్‌క్యాప్‌షూచీ 0.27శాతం క్షీణించాయి. 2061 కంపెనీల షేర్లు పెరిగితే 2082 షేర్లు క్షీణించాయి. 168 షేర్లు స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.25వద్ద ముగిసాయి. ఎంసిఎక్స్‌లో గోల్డ్‌ఫ్యూచర్స్ అక్టోబరు మూడోతేదీనాటికి 0.34శాతంపెరిగి 1,09,354గా నిలిచింది. బ్రెంట్‌ముడిచమురు నవంబరునెలకకుగాను 30 సెంట్లు తగ్గి బ్యారెల్ ఒకటీ66.6డాలర్లుగా నడిచింది.

## 3.2 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణలో 'అలీబాబా'




వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అంతర్జాతీయంగా ఈకామర్స్ విస్తరణతోపాటు క్లౌడ్ బిజినెస్‌ను మరింతగా పెంచుకునేందుకుగాను చైనాకు చెందిన అలీబాబా గ్రూప్ హోల్డింగ్స్ 3.2 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించాలని చూస్తోంది. కన్వర్టిబుల్ సీనియర్‌నోట్స్, జీరోకూపన్ పద్దతిలో ఈనిధులు సమీకరించనున్నట్లు చైనాసంస్థచెపుతోంది. 2032 నాటికి ఈనోట్స్ విముక్తికి అంటే కాలపరిమితి తీరిపోతుంటాయి. ప్రైవేటు ఆఫరింగ్ ద్వారా అమెరికాయేతర ఇన్వెస్టర్లకు మాత్రమే ఈ బాండ్లను విక్రయిస్తుంది. ఎలాంటి వడ్డీ చెల్లించదు కాని బాండ్ హోల్డర్లు వీటిని ఆలిబాబా అమెరికా లిస్టింగ్ ఉన్న షేర్లుగా మార్చుకునే వెసులుబాటు ఉంది. అయితే బదలీ తర్వాత కంపెనీ షేర్లరూపంలోకానీ, నగదు రూపంలోకానీ లేదా రెండుపద్దతుల్లోకూడా చెల్లించే వీలుంది. ఈ నిధుల్లో 80శాతం క్లౌడ్ ఇన్‌ఫ్రాకోసం, డేటా సెంటర్లను విస్తరించాలని, టెక్నాలజీ మెరుగుదల, సేవల్లో మరింత మెరుగుదలను చూపించేందుకు వాడతామని చెపుతోంది. ఇక 20 శాతం మాత్రం అంతర్జాతీయ ఈకామర్స్ రంగాల్లో వినియోగిస్తామని చెపుతోంది. అంతర్జాతీయంగా మార్కెట్ విస్తరణ, మనుగడ, ఉనికి, సామర్థ్యం మరింతపెంచుకోవాలని అలీబాబా నిర్ణయించింది. హాంకాంగ్ లిస్ట్ అయిన షేర్లు 0.4శాతంపెరిగి హాంకాంగ్ డాలర్స్‌లో 143.30గా నడిచాయి. హ్యాంగ్‌సెంగ్ సూచీ 0.4శాతం క్షీణించినా కంపెనీషేర్లుపెరిగాయి. ఈ ఏడాదిలోనే కంపెనీ షేర్లు 72శాతంపెరిగాయి. హ్యాంగ్‌సెంగ్ 30శాతం పెరిగితే కంపెనీ షేర్లు 72శాతం పెరగడం గమనార్హం. అంతకుముందే కంపెనీ 12 బిలియన్ హాంకాంగ్ డాలర్ల నిధులను బదలీకి సానుకూలమైన బాండ్లరూపంలో సమీకరించింది. 29 రీజియన్లలో 89 జోన్లలో ఆలిబాబా క్లౌడ్ కొనసాగుతోంది. అంతేకాకుండా ఆలిబాబా కొత్త ఎఐచిప్‌ను కూడా డెవలప్‌చేస్తోంది.

## పసిడి తులం రూ.1.11 లక్షలు!
### మళ్లీ నింగిని తాకుతున్న బంగారం

**ముంబయి, సెప్టెంబరు 12:** బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. ఒకరోజు స్వల్పంగా తగ్గినా మరుసటిరోజు నింగిని తాకుతున్నాయి. ముందురోజు స్వల్పంగా తగ్గిన ధరలు శుక్రవారం మళ్లీ నింగికి ఎగిసాయి. పండగ సీజన్ సమీపిస్తుండటంతో బంగారం కొనుగోలు చేయాలనుకు మహిళలకు షాకిస్తూ నేడు పసిడి ధరలు భారీగా పెరిగాయి. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగితే వచ్చే ఏడాది బంగారం ధర 4,500 డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని గోల్డ్‌మాన్‌శాక్స్ సూచించింది. భారతదేశంలో రూ. 1.45 లక్షల వరకు ఉంటుందని అంచనా వేసింది. నిపుణుల ప్రకారం దీపావళి నాడు 10 గ్రాముల ధర 1.25 లక్షలకు చేరవచ్చని అంచనా. శుక్రవారం తెలుగు రాష్ట్రాల్లో 10 గ్రాములు బంగారం ధర రూ.1,11,280 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 100 గ్రాములు బంగారం ధర రూ.7,700 పెరిగి రూ. 11,12,800 వద్ద ట్రేడ్ అవుతోంది. సెప్టెంబర్ 12, శుక్రవారం బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ధర రూ.77 పైసలు పెరిగింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.11,128 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 10,200 వద్ద ట్రేడ్ అవుతోంది.



ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.8,346 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.7,700 పెరిగి రూ. 11,12,800 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ. 10,20,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.8,34,600 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను పరిశీలిస్తే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. విజయవాడ విషయానికి వస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,400 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.84,550 గా నమోదైంది. బంగారం ధరలపై గోల్డ్‌మన్ సాచ్స్ షాకింగ్ నివేదిక ధంతేరస్, దీపావళికి పసిడి కొనుగోలు చేసేవారికి బిగ్ అలర్ట్ ముంబైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,430 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బ్ని ధర రూ. రూ. రూ.1,02, 150 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,610 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,330 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,02,050 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,510 గా నమోదైంది. బెంగుళూరులో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. కలకత్తా విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. విశాఖపట్నం విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది.

## 10% విక్రయానికి బాలాజి వాఫర్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** గుజరాత్‌కేంద్రంగా పనిచేస్తున్న బాలాజి వాఫర్స్ నాలుగువేల కోట్ల విలువైన వాటాలను విక్రయించేందుకు నిర్ణయించింది. వచ్చే ఐపిఒలోనే ఈ వాటాల విక్రయం జరుగుతుందని అంచనా. పదిశాతం వాటా విలువలు సుమారు 40 వేల కోట్లుగా కంపెనీల విలువలున్నట్లు వెల్లడి అయింది. ఎఫ్ఎంసిజి రంగంలో ఇదే పెద్ద డీల్ అవుతుందని నిపుణుల అంచనాగా ఉంది. ఐటిసి, పెప్సికో వంటిప్రముఖ సంస్థలు కొనుగోలుకు ఆసక్తిచూపిస్తున్నట్లు మార్కెట్ వర్గాల సమాచారం. చందుబాయ్ విరాని స్థాపించిన ఈ కంపెనీ నేడు బహుముఖంగావిస్తరించింది. ఆలు చిప్స్, నమ్‌కీన్స్ ఇతర ఉత్పత్తులు యుకె, యుఎస్, పశ్చిమాసియాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. రెండు,మూడోశ్రేణి మార్కెట్లలో లీడర్‌గా మారుతోంది. పెప్సికో, లేస్, ఐటిసి బింగో వంటి వాటిని కూడా అధిగమిస్తోంది. ఇపుడు 10% వాటా విక్రయంతో నాలుగువేలకోట్ల నిధులు సమీకరించాలని ప్రైవేటు ఈక్విటీ, సంస్థాగత ఇన్వెస్టర్లనుంచే నిధులు సమీకరణకు నిర్ణయించింది.

## నెక్స్ట్‌జెన్ సెమికండక్టర్స్
## రూ.1500 కోట్ల నిధుల సమీకరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** నెక్స్ట్‌జెన్ సమికండక్టర్స్ కంపెనీ గుజరాత్‌లో ఏర్పాటుచేయనున్న చిప్ ఫ్యాక్టరీకోసం రూ.1000 నుంచి 1500 కోట్లు నిధులు సమీకరించాలని నిర్ణయించింది. ఈక్విటీ ఇతర మార్గాల్లో వచ్చే 12నెలల్లోనే ఈనిధులను సమీకరిస్తామని కంపెనీ ప్రకటించింది. నెక్స్ట్‌జెన్ దశలవారీగా 8800 కోట్లు నిధులు సమీకరించి భారత్‌లో పూర్తిస్థాయి సమీకృత సిలికాన్, సిలికాన్ కార్బైడ్ పవర్ సెమికండక్టర్ ప్లాట్‌ఫామ్‌గా గుజరాత్‌లోని ధోలేరాలో నిర్మిస్తామని చెపుతోంది. నెక్స్ట్‌జెన్‌ప్రస్తుతం వేఫర్‌లనుంచి పవర్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాలకు విస్తరిస్తోంది. సెమికండక్టర్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి దిశగా విస్తరించేందుకువీలుగా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలకుతోడు ప్రైవేటు ఈక్విటీనిధుల సమీకరణతో కంపెనీలు విస్తరణ బాటపట్టాయి. ఇందులోభాగంగానే నెక్స్ట్‌జెన్ కంపెనీ కూడా ఇపుడు 1500 కోట్లు సమీకరిస్తోంది. మొత్తంగా దశలవారీగా భారత్‌లో కీలక పరిశ్రమగా ఎదిగేందుకు కంపెనీని బహుముఖంగా విస్తరించాలని మొత్తం 8800కోట్లునిధులు సమీకరిస్తామని చెపుతోంది. భారత్‌లో ఇపుడు సెమికండక్టర్లయుగం నడుస్తోంది. మలేసియా కంపెనీఐవిపి, మాల్విక అగర్వాల్, హర్ష్‌అగర్వాల్, ఆయుష్ గోయల్‌లకు చెందిన ట్రాన్స్‌వరల్డ్,మైయోటిక్ వంటి సంస్థలు ముందుకువస్తున్నాయి.

## 2.07%గా రిటైల్ ద్రవ్యోల్బణం!

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 12:** భారత్ రిటైల్‌ద్రవ్యోల్బణం ఆగస్టునెలలో 2.07శాతంగానమోదయింది. అంతకుముందు నెలలో 1.61 శాతంనుంచి స్వల్పంగా పెరుగుదలనమోదయింది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలప్రనకారం తొమ్మిదినెలలపాటు ధరల్లో సడలింపులు కనిపించాయి. అందువల్లనే జులై వరకూ ద్రవ్యోల్బణం రిజర్వుబ్యాంకు అంచనాలకు అనుగుణంగానే నడిచింది. ఇపుడు ఆగస్టులో కూడా అంచనాలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ గతనెలతో పోలిస్తే కొంతమేర పెరిగింది. ఆహారద్రవ్యోల్బణం ఆగస్టునెలలో మైనస్ 0.69శాతంగా ఉంది. 107 బేసిస్‌పాయింట్లుపెరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ద్రవ్యోల్బణం మైనస్ 0.70గా న,మైనస్ 0.58 శాతంగానే ఉన్నాయి. రాష్ట్రాలవారీగాచూస్తే కేరళలో అత్యధిక ద్రవ్యోల్బణం నమోదయింది. 9.04శాతంగా నిలిస్తే అస్సాంలో మాత్రం కనిష్టంగా అదికూడా ప్రతికూలంగా నమోదయింది. మైనస్ 0.66శాతంగా ఉన్నట్లు ప్రకటించింది. గత ఏడాది గణాంకాలనుచూస్తే అక్టోబరులో 6.21శాతంగాఉంది. అప్పటినుంచి తగ్గుతూ వచ్చింది. ఆ తర్వాత 2.82శాతం, 2.1శాతం, 1.55 శాతంగా నమోదయ్యాయి. ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడంవల్ల ఆగస్టునెలలో



కొంతమేర ద్రవ్యోల్బణం పెరుగుతుందని రాయిటర్స్ వంటి సంస్థలు అంచనా వేసాయి. జులైలో అయితే ఎనిమిదేళ్ల కనిష్టానికి అంటే 1.55శాతం నమోదయింది. ఇక పట్టణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 2.47శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం వరకూ మైనస్ 1.90శాతంగాఉంది. అదే 2025 ఆగస్టులో మైనస్ 0.58 శాతంగా నమోదయింది. గ్రామీణప్రాంతాల్లో కీలక ద్రవ్యోల్బణం ఆహార ద్రవ్యోల్బణం పరంగా ఆగస్టునెలలో 1.69శాతంగా ఉంది. అదే గతనెలలో 1.18శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# విఎంఆర్డిఏలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పునఃప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంవిపి సెంట్రల్ నర్సరీలో ఎఫ్ఆర్పి పద్ధతిలో నిర్మించిన వాటిని నాయకులు అధికారులు పరిశీలించారు. ఎంట్రన్స్ ఆర్చ్, అంతర్గత నడకదారులు, సీటింగ్ బెంచెస్, ఆఫీస్ రూమ్, టాయిలెట్స్, విద్యు దీకరణ, మొక్కల ప్రదర్శన, అమ్మకపు స్థల ప్రదేశ అభివృద్ధి పునః నిర్మాణ పనులను సుమారు రూ.99.50 లక్షల నిధులతో చేపట్టి, పూర్తయిన దరిమిలా శుక్రవారం విఎంఆర్డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్. విశ్వనాథన్, కలిపి తిరిగి 10వ పేజీలో

# ఎన్టీఆర్ నుంచి కూటమి పాలన వరకు మహిళలకు ప్రాధాన్యత : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఎన్టీఆర్ నుంచి కూటమి పాలన వరకు మహిళలకు ప్రాధాన్యత కొనసాగుతోందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ, పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదుగా స్మార్ట్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆరోజుల్లోనే రేషన్ షాపులు స్థాపించి రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అప్పట్లో ఆస్థిలో సగం భాగం, వరకట్న నిషేధం వంటి పలు పథకాలు స్వర్గీయ నందమూరి తారకరామారావు అమలు చేశారని అని అన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదం తోనే నర్సీపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధికి పునాదులు పడ్డాయని చెప్పారు. ముఖ్యంగా 10వ పేజీలో

# ప్యాలెస్‌లపై ఉన్న ప్రేమ ప్రజోపయోగ నిర్మాణాలపై లేదే?

## ప్రతిపక్ష హోదాకు తగరనే ప్రజలు 11 సీట్లు ఇచ్చారు -జగన్‌పై గంటా ఫైర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రుషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్‌ను.. అన్ని జిల్లాల్లో ప్యాలెస్ నమూనా పార్టీ కార్యాలయాలను ఆగమేఘాల మీద నిర్మించిన జగన్మోహన్ రెడ్డి ప్రజోపయోగమైన మెడికల్ కాలేజీ నిర్మాణాలను మాత్రం మర్చిపోయారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ఎం.వి.పి.కాలనీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్లలో కేవలం అయిదు మెడికల్ కాలేజీలను చేశారని, మిగిలిన వాటిలో 20 శాతం పనులు 10వ పేజీలో

# 'సుజల స్రవంతి'తో ఉత్తరాంధ్రకు మోక్షం




**ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో 8 లక్షల ఎకరాలకు సాగునీరు - 30 లక్షల మందికి తాగునీరు -పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలతో ఉత్తరాంధ్రలో వెలుగులు నింపనున్న కూటమి -ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చిన వైసీపీ పాలన -విశాఖ రుషికొండను బోడిగుండు చేసిన జగన్ ముఠా : రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**

గాజువాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మంచి దూరదృష్టి గల నాయకుడని అటువంటి నాయకుడు పొందడం అందరి అదృష్టమని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ లభిస్తోంది అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ మళ్లీ పుంజుకోవడం 10వ పేజీలో

# క్రోమా ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం


10లో

# విద్యుత్ ఉద్యోగుల ఆందోళన


10లో

# నారా లోకేష్ కృషి అభినందనీయం

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

నేపాల్‌లో గత కొన్ని రోజులుగా జరిగిన అల్లర్లు, ఊహించని ఉద్రిక్త పరిస్థితులు, ప్రాణభయంతో జీవిస్తున్న వాతావరణం మధ్యలో చిక్కుకున్న తెలుగువారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిన తీరు నిజంగా ప్రతి తెలుగు హృదయాన్ని గర్వపడేలా చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సమయంలో దిక్కు తోచని స్థితిలో ఉన్న తెలుగువారికి, ఒక్క ఫోన్ కాల్ ద్వారా మంత్రి నారా లోకేష్ స్పందించడం, భరోసా ఇవ్వడం, వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని 10వ పేజీలో



# ఉత్తమ పట్టు రైతులుగా ఎంపికైన నలుగురు మన్యం బిడ్డలు

## చింతూరు ఐటీడీఏకు వన్నెతెస్తున్న పైడిగూడెం పట్టు




10లో

# అందుబాటులోకి విఎంఆర్‌డిఏ జోనల్ కార్యాలయాలు


10లో

# సత్వ నేచురల్స్ వారి ఆధ్వర్యంలో కుక్ వేర్ ఎగ్జిబిషన్ కమ్ సేల్


10లో

# టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించండి..


10లో

# నేపాల్ నుంచి తిరిగి వచ్చిన విశాఖ పర్యాటకులు

## ఏపీ ప్రభుత్వ చొరవను అభినందించిన బాధితులు -దాదాపు సమస్య పరిష్కారమైనట్టే కె.విజయ మోహన్


10లో

## 'సుజల స్రవంతి'తో ..

9వ పేజీ తరువాయి ..

ఈ ప్రాంత రైతుల కలలను సాకారం చేయనుందని చెప్పారు. కాలాలతో సంబంధం లేకుండా నీరు అందుబాటులో ఉండేలా విశాఖ కేంద్రంగా నీటి నెట్వర్క్ ఏర్పాటు చేయడం, ఏలేరు జలాశయాన్ని పోలవరం ఎడమ కాలువతో నింపడం, వంశధార – నాగావళి – చంపావతి అనుసంధానం వంటి చర్యలు సీఎం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందుతుంది. రెండు సంవత్సరాల్లోనే ప్రాజెక్టును పూర్తి చేయాలనే సీఎం ఆదేశం ప్రజల జీవితాలను మార్చనుంది" అని పల్లా చెప్పారు. జగన్ రెడ్డి హయాంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు అన్నీ నిలిచిపోయాయి అని. 2009లో ప్రారంభమైన ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని జగన్ పాలనలో పూర్తిగా దెబ్బతీశారు. రూ.17,000 కోట్ల ఆర్థాపవు అనుమతులు ఇచ్చి ఒక్క రూపాయి పని జరగలేదు. ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చి, రుషికొండను బోడిగుండు చేశారు. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్‌సీఎల్, ఐబీఎం, హెచ్ఎస్బీసి లాంటి కంపెనీలు జగన్ మూలా దాష్టీకాల వల్ల పారిపోయాయి అని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుందనే అబద్ధాలతో ప్రజలను తప్పుదారి పట్టించారు" అని మండిపడ్డారు. ఇక కూటమి ప్రభుత్వం మాత్రం పనిని మాటలకే పరిమితం చేయకుండా రూ 27,941 కోట్ల విలువైన సాగునీటి ప్రాజెక్టులను పునఃప్రారంభించి, రెండేళ్లలో పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడానికి చంద్రబాబు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమైనవి అని అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విస్తరణ, టీసీఎస్, ఆర్సెలార్ మిట్టల్, రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులతో ఉత్తరాంధ్రలో కొత్త పెట్టుబడుల వరద వేలాది ఉద్యోగాలు వస్తాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుండి రూ 11,440 కోట్లు తెచ్చి 80 శాతం సామర్థ్యంతో నడుస్తున్న స్థితికి తీసుకువచ్చింది కూడా మా కూటమి ప్రభుత్వమే" అని పల్లా స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో సాగునీరు, తాగునీరు సమస్యలు శాశ్వతంగా పరిష్కరించడమే కాకుండా, పరిశ్రమలు, ఐటీ, వ్యవసాయ రంగాల్లో బంగారు భవిష్యత్తు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## నారా లోకేష్ కృషి అభినందనీయం

9వ పేజీ తరువాయి ..

అలర్ట్ చేయడం ం ఒక తెలుగు వాడిగా తనకు గర్వంగా అనిపించిందని తెలిపారు. అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకుని, నేరుగా ఆర్ టి జి ఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చుకుని, రెండు రోజుల పాటు అక్కడే ఉండి క్షుణ్ణంగా పరిస్థితిని పర్యవేక్షించారు అని పేర్కొన్నారు. ఒకవైపు బాధిత కుటుంబాలతో నిరంతరం అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెబుతూ, మరోవైపు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, ఇంకోవైపు ప్రత్యేక విమాన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, నారా లోకేష్ చేసిన ఈ కృషి నిజంగా ఒక యజ్ఞంలా సాగిందన్నారు. 217 మంది ఏపీ వాసులు నేపాల్‌లో 12 ప్రాంతాల్లో చిక్కుకున్నారని సమాచారం రాగానే, వారిలో ఎవరూ ప్రమాదంలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకోవడం, ఆహారం, నీరు కల్పించడం, తాత్కాలిక వసతులు ఏర్పాటు చేయించడం ం ఇవన్నీ ఒక గొప్ప నాయకుని లక్షణాలు అని పేర్కొన్నారు. మొదటి విడతలో 21 మందిని, తదుపరి విడతలో 144 మందిని ప్రత్యేక విమానాల ద్వారా స్వరాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చారు. మిగిలిన వారందరినీ కూడా స్వరాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి లోకేష్ గారు భరోసా ఇచ్చి, తన మాట నిలబెట్టుకున్నారు అని చెప్పారు. ఇది కేవలం రక్షణ చర్య మాత్రమే కాదు ం ఇది ఒక అంకితభావం, సంకల్పం, బాధ్యతకు నిలువెత్తు నిదర్శనం. ఒక్క పది మందికోసమే అయినా చార్టెడ్ ఫ్లైట్ ఏర్పాటు చేయగలదా ఈ ప్రభుత్వం? కానీ ఆంధ్రప్రదేశ్ చేసింది. "ఇది మా డ్యూటీ" అని చెప్పిన మంత్రి నారా లోకేష్ నిబద్ధతకు హ్యాట్స్ ఆఫ్ అన్నారు. హుద్ హుద్ తుఫాను సమయంలో చంద్రబాబు పరిపాలన కళ్ళకు కట్టినట్లు చూసిన విశాఖ ప్రజలకు, అప్పుడు చూపిన పరిపాలనా పటిమ, ఈ రోజు నేపాల్ అల్లర్లలో లోకేష్ గారి ప్రతి క్షణ స్పందన ం తండ్రికి తగ్గ తనయుడని మరోసారి నిరూపించింది. నాడు ఉత్తరాఖండ్ వరదల సమయంలో నారా చంద్రబాబు నాయుడు గారు ఎలా సహాయం చేసారో, ఈ రోజు నేపాల్ ఘటనలో నారా లోకేష్ గారు అదే మార్గంలో నడుస్తూ తెలుగు ప్రజలకు మరో ధైర్యాన్ని ఇచ్చారు అని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలకు కష్టం వస్తే చాలు క్షణాల్లో స్పందించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సత్య నేచురల్స్ వారి ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

సత్య నేచురల్స్ వారి ఆధ్వర్యంలో కుక్ వేర్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ఈ నెల 12 నుండి 18 వ తేదీ వరకు లైన్స్ క్లబ్, రాంనగర్ లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్లో ప్రముఖ బ్రాండలైన ఇండస్ వేలి ప్రొడక్టలపై 50 శాతం, వండర్ చెఫ్ ప్రొడక్టలపై 40 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పాత అల్యూమినియం వంట పాత్రలు ఎక్స్చేంజి పై అదనపు తగ్గింపు కూడా కలదని అన్నారు. ట్రై ప్లే స్టీల్ కాస్ట్ ఐరన్, ఐరన్, సిరామిక్... ఇత్తడి వంట పాత్రలు మరియు గాజు, రాతి, చెక్క పనిముట్లు మరియు ఇతర ఆర్గానిక్ ఉత్పత్తులు ఇక్కడ డిస్ప్లే చేసి విక్రయి స్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ ప్రముఖ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కంపెనీలు లైన 24 మంత్రా, నేచర్ ల్యాండ్, ఆర్గానిక్ తత్వ, ప్యూర్ అండ్ షూర్, ప్రో నేచర్, కపీవ, మిల్లెట్ బ్యాంక్, జీని, ఎన్ రిచ్ సంస్థల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి 25 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నాయి. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణంగా చిరుధాన్యాలతో చేసిన చిరుతిండ్లు ప్రదర్శన అమ్మకం కలదని ఎన్నార్. ఈ ఎగ్జిబిషన్ కమ్ సేల్‌ను తప్పక సందర్శించి అధిక డిస్కౌంట్లతో పాటు లక్కీ డ్రా ద్వారా ప్రత్యేక బహుమతులు పొందవచ్చని నిర్వాహకురాలు వనుకూరు లక్ష్మీ తేజ తెలియజేశారు.

## ఎన్టీఆర్ నుంచి కూటమి పాలన వరకు..

9వ పేజీ తరువాయి ..

విద్యకు ప్రాధాన్యత ఇస్తూ డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, నర్సింగ్ కాలేజీని ఎన్టీఆర్ హయాంలో స్థాపించారని పేర్కొన్నారు. నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఎన్టీఆర్ బహుమానమని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందని, మహిళా ఉద్యోగులు కూడా ఫ్రీ బస్సును ఆశ్రయిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రేషన్ స్మార్ట్ కార్డులు అందజేస్తోందని పేర్కొన్నారు. వీటిని లబ్ధిదారులు అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 5,35,492 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తుండగా, నర్సీపట్నం నియోజకవర్గానికి 83,779 కార్డులు కేటాయించారు. వాటిలో గొలుగొండ మండలానికి 17,245, నాతవరం మండలానికి 21,424, మాకవరపాలెం మండలానికి 18,866, నర్సీపట్నం మండలం %ఽ% మున్సిపాలిటీకి 26,244 కార్డులు పంపిణీ చేస్తున్నారు. వీటిని సచివాలయ ఉద్యోగులు, రేషన్ డీలర్లు లబ్ధిదారుల ఇళ్లకు అందించాల్సి ఉంటుందని చెప్పారు. స్మార్ట్ రైస్ కార్డు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే రేషన్ షాప్ వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, ఈ కేవైసీ స్థితి వంటి అంశాలు తెలుస్తాయని వివరించారు. రేషన్ షాపులో సరుకులు ఎంతమేరకు ఉన్నాయో, ప్రతి నెలలో ఎంత సరుకులు తీసుకున్నారో కూడా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ మూర్తి, ఆర్డీవో వివి రమణ, నర్సీపట్నం ఎమ్మార్వో రామారావు, మాపర్ పాలెం, గొలుగొండ, నాతవరం ఎమ్మార్వో లు, జడ్పిటిసి రమణమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాజానా సూర్యచంద్ర, నాలుగు మండలాల్లో పార్టీ ప్రెసిడెంట్లు, సీనియర్ నాయకులు అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## విఎంఆర్డిఏలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పునఃప్రారంభం

9వ పేజీ తరువాయి ..

ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదన్ రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ విశ్వనాథ్, సహాయక ఇంజనీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పట్టు రైతులుగా ఎంపికైన నలుగురు మన్యం బిడ్డలు

చింతూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సెంట్రల్ సిల్క్ బోర్డ్ ఉత్తమ పట్టు రైతులను ఎంపిక చేసింది. ఆ జాబితాలో చింతూరు ఏజెన్సీకి చెందిన నలుగురు మన్యం బిడ్డలకు చోటు లభించింది. చింతూరు ఐ.టీ.డి.ఏ ఆధ్వర్యంలో కూనవరం మండలంలోని పైడిగూడెంలో ఏర్పాటు చేసిన తస్సార్ పట్టు చింతూరు ఐటీడీఏకు వన్నె తెచ్చేలా రైతులకు ఆదాయాన్ని ఇప్పుడు ఇప్పుడే ఆర్జించి పెడుతుంది. నా పట్టు నా అభిమానము కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పట్టు అన్నమయ్య జిల్లాలోని పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో మడకశిర లో గురువారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూనవరం మండలం బోదునూరు గ్రామ టాసర్ ఉత్తమ పట్టు రైతులు గా చీచ్చడి వీర్రాజు, చీచ్చడి కన్నమ్మ, కారం దుర్గ ,బందారు గూడెం గ్రామం చదల కన్నాపురెడ్డి ఎంపిక అయ్యారు. ఇకనైనా నలుగురు రైతులకు,బి కె పార్థసారధి హిందూ పురం పార్లమెంట్ సభ్యులు మరియు అంబికా లక్ష్మి నారాయణ పార్లమెంట్ సభ్యులు అనంతపురం, మరియు సెంట్రల్ సిల్క్ బోర్డు సభ్యులు బెంగుళూరు యమ్ ఎస్ రాజు శాసన సభ్యులు మడకశిర, డాక్టర్ కె శ్రీనివాసు ఐ. ఏ. ఎస్. హార్టికల్చర్, సేరికల్చర్ డైరెక్టర్ గుంటూరు మరియు డాక్టర్ ఎన్ నరేష్ బాబు ఐ ఎఫ్ ఎస్ జాయింట్ సెక్రటరీ సెంట్రల్ సిల్క్ బోర్డు బెంగుళూరు, అడిషనల్ డైరెక్టర్ సి. అరుణ కుమారి పట్టు పరిశ్రమ గుంటూరు వారి చేతులు మీదుగా అవార్డులను రైతులకు అందజేశారు. చింతూరు ఐటిడిఏ పరిధిలోని పైడిగూడెంకు చెందిన తస్సారు పట్టులో కీలకపాత్ర పోషిస్తున్న రైతులకు ఉత్తమ పట్టు రైతులుగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్యాలెస్‌లపై ఉన్న ప్రేమ ప్రజోపయోగ నిర్మాణాలపై లేదే?

9వ పేజీ తరువాయి ..

కూడా చేయలేదని విమర్శించారు. ప్యాలెస్ నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యానికి సంబందించిన మెడికల్ కాలేజీపై లేకపోవడాన్ని తప్పు పట్టారు. ప్రైవేటీకరణకు, పీపీపీకి తేడా తెలీకపోవడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీ నిర్వహణ కాంట్రాక్టు ఎవరైనా తీసుకుంటే వైసీపీ అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తానని వార్నింగ్ ఇవ్వడం మానసిక స్థితికి అద్దం పడుతుందని చెప్పారు. జగన్ ఫ్రస్టేషన్ లో ఉన్నారని.. తన తండ్రి సమకాలికుడు, దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడైన సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును ఎక్కడైనా దూకి చావాలని మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడి హోదాకు తగడనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చిన్న పిల్లాడిలా మారాం చేయడం స్థాయిని దిగజార్చుకోవడమేనని పేర్కొన్నారు.

### సంక్షేమంపై చర్చకు సిద్ధమా!

సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బ్రాండ్ అంబాసిడర్ అని గంటా తెలియజేశారు. వైసీపీ హయంలో సామాజిక పెన్షన్లకు ఏటా రూ.24 వేల కోట్లు కేటాయించగా, కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే అమ్మఒడి కింద రూ.6. వేల కోట్లు తల్లుల అకౌంట్ లో జమ చేయగా, తల్లికి వందనం కింద రూ. 10 వేల కోట్లు అందిస్తున్నామని వివరించారు. దివ్యాంగుల పెన్షన్ ను రూ. 500 నుంచి రూ. 3 వేలకు.. తాజాగా రూ.6 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. చిత్తశుద్ధి ఉంటే సంక్షేమంపై చర్చకు సిద్ధం కావాలని వైసీపీకి సవాల్ విసిరారు. కూటమి కంటే మెరుగైన సంక్షేమం అందించినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ చేశారు.

### ఐటీ కేరాఫ్ విశాఖ

విశాఖను ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఆ శాఖ మంత్రి లోకేష్ కు అభినందనలు తెలిపారు. గూగుల్, టీసీఎస్, అదానీ, కాగ్నిజెంట్, సత్వా సహా ఏడాదిలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం వెనుక చంద్రబాబు, లోకేష్ విశేష కృషి ఉందని గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. గతంలో గుజరాత్ మహారాష్ట్రలలో కంపెనీలను ప్రారంభించడానికి ఆసక్తి చూపే గ్లోబల్ కంపెనీలు ఇప్పుడు ఆంధ్ర వైపు చూస్తున్నాయని ఆయన చెప్పారు. హుద్ హుద్ తుపాను సమయంలో 10 రోజుల పాటు చంద్రబాబు బస్సులో బస చేసి పరిస్థితిని చక్కదిద్దారన్నారు. నేపాల్ లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్న ఆంధ్రులకు మంత్రి లోకేష్ భరోసా ఇచ్చి ప్రత్యేక విమానంలో వారిని సురక్షితంగా ఇళ్లకు చేర్చి.. పని చేసే ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపించారని ప్రశంసించారు.

### రూ. వెయ్యి కోట్లతో మధురవాడలో రెండు ప్రాజెక్టులు

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో వెయ్యి కోట్ల విలువైన రెండు ప్రధాన ప్రాజెక్టులు రానున్నాయని తెలియజేశారు. రూ.535 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్.. రూ.500 కోట్లతో తాగు నీటి ప్రాజెక్టు చేపట్టనున్నట్టు చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థలో ఆందోళన కార్యక్రమాల నోటీసును సియండీ, ఏపీఈపీడిసియల్ ఇమ్మది పృథ్వీ తేజ్‌కి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని, లేని పరిస్థితుల్లో ముందుగా దశలవారీ ఆందోళన కార్యక్రమాల చేపడతామని అప్పటికీ పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా 1.02.1999 నుండి 2004 మధ్య జాయిన్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీపియఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన ఉద్యోగుల కుటుంబానికి కారుణ్య నియామకాలను బేషరుతుగా ఉద్యోగములు ఇవ్వాలని. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అలాగే నేరుగా వారికి వేతనాలు చెల్లించాలని. అన్ని క్యాడర్లలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని. పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని. తదితర సమస్యలపై నోటీసును అందజేశారు. ఈ నోటీసుపై సిఎండి స్పందిస్తూ డిమాండ్స్ ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్కం జేఏసీ నాయకులు వి.యస్.ఆర్కే గణపతి, భూక్య నాగేశ్వరరావు, పోలాకి శ్రీనివాస రావు, తురగా రామకృష్ణ, జోగి నాయుడు, కేతా భాస్కర్, ఎస్ గోవిందు తదితరులు పాల్గొన్నారు..

## టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ..

### సీతమ్మధార అల్లూరి విగ్రహం నుండి వర్షం లోనే ప్రదర్శన

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సిపిఐ) ఆధ్వర్యంలో పోరాటం సాగిస్తున్నది. టిడ్కో గృహాలు నిర్మించి ఎనిమిది సంవత్సరాలు దాటినప్పటికీ టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించలేదు అనేవారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసి ఈఎంఐలు కట్టించుకుంటున్నారు అని చెప్పారు. ఐనప్పటికీ లబ్దిదారులు రుణాలు చెల్లించినప్పటికీ, రుణాలు భారీగా పెంచి లబ్ధి దారులను ఇక్కట్లకు గురి చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క లబ్దిదారుడు ఈఎంఐ కింద రూ.2200 కట్టాల్సి ఉండగా, వడ్డీల మీద వడ్డీ వేసి రూ.4500 చెల్లించాలని లబ్ది దారుల పై ఒత్తిడి తెచ్చి గృహాలను జప్తు చేస్తామని బ్యాంకుల వారు బెదిరిస్తున్నారు అని పేర్కొన్నారు. తమరు దయవుంచి టిడ్కో గృహాలకు మౌళిక సౌకర్యాలు కల్పించి, బ్యాంకుల ఒత్తిడి పై తగు చర్యలు తీసుకోవాలని మరియు 2017-2019 సంవత్సరం లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులను తొలగించి వారు స్థానంలో నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం కొత్త పేర్లు నమోదు చేయించింది అన్నారు. వీటిని అదునుగా తీసుకొని యూసీడీ ఆఫీసులో అధికారులతో కుమ్మక్కైయి దళారులతో 25 వేల రూపాయలు కట్టించుకొని రిజిస్ట్రేషన్ చేయడమైనది. 2018లో లక్ష రూపాయలు కట్టిన లబ్దిదారుల పేర్లును తొలగించి బినామీలను ఇచ్చి వ్యాపారం చేస్తున్నారు వీరి అక్రమాలపై ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరుతున్నాము అని కోరారు.

### ప్రధానమైన మంచినీటి సమస్య ...

ఏ.పి టిడ్కో విశాఖపట్నం ట్రై జంక్షన్, తలారివానిపాలెం, దువ్వాడ నందు 4800 గృహాలకు సంబంధించి రోజుకు 26 లక్షల లీటర్లు నీరు అవసరం ఉన్నాయని. దీనికి సంబంధించి పినమడక జంక్షన్ నుంచి ట్రై జంక్షన్ లేఔట్నకు 6.8 కోట్లు రైల్వే క్రాసింగ్ పనులతో కలిపి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఏ పి టిడ్కో నందు నిధుల కొరత వలన ఈ పనులు జీవిఎంసి వారు చేయమని ఏ.పి టిడ్కో ఏండి వారిని కోరారు. జీవిఎంసి కమిషనర్ వారు 6.8 కోట్లు, 1.3 కోట్లు అమృత్ 2.0 నిధుల నుండి 5.5 కోట్ల నుండి జీవిఎంసి జనరల్ ఫండ్ నుండి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ కొరకు ప్రతిపాదనలు జనవరి 2025న పంపినారు. ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు ఇంత వర్షం లోను లబ్ధిదారులు అందరిని ఆప్యాయంగా వారి కార్యాలయంలోకి తీసుకెళ్లి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు పొందిన వారందరికీ మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పన కోసం ఇప్పటికే శాసనసభ కార్యదర్శి కి ప్రశ్న పంపానని ఈనెల 18 న ప్రశ్న నెం 6గా ఉందని వర్షాకాల సమావేశాలలో అసెంబ్లీ లో మాట్లాడి పరిస్కారం కోసం కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడ్కో గృహల లబ్ధిదారులు పోరాట నాయకుడు సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె రహిమాన్, సహాయ కార్యదర్శి పి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం పైడిరాజు, ఎన్ నాగభూషణం టిడ్కో గృహల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు


## అందుబాటులోకి విఎంఆర్‌డిఏ జోనల్ కార్యాలయాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

విఎంఆర్డిఏ పరిపాలన సౌలభ్యం కోసం అనకాపల్లి, విజయనగరం లో నూతనంగా నిర్మించిన వి ఎం ఆర్ డి ఎ జోనల్ కార్యాలయాలను వర్చువల్ విధానంలో ఈఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్,శుక్రవారం సాయంత్రం వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అనకాపల్లి, విజయనగరం ప్రాంత ప్రజలకు పరిపాలనపరంగా మరింత చేరువ కావటానికి వీలుగా వీఎమ్ఆర్డిఏ నూతనంగా జోనల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. విజయనగరంలో రూ. 47.95 లక్షలు, అనకాపల్లిలో రూ.33.5 లక్షలతో ఖర్చుతో పునః నిర్మించిన కార్యాలయాలను అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ జోనల్ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటారని, ఆయా ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ విభాగాధిపతులు మురళీకృష్ణ వినయ్ కుమార్, హరిప్రసాద్, సుజాతా శివానీ, భవానీ శంకర్, మధుసూదనరావు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు : డీఐజీ గోపీనాథ్ జట్టి

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, రేంజ్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లా ఎస్పీలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, వివిధ నేరాల నిరోధక చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గంజాయి నిర్మూలనలో కీలక చర్యలలో భాగంగా అక్రమ గంజాయి రవాణా వ్యాపారంలో పాల్గొన్న 14 మంది నేరస్తుల ఆస్తులు రూ.10,04,89,621 లు విలువైనవి స్వాధీనం చేసుకోవడాన్ని డీఐజీ అభినందించారు.ఇప్పటివరకు 1119 మంది గంజాయి నేరస్తుల కదలికలపై షీట్లు తెరవడం, అలాగే 51 మంది నిందితులపై పిడి చట్టం, 80 మందిపై పిఐటి ఎన్డిపిఎస్ చట్టం అమలు చేయడానికి ప్రతిపాదన చేశారు.తరచూ గంజాయి రవాణా చేసే 368 మంది నేరస్తులు, అలాగే గంజాయి తో పాటు ఇతర నేరాలలో పాల్గొన్న 370 మంది నేరస్తులను గుర్తించడం జరిగింది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. న్యాయస్థానాలు ఇచ్చిన నాన్ బెయిలబుల్ వారెంట్ల ఆధారంగా 341 మందిని పట్టుకొని కోర్టులో హాజరుపరచడం జరిగింది. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 20 కేసుల్లో 33 మంది నిందితులకు శిక్షలు విధించబడ్డాయి. వీరిలో 24 మందికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు ఖరారయ్యాయి.

### విశాఖపట్నం రేంజ్ పోలీసులు టెక్నాలజీ వినియోగించి

స్టే సేఫ్, నిదాన్, కాస్, నాట్ గ్రిడ్ ఆప్స్ ద్వారా పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడంలో అధికారులు చూపిన కృషిని డీఐజీ అభినందించారు.భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా గంజాయి రవాణా మార్గాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రవాణా పూర్తిగా అరికట్టే వ్యూహం రూపొందించాలని సూచించారు.స్త్రీలు, చిన్నపిల్లలపై లైంగిక నేరాలు, తప్పిపోయిన మహిళలు, బాలికల కేసులు పైన సమీక్ష చేసి వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీల అత్యాచార నిరోధక చట్టం క్రింద నమోదైన కేసులను సమయపూర్వకంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.రేంజ్ పరిధిలోని శాంతి భద్రతల సమస్యలపై లోతైన చర్చ జరిపి, భవిష్యత్తు కోసం తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ సమీక్ష సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నేపాల్ నుంచి తిరిగి వచ్చిన విశాఖ పర్యాటకులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసుల్లో కొంతమంది సురక్షితంగా విశాఖకు చేరుకున్నారు. వారంతా ఖట్మండు నుంచి భద్రంగా స్వస్థలాలకు చేరుకునేలా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. విశాఖ ఎయిర్ పోర్ట్‌లో నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖకు ఏపీ పౌరులు చేరుకోవడంతో అందరూ సంతోషించారు. వారిని యోగ క్షేమాల్ని ప్రజా ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. పౌరులకు ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసిన స్నాక్స్ ను అధికారులు అందజేశారు.వచ్చిన వారిని జిల్లాల వారీ కూర్చోబెట్టి సిబ్బంది వివరాలు సేకరించారు. నేపాల్ నుంచి వచ్చిన ఏపీ పర్యాటకుల్ని విశాఖ ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, ఏమ్మెల్యే లు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, బేబీ నాయన, ఎన్ ఈశ్వరరావు కోళ్ల లలిత కుమారి అదితి గజపతి వీఎమ్మెర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏపీ గ్రోవర్స్ అయిల్స్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చీ మనసార పలకరించారు.

### మంత్రి లోకేష్ చర్యలు భేష్..

నేపాల్ నుంచి ఏపీ వాసుల్ని తిరిగి క్షేమంగా తీసుకురావడం పట్ల ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయమెఆహన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం ముఖ్యంగా యువ మంత్రి నారా లోకేష్ కనబరిచిన చొరవ అభినందనీయమన్నారు. మధ్యాహ్నం 2గంటలకు 154మంది తెలుగు వారిని సరిహద్దు దాటింది, ఖట్మండుకు తీసుకువచ్చారని తెలిపారు. వారిలో పోఖరా నుంచి తిరిగొచ్చిన ఆ పదిమంది పర్యాటకులన్నారని తెలిపారు. ఆ పది మందినీ చార్టర్ ఫ్లైట్ లతో ఖట్మండుకు తరలించారని గుర్తు చేశారు. ఇదిలా ఉంటే నేపాల్ పర్యాటకుల్ని ఏపీకి సురక్షితంగా తరలించేందు ప్రభుత్వం సమకూర్చిన ఇండిగో వాణిజ్య ఎయిర్‌క్రాఫ్ట్ ఖాట్మండులో దిగిందన్నారు. సివిల్ కోట్ నుంచి 12మంది ఏపీ సందర్శకులు నేపాల్ గంజ్ నుంచి ఏపీ ప్రభుత్వం సమకూర్చిన వాహనాల్లో సురక్షితంగా వారి వారి స్వస్థలాలకు వెళ్లారన్నారు.

## క్రోమా ఐ కేర్ సహకారంతో

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ఎసెంట్ జూనియర్ కాలేజ్‌లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. సంపత్ వినాయక ఆలయం ఎదురుగా ఉన్న ఎసెంట్ జూనియర్ కళాశాలలో క్రోమా ఐ హాస్పిటల్ వారి సౌజన్యం తో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు దక్షిణ నియోజవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాల్లో కళ్ళు ప్రధానమైనవి అని, నిరంతరం చదువు ఇతర అంశాల వల్ల కంటిపై భారం ఎక్కువ పడుతుందని ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా కంటికి సంబంధించిన ఇబ్బందులను ముందుగానే గుర్తించి, సరైనటువంటి ట్రీట్మెంట్ తీసుకోవడానికి సరిఅయిన మార్గం ఉంటుందని తెలిపారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ దీప్తిని కళాశాల యాజమాన్యం అభినందించారు. కార్యకమంలో కళాశాల యాజమాన్యం డాక్టర్ ఉమా ధర్ పట్నాయక్, సదానంద మోసెస్, జనసేన పార్టీ నేతలు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ రూప, మాజీ కార్పొరేటర్ నారా నాగేశ్వర రావు, పెద్దలు పట్నాయక్, కోసూరు శ్రీనివాస్, చంటి, సదరన్ ఇన్స్టిట్యూట్ అధినేత సతీష్, 31వ వార్డు కూటమి వార్డ్ ఇంచార్జ్, జనసేన యువ నేత డా.మర్రి వేముల శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్
మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్
ఇం.నెం.హెచ్ఐజి - 414, 100 అ.ల మెయిన్ రోడ్డు, మిథిలపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530041. ఫోన్. 0891-2715566

(Appendix IV) స్వాధీనత ప్రకటన
రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9 నిబంధనలను అనుసరించి ఇండియన్ బ్యాంక్ కు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత: లు : శ్రీమతి గండెం కరుణ, భర్త : శ్రీ గండెం కిరణ్ ఫణిరాజ్, డి.నెం. 16-23-8, పిఎస్ కాలనీ, 10వ లైన్, శ్రీకాకుళం-532005. శ్రీ గండెం కిరణ్ ఫణి రాజ్, తండ్రి: శ్రీ వెంకట రమణ మూర్తి, డి.నెం.16-23-8, పిఎస్ కాలనీ, 10వ లైన్, శ్రీకాకుళం - 532005. (ఋణగ్రహీత దరఖాస్తుదారునిగా), వారు మా మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్ (మధురవాడ) నుండి నోటీసు ప్రకారం రూ.31,38,986/- (అక్షరాల ముప్పై ఒక లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా తేది.04.06.2025న ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు & హామీదారులు విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 & 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.11-09-2025న స్వాధీనతలోనికి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా నాటికి చెల్లించవలసిన బకాయి రూ.32,33,900/- (అక్షరాల ముప్పై రెండు లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు
తనఖా ఆస్తులు : రెసిడెన్షియల్ ఇంటి ఆస్తి :
షెడ్యూలు-ఏ: సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, మధురవాడ గ్రామం, సర్వే నెం.177/9, 177/ 7 పార్ట్ మరియు 177/11 లోని "కెఎస్ గార్డెన్స్" మూడవ అంతస్తు నందు 985 చ॥అ॥ లు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.312 యావత్తు ఆస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: బుద్ధ రాజు లలితా దేవి గారికి చెందిన భూమి, పడమర: అల్లాడ ఉమా మహేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: శ్రీ అల్లాడ ఉమా మహేశ్వరరావు మరియు ఇతరులు అమ్మిన భూమి. ఫ్లాట్ హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ స్పేస్, ఆ తరువాత ఫ్లాట్ నెం. 313, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది : 11-09-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మధురవాడ ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

స్వాధీనత ప్రకటన U/S 13(4)
(రూల్-8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ బొండాడ సురేష్ కుమార్, తండ్రి : బి. ముత్యాలరావు, డి.నెం.32-10-07, 1వ అంతస్తు, లక్ష్మీ రెసిడెన్సీ, వెంకటేశ్వర కాలనీ, షీలా నగర్, విశాఖపట్నం . వేరొక చిరునామా: శ్రీ బొండాడ సురేష్ కుమార్, తండ్రి : బి. ముత్యాలరావు, ఫ్లాట్ నెం.302, 4వ అంతస్తు, వికులాంగుల కాలనీ, కొమ్మాది జంక్షన్, విశాఖపట్నం-530048. (Home Loan A/c No.38000603188 & Suraksha Loan A/c No.38000615139) వారు తేది.16-12-2024 నాటికి రూ.33,18,644/- (అక్షరాల ముప్పై మూడు లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.17-12-2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.16-12-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.08-09-2025న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.16-12-2024 నాటికి రూ.33,18,644/- (అక్షరాల ముప్పై మూడు లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది. 17-12-2024 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు
షెడ్యూలు-ఎ: విశాఖపట్నం మరియు మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మధురవాడ గ్రామం, సర్వే నెం.26/1బి లోని ఎల్.పి.నెం.37/1991 ప్రకారం వుడా ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ లోని ప్లాట్ నెం.10 వద్ద 310 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 116.15 చ॥గ॥లలోని 37.4 చ॥గ॥లు లేదా 31.271 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "హ్యాపీ హోమ్స్" లోని మూడవ అంతస్తు నందు 940 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.టిఎఫ్-2 (దక్షిణం ఫేసింగ్). ఆస్తికి హద్దులు : తూర్పు : 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.11, పడమర : ప్లాట్ నెం.15, ఉత్తరం : ప్లాట్ నెం.9. కొలతలు : తూర్పు : 50.00 అ॥లు లేదా 15.24 మీ॥లు, దక్షిణం : 62.00 అ॥లు లేదా 18.89 మీ॥లు, పడమర : 40.00 అ॥లు లేదా 12.19 మీ॥లు, ఉత్తరం : 64.00 అ॥లు లేదా 19.51 మీ॥లు., మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-2కు హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.
(సేల్ డీడ్ నెం.5419/2018, తేది.15.10.2018, మధురవాడ ఎస్ఆర్ఓ ప్రకారం)

తేది : 08-09-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1 బ్రాంచ్

## సెప్టెంబర్ 18న ప్రభుత్వ డ్రైవర్ల హౌస్ బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం, ఎన్నికలు

విశాఖపట్నం సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా సహకార శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 18వ తేదీన డైమండ్ పార్క్ సమీపంలోని డివిజినల్ కో-ఆపరేటివ్ అధికారి కార్యాలయంలో ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ డ్రైవర్ల మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలు జరుగుతాయని సొసైటీ అధ్యక్షులు జామి సత్యనారాయణ,కార్యదర్శి కె. త్రినాధరావు తెలియజేశారు. సహకార శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యాలయంలో ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.ఈ సమావేశంలో సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికల నిర్వహణపై చర్చించారు. సొసైటీలో 187 మంది సభ్యులు ఉన్నారని వారంతా సర్వసభ్య సమావేశం, ఎన్నికల్లో పాల్గొనాలని సత్యనారాయణ, త్రినాధరావులు కోరారు. 18వ తేదీ ఉదయం 11 గంటలకు సమావేశం మొదలవుతుందని వివరించారు.ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నామని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు తెలియజేశారు.

## అనంతపద్మనాభస్వామి ఆలయానికి మైక్ సెట్ వితరణ చేసిన సత్యనారాయణ

పద్మనాభం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఎత్తైన శిఖరంపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయానికి మద్దిగ్రామానికి చెందిన కాళ్ల వెంకట సత్యనారాయణ సుమారు ఏభై వేల రూపాయల విలువగల మైక్ సెట్ ను అందజేశారు. ఇటీవల మద్దిగ్రాన జంక్షన్లో ఉన్న సి ఎస్ బి బ్యాంకు మేనేజర్ ఆలయానికి భక్తులు మంచినీటి సౌకర్యార్థం ఆర్ ఒ ప్లాంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

## పొట్నూరు గ్రామ ప్రారంభంలో కల్వర్టు నిర్మాణానికి మోక్షం ఎపుడో..



పద్మనాభం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త

మండలంలో పొట్నూరు గ్రామ ప్రారంభంలో ఉన్న కాజువే శిధిలావస్థకు చేరుకుంది. దీనిపై కల్వర్టు నిర్మాణం ఎపుడు జరుగుతుందని గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు. వర్షాకాలంలో నూకాంబిక చెరువు నుండి నీరు ఈ కాజువేపై నుండి ఉధృతంగా పారుతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాజువేను దాటడానికి ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు. అలాగే వాహనదారులు జారిపడి గాయాలు పాలవుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారినా ఈకల్వర్టు నిర్మాణానికి మోక్షం కలగలేదని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతి అధికారులు, పాలకులు స్పందించి తమ గ్రామ ప్రారంభంలో కల్వర్టును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్త్రీలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన చికిత్స పరీక్షలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లాలో 17-09-2025 నుండి 02-10-2025 వరకు నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమం లో భాగంగా స్త్రీలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన చికిత్స పరీక్షలు, ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుపరచుటకు చర్యలు చేపట్టడం జరుగుతున్నది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలు( హెల్త్ క్లినిక్ లు) ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు,పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా వైద్య కళాశాల ఆసుపత్రులు అధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులు సహకారంతో మహిళలు, పిల్లల కేంద్రీకృత ఆరోగ్య శిబిరాలు నిర్వహణ స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంకి వచ్చే స్త్రీ లకు పిల్లలకు అవసరమైన అన్ని వైద్య సేవలు , పరీక్షలు మరియు మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. బ్లడ్ డొనేషన్ కాంప్ నిర్వహించాలని సూచించారు..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం గా అయ్యేలా చూడాలని సూచించారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడుకు 20 ఏళ్ళు జైలు శిక్ష

### స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

శారీరకంగా మానసికంగా వికలాంగురాలై న మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రత్యేక ఫోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. 2025 సంవత్సరం జనవరి నెలలో భీమిలి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనలో బాధితరాలి తల్లి ఫిర్యాదు ప్రకారం, 12 సంవత్సరాల వయస్సు గల శారీరకంగా , మానసికంగా వికలాంగురాలైన తన కూతురు వద్ద తన అమ్మమ్మను ఉంచి పనులకు వెళ్లగా, ఆమె గొర్రెలు మేపడానికి వెళ్లి, తిరిగి వచ్చిన సమయంలో నిందితుడు బోర ఎల్లారవు(50) తన మనవరాలిపై అత్యాచారం చేస్తున్నట్లు గమనించి, అడుగగా వృద్ధురాలైన ఆమెను తోసుకుని పారిపోతుండగా, ఇరుగు పొరుగు వారికి బాలిక అమ్మమ్మ తెలియజేసి, బాధిత బాలిక తల్లి దండ్రులు ఇంటికి రాగానే తెలియజేయగా, ఆమె తల్లి నిందితుడైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు . సదరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో శుక్రవారం విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి విచారణ ముగిసిన తర్వాత నిందితుడు బోర ఎల్లారవు(50) కు 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష , రూ.10 వేలు జరిమానా , బాధితురాలకు రూ.4 లక్షల నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించింది.

## డిజిటల్ అరెస్ట్ మోసం కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరు అరెస్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



డిజిటల్ అరెస్ట్ - సైబర్ క్రైమ్ పై విశాఖ పోలీసులు ఉక్కు పాదం మోపారు. వృద్ధుడిని మోసం చేసి రూ.1.60 కోట్లు దోచుకున్న మోసగాళ్ళ లో ఇదివరకే నలుగురిని అరెస్ట్ రాష్ట్ర చేసిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు ప్రధాన నిందితుల్లో ఒకరైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బరేలీ జిల్లాకు చెందిన ఆకాశ్ యాదవ్ ని కూడా అరెస్ట్ చేసి మరో ఘనత సాధించారు. జూన్ 29 వ తేదీన బాధితుడికి తెలియని నంబర్ (o91 214 335 3859) నుండి కాల్ వచ్చింది. తాము బ్లూ డార్ట్ కొరియర్ సర్వీసెస్ నుంచి మాట్లాడుతున్నామని, ముంబై నుంచి తైవాన్‌కి అతని పేరు మీద పార్సెల్ బుక్ అయిందని, అందులో నిషేధిత వస్తువులు ఉన్నందున కస్టమ్స్ తిరస్కరించిందని చెప్పారు. తరువాత వెంటనే మరో వ్యక్తి కాల్ చేసి, తాను ముంబై పోలీస్ ఆఫీసర్ విజయ్‌పాల్ అని పరిచయం చేసుకున్నాడు. అతని పేరుతో అకౌంట్ల ద్వారా ఆర్థిక నేరాలు జరిగాయని, పెద్ద నేరంలో అతనికి సంబంధం ఉన్నట్లు అనుమానం ఉందని భయపెట్టాడు.తర్వాత వరుసగా సిబిఐ ఆఫీసర్ “అమిత్ కుమార్”, ఫైనాన్షియల్ ఆఫీసర్ “జార్జ్ మాథ్యూ”, చివరికి ఒకరు డీసీపీ ఆఫీసర్ అంటూ వీడియో కాల్‌కి వచ్చి, “మీ నిర్దోషిత్వం రుజువు చేసుకోవాలంటే మీ బ్యాంక్ అకౌంట్లలో ఉన్న మొత్తం డబ్బును మా ఖాతాల్లో జమ చేయాలి ఆ తర్వాత ఆర్బిఐ వెరిఫై చేసి మళ్ళీ మీకు తిరిగి ఇస్తాం” అని నమ్మించారు. ఒక ఫేక్ ఆర్.బి.ఐ లెటర్ కూడా పంపించారు. భయాందోళనకు గురైన బాధితుడు, ఎస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ సహ పలువురు బ్యాంక్ అకౌంట్లలో వరుసగా మొత్తంగా రూ.1.60 కోట్లు జమ చేశాడు. మరింత డబ్బు అడగడం ప్రారంభించగానే అనుమానం వచ్చి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన వెంటనే, సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇది వరకే డబ్బు వెళ్ళిన అకౌంట్లు ఎక్కువగా తెలంగాణలోని కరీంనగర్, జగిత్యాల ప్రాంతాల్లోని గాయత్రి అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లో ఓపెన్ చేయబడ్డవని గుర్తించారు. దీంతో ప్రత్యేక బృందం రంగంలోకి దిగి అక్కడ దాడులు జరిపారు. ఈ క్రమంలో గోలి శశికుమార్, గాజుల నవీన్, రాజు రాజేందర్, అవునూరి నరేష్ అనే నలుగురు మనీ మ్యూల్ అకౌంట్ సరఫరాదారులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి అనేక మొబైల్ ఫోన్లు, బ్యాంక్ ఖాతాలు స్వాధీనం చేసి కోర్టులో రిమాండ్‌కి తరలించిన సంగతి తెలిసిందే.. కాగా ఈ కేసులో ప్రధాన నిందితులో మరొకరైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బరేలీ జిల్లాకు చెందిన ఆకాశ్ యాదవ్ ను అరెస్ట్ చేశారు. విచారణలో అతను సంచలన విషయాలు ఒప్పుకున్నాడు. 2024లోనే అతను తన స్నేహితుడు అనూజ్ ధారియా (సోనిపట్, హర్యానా) ద్వారా సైబర్ మోసగాళ్లతో పరిచయం అయ్యాడు. వీరి పని %-% కరెంట్ అకౌంట్లు, ఫర్మ్ అకౌంట్లు సేకరించి వాటిని టెలిగ్రామ్ ఛానల్స్ ద్వారా సైబర్ నేరగాళ్లకు అమ్మడం. ఆ అకౌంట్లకు సంబంధించిన సిమ్ కార్డులను స్పెషల్ ఏపీకే ఫైల్స్‌లో ఇన్స్టాల్ చేస్తే, వచ్చిన ఓటిపి లు ఆటోమేటిక్‌గా మోసగాళ్లకు ఫార్వర్డ్ అవ్వడం వల్ల వారు సులభంగా ట్రాన్సాక్షన్లు జరిపేవారు.అతను తెప్పించిన “లోని ట్యూన్స్ టెక్నాలజీస్ ” పేరుతో ఉన్న ఒక బ్యాంకు ఎకౌంటు లోనే విశాఖపట్నం బాధితుడు రూ.23.20 లక్షలు డిపాజిట్ చేసారు. ఆకాశ్ యాదవ్ ఇదివరకే 2024లో హర్యానా రాష్ట్రము, హిసార్ సైబర్ పోలీస్ వీరిని అరెస్ట్ చేసినా, బయటకొచ్చిన తరువాత మళ్లీ ఇదే మోసకార్యకలాపాలను కొనసాగించారు. డిజిటల్ అరెస్ట్ మోసాల వెనుక ఉన్న ఇతర నిందితులు, సైబర్ క్రైమ్ నేరగాళ్లను గుర్తించి పట్టుకునే దిశగా విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దీని వెనుకవున్న ప్రధానముద్దాయిల కోసం గాలిస్తున్నట్టు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత తెలిపారు



## ఎసెంట్ జూనియర్ కాలేజ్‌లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

### క్రోమా ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

సంపత్ వినాయక్ టెంపుల్ ఎదురుగా ఉన్న ఎసెంట్ జూనియర్ కళాశాలలో క్రోమా ఐ హాస్పిటల్ సౌజన్యంతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ఉచితద కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాల్లో కళ్ళు ప్రధానమైనవి అని, నిరంతరం చదువు, ఇతర అంశాల వల్ల కంటిపై భారం ఎక్కువ పడుతుందని ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా కంటికి సంబంధించిన ఇబ్బందులను ముందుగానే గుర్తించి సరైనటువంటి ట్రీట్మెంట్ తీసుకోవడానికి సరియిన మార్గం ఉంటుందని తెలిపారు. కళాశాల యాజమాన్యం డాక్టర్ ఉమాధర్ పట్నాయక్ సదానందమెఆసెస్ , జనసేన పార్టీ నేతలు రాష్ట్ర ఆర్యవైశ్య డ్కెరెక్టర్ రూప, మాజీ కార్పొరేటర్ నారా నాగేశ్వరరావు పెద్దలు పట్నాయక్ కోసూరు శ్రీనివాస్ చంటి, సదరన్ ఇన్స్టిట్యూట్ అధినేత సతీష్, 31వ వార్డు కూటమి వార్డు వేముల శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో ఓజి జనసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఓజి జనసేన బాయ్స్ ఆధ్వర్యంలో 35వ వార్డు పెరికి వీధిలో మహాఅన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ వంశీశ్రీనివాస్ పాల్గొని స్థానిక ప్రజలకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. జోరు వానలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు సహకారంతో 5వేల మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.

## జాతీయ రహదారి విస్తరణతో ఉపాధి, వాణిజ్యానికి కొత్త అవకాశాలు

### అనకాపల్లి జిల్లాలో 68 కి.మీ. జాతీయ రహదారి విస్తరణ -అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు ఎన్.హెచ్.-16 విస్తరణపై సమీక్షా సమావేశం నిర్వహించిన అనకాపల్లి ఎం.పీ. సీఎం రమేష్

అనకాపల్లి, సెప్టెంబరు 12, ప్రభాత వార్త



జాతీయ రహదారి విస్తరణతో రవాణా, పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య రంగాల్లో విశేష వృద్ధి సాధించనుందని, ఉపాధికి కొత్త అవకాశాలు వస్తాయని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ పేర్కొన్నారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం.రమేష్ అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు ఎన్.హెచ్.-16 రహదారి విస్తరణ డీపీఆర్ పై నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ఎన్.హెచ్.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్, రైల్వే డీఆర్ఎం విజయవాడ మోహిత్ సోనాకియా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు సుమారు 68.645 కి.మీ. అనకాపల్లి జిల్లా పరిధిలో ఉంటుందని ఆయన వివరించారు. జాతీయ రహదారి ప్రాధికార సంస్థ రాజమండ్రి ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులకు వివరించారు. రెవెన్యూ, సర్వే , ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, రైల్వే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేసి రోగులకు మెరుగైన సేవలందించాలి

### కేజీహెచ్ విభాగాధిపతులు, అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, సెప్టెంబరు 12, ప్రభాత వార్త



కజీహెచ్‌లోని అధికారులు, వైద్యులు సమన్వయంతో పని చేయాలని, రోగులకు నాణ్యమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కేజీహెచ్ ను తనిఖీ చేసిన ఆయన అన్ని విభాగాల హెచ్.వో.డి.లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మౌలిక వసతుల కల్పన, వివిధ అభివృద్ధి అంశాలపై లోతుగా సమీక్షించారు. ఆయా విభాగాల పరిధిలో ఉన్న సమస్యలు, కావాల్సిన సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేయాల్సిన వసతులు, కొనుగోలు చేయాల్సిన పరికరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరాలు సేకరించారు. పలు అంశాలను ప్రస్తావించిన ఆయన వైద్యాధికారులు సమన్వయం వహించాలని, రోగులకు సేవలందించటంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అన్ని విభాగాల్లో పనితీరు ఇంకా మెరుగుపడాలని, సేవల్లో నాణ్యత కొరవడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు కార్యాచరణపై సమీక్షించిన ఆయన వైద్యాధికారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ, ఆర్.ఎం.వో. శ్రీహరి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ బంగారు నాయుడు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## 22, 23 తేదీల్లో విశాఖలో ఈ-గవర్నెన్స్ పై జాతీయ సదస్సు

### దేశం నలుమూలల నుంచి హాజరుకానున్న వెయ్యి మంది అతిథులు -భాగస్వామ్యం కానున్న ఏపీ సీఎం, కేంద్ర, రాష్ట్రాల ఐటీ శాఖ మంత్రులు

విశాఖపట్నం,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఈ-గవర్నెన్స్ విధానాల అమలు ప్రక్రియ, సిబ్బంది నియామకం, సంక్షేమం, శిక్షణ, కెరీర్ అభివృద్ధి, ప్రజా ఫిర్యాదులు, ప్రజా ఆధారిత ఆధునిక పరిపాలన విధానాలు తదితర అంశాలపై విశాఖపట్టణంలో సెప్టెంబర్ 22, 23వ తేదీల్లో 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సు (ఎన్సీఈజీ) జరగనుంది. దీనికి సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు %ఆ% పెన్షన్ల కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోని ఈ-గవర్నెన్స్ డివిజన్ నేతృత్వం వహిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆతిథ్యం ఇస్తోంది. వికసిత్ భారత్, సివిల్ సర్వీస్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ పేరిట రెండు రోజుల పాటు స్థానిక నోవాటెల్ హోటళ్లో నిర్వహించే ఈ సదస్సులో ఆరు ప్లీనరీ, ఆరు బ్రేక్ అవుట్ సెషన్లు జరగనున్నట్లు సమాచారం. దేశం నలుమూలల నుంచి వెయ్యి మంది వరకు అతిథులు, ఐటీ రంగ నిపుణులు, ఏపీ సీఎంతో పాటు కేంద్ర, రాష్ట్రాల ఐటీ శాఖ మంత్రులు భాగస్వామ్యం కానున్నారు. ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు ముందుగానే చేయాలని సంబంధిత అధికారులను, నిర్వాహకులను ఆదేశిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. సదస్సు నేపథ్యంలో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులతో కూడిన 13 ప్రధాన కమిటీలు, మరొక 10 ఉప కమిటీలు వేశారు. ఆయా కమిటీలు నిర్వర్తించాల్సిన బాధ్యతలను ఉత్తర్వుల్లో తెలియజేశారు. అధికారులు, ప్రయివేటు ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని, సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశించారు. ఆర్గనైజింగ్ కమిటీకి జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ నేతృత్వం వహిస్తుండగా, భద్రతా కమిటీకి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ నేతృత్వం వహిస్తున్నారు. వీటితో పాటు విమానాశ్రయం, రైల్వే స్టేషన్, హోటళ్ల వద్ద ప్రత్యేక బృందాలను నియమించారు. వైద్య బృందాలతో కూడిన కమిటీలు, ప్లీనరీల నిర్వహణకు సంబంధించిన కమిటీలు, లాజిస్టిక్స్, పబ్లిసిటీ, సుందరీకరణ, మీడియా కమిటీలను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు.



## మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలి..

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని, ఇప్పటి నుంచే సంబంధిత అభివృద్ధి పనులు మొదలు పెట్టి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనాలు కల్పించాలని, నాణ్యమైన అన్నప్రసాదం అందించాలని హితవు పలికారు. శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ధర్మదర్శనం క్యూలైన్లతో పాటు ఇతర క్యూలైన్లను, భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అన్న ప్రసాదం భోజన శాలను సందర్శించి అక్కడ వినియోగించే సరకులను చూశారు. రికార్డులను తనిఖీ చేశారు.అమ్మవారి విశిష్టతను కాపాడుతూ భక్తులకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించాలని, దర్శనాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యటనలో ఆయన వెంట ఆలయ ఈఈ వెంకట రమణ, ఏఈవోలు,ఉన్నారు.



## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 23 వినతులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 23 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 03, 4వ జోన్‌కు 02, 5వ జోన్ కు 05, 6వ జోన్ కు 01, 8వ జోన్ కు 09 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను/ఫిర్యాదులనునిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## బాధ్యతాయుత నాయకత్వానికి నిదర్శనం లోకేష్ : ప్రభుత్వ విప్ గణబాబు



గోపాలపట్నం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త

అత్యంత భయానక వాతావరణంతో అతలాకుతలం అవుతున్న నేపాల్లో చిక్కుకున్న 215 మంది తెలుగువారిని వారి వారి స్వగృహాల కు క్షేమంగా తరలించిన నారా లోకేష్ బాధ్యతాయుత నాయకత్వానికి నిదర్శనంగా నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు కొనియాడారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగువారికి ఆసరా భరోసా కల్పించే పార్టీ టిడిపి అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్ప టికీ అప్పటి ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి రప్పించామన్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు ఆదేశాల మేరకు అనంతపూర్లో చేపట్టిన సూపర్ సిక్స్ విజయ సభను కూడా పక్కన పెట్టిన లోకేష్ నిరంతరము నేపాల్ లోని బాధితులతో నేరుగా మాట్లాడుతూ వారికి భరోసాని కల్పించారన్నారు. కేంద్ర సహకారంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రత్యేకంగా ఏర్పా టు చేసి ప్రత్యేక విమానాలు ద్వారా అలాగే ప్రత్యేక వాహనాల ద్వారా వారి వారి స్వగృహాలకు తరలించిన లోకేష్ అభినందనీయుడు అన్నారు. తాడేపల్లిలోని స్వగృహంలో సకల సదుపాయాలతో సదతీరుతున్న వైకాపా నాయకుడు జగన్మోహన్ రెడ్డి కనీసం బాధితుల పక్షాన మాట్లాడకపోవడం ఆయన సైకో మనస్తత్వా నికి ఉదాహరణ అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం తో పాటు భద్రతా భరోసా ఉంటుందన్నది రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు.

## సమాచార శాఖ డీడీ దున్న రమేశ్‌కు ఆత్మీయ సత్కారం, వీడ్కోలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సమాచార పౌర సంబంధాల శాఖ పరిధి విశాఖపట్టణంలోని రాష్ట్ర సమాచార కేంద్రంలో ఏడీగా సేవలందించి ఇటీవల డీడీగా పదోన్నతి పొందిన దున్న రమేశ్ కు ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. శుక్రవారం సాయంత్రం సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కార్యాలయం లో రమేశ్ కు చిరు సత్కారం చేశారు. దుశ్శాలువా కప్పి జ్ఞాపికను బహూకరించారు. ఆయన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. డీడీ కె. సదారావు, డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏవీఎస్ వెంకటరావు, ఏఐఈ రామకృష్ణ, పీఆర్వో కిశోర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని రమేశ్ ను సత్కరించారు. డి. రమేశ్ విజయవాడ డైరెక్టరేట్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## దేవి శరవన్నవరాత్రుల రాట మహోత్సవం



ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు దుర్గాబజార్ దుర్గాదేవి చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం, బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శీను ఆధ్వర్యంలో దేవి శరవన్నవరాత్రులు రాట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ రాట మహోత్సవానికి వెలగపూడి ప్రతాప్ రుద్రతో పాటు వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మాట్లాడుతూ ప్రతి ఏడాది దేవి శరవన్నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ వేడుకలకు మహిళలు, గ్రామ కమిటీ సభ్యులు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ కమిటీ జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, పి ఐ బాలరాజు పాల్గొన్నారు.

## ప్రాణాంతకమైన ప్యాంక్రియాటిక్ రోబోటిక్ సర్జరీ విజయవంతం


ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ప్రాణాంతకమైన ప్యాంక్రియాటిక్ శాస్త్ర చికిత్సలో పూర్తి రోబోటిక్ సాయంతో రాష్ట్రంలో మొదటిసారిగా ఇద్దరు రోగులకు ఆరిలోవ కేర్ ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహించారు. ఈ మేరకు కేర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆస్పత్రి వైద్య బృందం మాట్లాడుతూ గ్యాస్ట్రోఎంటరాలజీ అండ్ రోబోటిక్ సర్జరీ విభాగం క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ విశ్వదాస్ ఆధ్వర్యంలో రోబోటిక్ సర్జికల్ సిస్టం సాయంతో శేషగిరిరావు(65) శుభమని (52) అనే రోగులకు ప్యాంక్రియాటిస్ ప్రాంతంలో క్యాన్సర్ కనుతులను తొలగించి ఐదు రోజుల్లో డిస్చార్జ్ చేశామన్నారు. ప్యాంక్రియాటిస్ వలన రోగులు కామెర్లు తీవ్రమైన కడుపు నొప్పి బరువు తగ్గడం వంటి సమస్యలతో ఆసుపత్రిని సంప్రదించారని సాధారణ చికిత్స అయితే 10-12 అంగుళాలు కోత ఎక్కువ రక్త నష్టము వలన ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండడమే కాకుండా నివారణ రేటు కూడా తక్కువ అన్నారు. అయితే రోబోటిక్ సర్జరీ వలన అత్యంత భద్రంగా సర్జరీ చేయవలసిన ప్రాంతంలో కచ్చితంగా ఉండడం వలన చిన్నపాటి కోతతో సమర్థవంతంగా సర్జరీ చేశామని తెలిపారు. సర్జరీ జరిపిన 24 గంటల్లోనే రోగులు నడవగలిగారన్నారు.కర్ సి ఓ ఓ మాయూక్ చౌదరి, డాక్టర్ బాస్ పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం - బుక్కి సహాయకుడి అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై విశాఖ పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నా అక్కడక్కడ ఉనికి చాటు తున్నారు. అమాయకులను తప్పు త్రోవ వైపుకు మల్లిస్తున్న ముఠా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా భగ్నం చేసే కార్యక్రమంలో బాగంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు గతంలో నమోదు చేసిన కేసులో అయిదుగురు ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ కేసులో లోతయిన దర్యాప్తులో బాగంగా మరో ముద్దాయిను అత్యంత సాంకేతిక నైపుణ్యంతో, చాకచక్యంగా పట్టుకున్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న విజయనగరంకి చెందిన ఎన్ని వెంకటేష్ (34) అనే వ్యక్తిని పత్యేకమైన నిఘా విభాగమును పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్టు చేసి రేమాండ్‌కు తరలించారు. ఈ ముద్దాయిల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బూకీల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని, బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాల్లను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేయడం జరుగుతుందనీ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

## అబ్బురపరిచిన క్రూజ్ కలనరీ అకాడమీ ఫుడ్ ఫెస్టివల్

### .ముఖ్యఅతిథిగా హాజరై ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన సిపి సంఖబ్రత బాగ్చీ..

విశాఖపట్నం, ప్రభాతవార్త)



యువతకు విద్యతో పాటు నైపుణ్యం, ఉపాధి కల్పించడంలో క్రూజ్ కాలనరీ అకాడమీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ సీసీఎ చేస్తున్న కృషి అభినందనీయమని విశాఖ నగర సీపీ శంఖబ్రత బాగ్చి అన్నారు. పూర్వం సామెత బ్రతకడానికి తినాలి అనేవారు కానీ ఈ తరహా ఫుడ్ ఫెస్టివల్ చూస్తే తినడానికి మాత్రమే బ్రతకాలి అని అనిపిస్తుందన్నారు. శుక్రవారం క్రూజ్ కాలనరీ అకాడమీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ సీసీఎ మరియు టూరిజం ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటి డ్రగ్స్ అవేరేన్స్ మరియు రోడ్ సేఫ్టీ అవగాహన,ఫుడ్ ఫెస్టివల్ కార్యాక్రమం విశాఖ అక్కయ్యపాలెం రైతు బజార్ ఎదురుగా ఉన్న తమ అకాడమీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి వివిధ రకాలైన ఆహార పదార్థాలను ఆయన భుజించారు. జాతీయ అంతర్జాతీయ రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో తమ అకాడమీ ముందుందన్నారు. కార్యక్రమంలో టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి బసంత్,విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DONDAPATI ADISESHU LALITHA KUMAR S/O DONDAPATI ADINARAYAN RAO, previously called DONDAPATI ADISESHU LALIT KUMAR R/O 3-69/9/1 PNO.LIG-A-152, MIDHILAPURI VUDA COLONY, MADHURAWADA, VIZAG now changed my name from DONDAPATI ADISESHU LALIT KUMAR to DONDAPATI ADISESHU LALITHA KUMAR . Henceforth I will be called as DONDAPATI ADISESHU LALITHA KUMAR for all purposes.

(Ro.No.22510)

★ I, SHIEK ASMATUNNISA W/O SHAIK MOHAMMAD SADIQ ALI AHAMED, previously called ASMATUNNISA R/O 1-88-20, PNO-144, MVP COLONY, VIZAG now changed my name from ASMATUNNISA to SHIEK ASMA TUNNISA . Henceforth I will be called as SHIEK ASMATUNNISA for all purposes.

(Ro.No.22490)

★ I, REHAN ALI S/O BARKAT ALI, previously called REHAN KHAN R/O 38-30-123/39, FNO. 508, GN MANSION, MARRIPALEM, VIZAG now changed my name from REHAN KHAN to REHAN ALI. Henceforth I will be called as REHAN ALI for all purposes.

(Ro.No.22511)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో “వార్త” దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 1 1_Main tab page 1 1.qxd 9/12/2025 11:18 PM Page 1






## అధికారులు సమయపాలన పాటించాలి వినతుల పరిష్కారం

# వేగవంతం చేయాలి: కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, డిఆర్ఓ కె. పద్మలతతో కలసి సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 134 వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారికి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు వారికి ఆదేశించారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వినతులు స్వీకరిస్తుణ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాడేరు ఐటీడిఏ కార్యాలయ ఆవరణలో ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఏర్పాటు చేసిన ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని.. జి కె వీధి మండలం గుణలంకా గ్రామానికి చెందిన బోనంగి నరసింహ పడాల్ తదితరులు తమ గ్రామంలో తారు రోడ్డు, చెక్ డాం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా, డిఆర్డిఎ పిడి వి.మురళీ, జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు పి.బి.కె పరిమళ, జిల్లా ఖజానా అధికారి ఆర్ ప్రసాద్ బాబు, ఐటిడిఎ పరిపాలనాధికారి ఎం.హేమలత పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**





ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరు ఐటీడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఆరోగ్య పరీక్ష శిబిరం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### జాతీయ పశువ్యాధి నివారణ పథకం పోస్టర్ విడుదల

శుక్రవారం పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)లో జాతీయ పశువ్యాధి నివారణ పథకం పోస్టర్ జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్నసమరాదన

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ మోద కొండ మ్మ అమ్మవారి దర్శించుకున్న భక్తుల కు, భవానీ మాలధారణ భక్తులకు అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు ఆధ్వర్యంలో అన్న సమరాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి ఎస్.ఐగా శివకుమార్

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్‌గా శివకుమార్ శుక్రవారం సాయంత్రం విధుల్లోకి చేరారు. దొంకరాయి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ ఎస్. ఐ పనిచేసిన నరసింహమూర్తి గుర్తేడు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. విధుల్లోకి చేరిన ఎస్. ఐ శివకుమార్ రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్, రంపచోడవరం డి. ఎస్. పి. సాయిప్రశాంత్ ను కలిశారు. సారా, గంజాయి నివారణతో బాటు శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తానని శివకుమార్ అన్నారు.

## పర్యాటకులకు హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**



పర్యాటకులకు హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు. శుక్రవారం పివో ఛాంబర్ లో హాట్ ఎయిర్ బెలూన్ డిజిటల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఒ శ్రీపూజ మాట్లాడుతూ మెగా ఈగల్ ఫ్లై సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుండి పర్యాటకులకు వచ్చాపురం గార్డెన్ హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. హాట్ ఎయిర్ బెలూన్ లో పర్యాటకులు విహరించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం. హేమలత, ఈగల్ ఫ్లై సంస్థ అధినేత గల్ల సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి అధికారులు కృషి చేయాలి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**



అంగన్ కేంద్రాల నిర్వహణకు నూతన భవనాలను నిర్మించడానికి అధికారులు కృషి చేయాలని రాజవొమ్మంగి పంచాయితీ సర్పంచ్ గొల్లపూడి రమణి కోరుతున్నారు. రాజవొమ్మంగి గ్రామ పంచాయతీ లోని అప్పలరాజుపేట, వయ్యేడ, బోరుగుపల్లి, ముర్లవానిపాలెం, శ్రీరామనగర్ గ్రామాల్లో అంగన్వాడీ బిల్డింగ్ లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామాలలో చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను అందించే ప్రాధాన్యమైన కేంద్రాల వద్ద సరిపోయే స్థలంలో కార్యకలాపాలు పిల్లలు, మహిళలకు ఇబ్బందికరమన్నారు భవనాలు ఉండటం వల్ల ఉపయోగకరమని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఇప్పటికీ గ్రామాల్లో చిన్నారుల ఆరోగ్యపోషణపై కృషి చేస్తున్నారు, కానీ సౌకర్యాలు లేకపోవడం ద్వారా సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం కావాలని జిల్లా అధికారులు, మండలస్థాయి అధికారులు కృషి చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు కోరుతున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్త గుడియా మాణిక్యం

**- పాడెను మోసిన అరుకు మాజీ శాసనసభ్యులు**

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం పెదగూడ, గ్రామ పంచాయతీ, గూడ మల్లిపుట్ గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ సీనియర్ నాయకుడు గుడియా మాణిక్యం. (61) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. మరణ సమాచారం తెలుసుకున్న అరుకు మాజీ శాసనసభ్యులు. చెట్టి పాల్గుణ (అందరివాడు) శుక్రవారం వైసిపి పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులతో పాటు కలసి మృతుని స్వగృహానికి చేరుకొని గుడియా మాణిక్యం పార్థివ దేహానికి వైసిపి పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి మనిషి మాణిక్యం మరణించడం బాధాకరమని కుటుంబానికి వైసిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాణిక్యం కుటుంబానికి భరోసాఇస్తూ ఓదారుస్తూ బాధిత కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. అనంతరం వైసిపి నాయకుడు గుడియా మాణిక్యం (పార్థివ దేహం) పాడేను మోసి పొలిమేర వరకు వెళ్లి తన సేవా నిరతి నిడారంబరత చాటుకున్నారు. ప్రతి వైకాపా కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అన్ని విధాల అండగా ఉంటుందని. ఎటువంటి సమస్య ఉన్న అధైర్య పడవద్దు అంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ మండి బాబురావు, స్థానిక గ్రామ పంచాయతీ ఎంపీటీసీ తమర్బ. గణపతి, మండల సర్పంచుల పోరం అధ్యక్షులు వెంగడ. రమేష్ ఏనుగు రాయి గ్రామపంచాయతీ సర్పంచ్. శిరగం. నర్సింగరావు, జోలపుట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ దొర.నీలకంఠం, అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్. అరబీరు. జగబందు, వనబసింగి పంచాయతీ మాజీ సర్పంచ్ కరింగ్య జయదేవ్, కించాయి పుట్టు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కిముడు గాసిరామ్ మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు మృతి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**



తాళ్లపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్న యాదల సత్యవతి అనారోగ్యంతో రాజమండ్రి ఓ ప్రవేటు ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు. ఉపాధ్యాయురాలు సత్యవతి భర్త సన్యాసిరావు కూడా ఉపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్నారు. సత్యవతి ఉపాధ్యాయురాలు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## పార్టీని నమ్ముకున్న వారికి పదవులు

**- టిడిపి అరకు ఇన్చార్జి,ఏపీఎస్ఆర్టీసీ జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర**

**- ఘనంగా అరకువేలీ ఏయంసి ప్రమాణ స్వీకారోత్సవం**

**అరకు రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. శుక్రవారం స్థానిక కళ్యాణ మండపంలో అరకువేలి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ దొన్నుదొర ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మి, వైస్ చైర్మన్ జ్ఞాన్ ప్రకాష్‌తోపాటు 12 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. దానికి నూతన ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మి యే సాక్షియమని అన్నారు. పార్టీ మహిళా నాయకులుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న బొరి బొరి లక్ష్మి కి అరకువేలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి,విద్యా శాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి చైర్మన్ తన ధన్యవాదాలు తెలిపారు. పదవిలో ఉన్న ప్రతి ఒక్కరూ కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఏఎంసీ చైర్మన్ బొరు బొరి లక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్‌లతో పాటు ఏఎంసీ డైరెక్టర్లు కొర్ర వాసుదేవ్, నక్క నీలమ్మ, అరుణ కుమారి, సోనాయి గంగ, కొరిబిల్లి సూర్య కళా, దొండపర్తి పుష్పనందం, మెరుగు ప్రసాద్, కునుబిల్లి వరలక్ష్మి, బలిజ కోటేశ్వరరావు, జన్ని చిన్న తల్లి, ఏడే చిట్టిబాబు, పురుషకారి భాస్కర రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిసిసి మాజీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, సీనియర్ నాయకులు మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బూర్జ లక్ష్మి, అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ఎపిటిఎఫ్ ధర్నా

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రెండవ రోజు నిరసన కార్యక్రమంలో బాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నిరసన తెలియ జేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న 4 డీఏ లను ప్రకటించాలని,12 వ పీ అర్ సి కమీషన్ ఏర్పాటు చేసి ఐఅర్ ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మెమో 57 అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయులకు అనవసరమైన వివిధ రకాల యాప్స్ తొలగించాలని, సెల్ఫ్ అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా4అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు, ఉపాధ్యక్షులు ఏ.శ్యాంసుందర్, మండల అధ్యక్షులు కె. పోతురాజు, సీనియర్ నాయకులు ఎం. కైలాసం, ఎల్. వి. దొర, బి. సోంబాబు, శీ. రామ్మూర్తి, పీ. బాబూరావు, ఎం. కొండబాబు, జి. కన్నారావు, జే. మనోజ్, కే. రాంబాబు, కే.వెంకటేశ్వర్లు, కే.బొంజుబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరకు లోయలో నేటివ్ అరకు కాఫీ ప్రారంభం

**- పర్యాటక కేంద్రాల్లో నేటివ్ అరకు కాఫీ: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**అరకు రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లాలోని ప్రతి పర్యాటక కేంద్రంలో నేటివ్ అరకు కాపీని షాపులను ఏర్పాటు చేస్తున్నట్లు అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం గిరిజన సంస్కృతి మ్యూజియం లో సెర్ఫ్ భాగస్వామ్యం తో ఏర్పాటుచేసిన నేటివ్ అరకు కాఫీ షాపును ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం లతో కలిసి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వంద నేటివ్ అరకు కాఫీ షాపులను ఏర్పాటు చేయాలని నేటి కాఫీ యాజమాన్యానికి ఆదేశించారని, ముఖ్యమంత్రి కోరిక మేరకు మొట్టమొదటి అరకు నేటివ్ కాఫీ అరకు మ్యూజియంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్లూరి జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాల్లో కూడా వీటిని విస్తరించడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి కలగడమే కాకుండా అరకు కాఫీ రుచిని ఈ ప్రాంతంలో వచ్చే పర్యాటకులు ఆస్వాదిస్తారని ఆయన అన్నారు. ఇది మిగతా కాఫీలా మాదిరిగా కాకుండా మంచి రుచికరమైన ప్రీమియం కాఫీ అన్నారు. అంతకుముంద కలెక్టర్ దినేష్ కుమార్, ఎమ్మెల్యే మత్స్యలింగం, ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర అరకు నేటివ్ కాఫీని తాగి అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అరకు నేటి కాఫీ సీఈఓ రామ్ కుమార్, అరకులో ఎంపీడీవో లవ రాజు, తాసిల్దారు, ఆర్ఐ, పెద్దలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేది దాసు బాబు మ్యూజియం మేనేజర్లు మురళి, గణపతి పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి టీకాలు అందించేలా చర్యలు

**- అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.ఎన్ ప్రతాప్**

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పరిధి ప్రపంచ టీకాల కార్యక్రమానికి సంబంధించిన పోర్టల్ ఆన్‌లైన్ టీకాల నవీకరణ కార్యక్రమాన్ని అధికారికంగా పాడేరు ఐ.టి.డి.ఎ కార్యాలయంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.ఎన్ ప్రతాప్ మరియు జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి డా. నీలవేణి ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించామని జిల్లా వ్యాధి నిరోధక అధికారిణి డా. కే కమల కుమారి పేర్కొన్నారు. పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.ఎన్ ప్రతాప్ మాట్లాడుతూ ఈ కార్యాక్రమం ద్వార గర్భిణీలు, శిశువులు మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడాన్ని లక్ష్యంగా యూ - విన్ కార్యక్రమం ద్వారా ఆన్‌లైన్ టీకాల నవీకరణ జరుగును. సమాజంలోని ప్రతి కుటుంబానికి సరైన సమయంలో టీకాలు అందించేలా, టీకాల సమాచారాన్ని డిజిటల్ రూపంలో అందుబాటులోకి తేవడానికి ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. కార్యక్రమంలో పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.ఎన్ ప్రతాప్, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి డా. నీలవేణి, జిల్లా వ్యాధి నిరోధక అధికారిణి డా. కే కమల కుమారి, జిల్లాకోఆర్డినేటర్ ప్రసన్న దత్త, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో సంచార వైద్యసేవలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**



వాతంగి పంచాయితీ ఒకుర్తి, బట్టా వారివీధి గ్రామాల్లో శుక్రవారం సం చార వైద్య శిభిరాలను నిర్వహించారు. 41 మందికి వై ద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను చేసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్. వి రమణ, ఎ ఎన్ యం. లు కుమారి, లీలావతి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## గుడియా మాణిక్యం భౌతిక కాయానికి నివాళులు అర్పించిన అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం

**ముంచంగి పుట్టు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పెదాగుడ పంచాయితీ, గూడ మల్లిపుట్టు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త గుడియా. మాణిక్యం అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పార్టీ శ్రేణులతో కలిసి గ్రామానికి చేరుకొని మాణిక్యం భౌతిక కాయాం పై పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాణిక్యం మరణం వైసీపీ పార్టీకి తీరనిలోటని అన్నారు. అనంతరం ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి అధైర్య పడవద్దని ఎటువంటి సమస్య ఉన్న ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని. అన్ని విధాల ఆదుకునేందుకు పార్టీతో పాటు తాను కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బాధ్యత కుటుంబానికి భరోసా ఇస్తూ ధైర్యాన్ని నింపారు. ప్రస్తుత అవసరాల నిమిత్తం పార్టీ తరఫున తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైసిపి జె సి ఎస్ కోఆర్డినేటర్ అరబీర. జగబంధు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జె వి వి ఎన్ మూర్తి, అల్లూరి జిల్లాదివ్యంగుల అధ్యక్షులు కె.జయదేవ్, వైస్సార్ కాంగ్రెస్ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులుపాంగి పద్మారావు, ప్రధానకార్యదర్శి ఎం. రాంప్రసాద్, జి.ప్రసాద్ రావు, జి. సన్యాసిరావు, కార్యదర్శి సిహెచ్. పాపారావు ఎం.అప్పారావు, ఎస్.తిరుపతి, స్థానిక సర్పంచ్ ఎం. బాబురావు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులతో కమ్యూనిటీ హాల్ మరమతులు

**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



గూడెం కొత్త విది మండలం, గూడెం పంచాయతీ కి ఎట్టకేలకు కమ్యూనిటీ హాల్ రిపేర్ వర్క్ మరియు సిసి రోడ్డు నిర్మాణం పనులు జరగనున్నాయి. నిరుపయోగంగా ఉన్న కమ్యూనిటీ హాల్ ఇప్పటికైనా మరమ్మత్తులకు నోచుకుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇమాన్యుయల్, ఎస్సై సురేష్, కో ఆప్షన్ మెంబర్ షేక్ దావీద్, వైసిపి మండల ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, యూత్ అధ్యక్షులు కొర్ర బాబి, బిసి మైనారిటీ ప్రధాన కార్యదర్శి మజీద్, ఉప సర్పంచ్ రాంబాబు మరియు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని సన్మానించిన టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు

**గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

గూడెం కొత్త వీధి మండలం, నూతన మండల పరిషత్ అధికారి ని సన్మానించిన టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు. మండల అభివృద్ధికి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎల్లప్పుడు తోడుగా ఉంటారని , తమ వంతు కృషి చేస్తామని టిఎన్ఎస్ఎఫ్ నేతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి మొక్కల కళ్యాణి, జీకే వీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలు మహేష్, టిఎన్ఎస్ఎఫ్ టిడిపి నాయకులు మండలం బాలయ్య ,తెలుగు మహిళ అధ్యక్షురాలు జుర్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణంపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకూ అందోళన ఆగదు

*- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు*

*- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భారీగా జన సమూహం రాత్రులు కూడా కొనసాగిన ఆందోళన*

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

జె. అన్నవరం నుండి ఏలేశ్వరం వరకూ ప్రధాన రహదారి గోతులుతో ఏళ్ళ తరబడి సమస్య పరిస్కారం కాకపోవడం పై గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ధర్నా కు పిలుపు నివ్వడంతో భారీగా ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నేతలు, ప్రజలు శుక్రవారం ఏలేశ్వరం మండలం లక్ష్మీపురం ముఖద్వారం ఉదయం తొమ్మిది గంటలకే పాల్గొని నిరసన చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్క లెక్కచేయకుండా ధర్నాను కొనసాగించారు. వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. అక్కడే భోజనాలను చేసి కొనసా గించారు. బారీగా పోలీసులు భద్రతా విధులను నిర్వహించారు. అడ్డతీగల తహసీల్దారు ధర్నా ప్రాంతానికి చేరుకొని రామారావుతో మాట్లాడగా రెండు జిల్లాల కలెక్టర్ లు, ఇరువురు ఎమ్మెల్యేలు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేవరకూ ఆందోళన కొనసాగుతుందని అనడంతో తహసీల్దారు వెళ్లడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, గంపా నాగరాజు, వజ్రపు అప్పారావు, సింగిరెడ్డి అచ్చారావు, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, కుంజం జగన్నాదం, కోండ్ల సూరిబాబు, ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, దాట్ల వెంకటేష్ రాజు, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, తాటితూరి శ్రీనివాస్, బారీగా ఆదివాసీయులు, ప్రజలు పాల్గొన్నారు.





Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/12/2025 11:18 PM Page 1






## ఫుడ్‌బాల్ క్రీడలకు నలుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ఎలమంచిలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 భాగంలో జిల్లా స్థాయిలో జరిగిన ఫుట్ బాల్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి స్థానిక బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు సుశీల తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీల కి 10వ తరగతి చదువుతున్న అక్కిరెడ్డి మోక్షిత, బేమరెశెట్టి రతిక, భవాని, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కోరుకొండ దుర్గా శ్రావణి ఎంపికైనట్లు తెలియజేశారు. ఈనెల 27వ తేదీన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరి ఎంపిక పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి, శిరీషలను సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్‌గా నరేష్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఆర్టి అసోసియేషన్ కన్వీనర్ గా పట్టణానికి క్రీడాకారులు కొఠారు నరేష్ నీమతులయ్యారు. హాకీ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ అడ్ హాక్ కమిటీలో కన్వీనర్ గా నరేష్, సభ్యులుగా జీ వరహాల రెడ్డి, డి మహేష్, ఎస్ రమేష్, ఎల్ రాజా. నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లా కన్వీనర్ గా నియమితులైన నరేష్ మాట్లాడుతూ 20 మంది క్రీడాకారులను జాతీయస్థాయికి పంపినట్లు తెలియజేశారు. ప్రతి ఏటా వివిధ భాగాల్లో పలువురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు సీనియర్ హాకీ క్రీడాకారులు, క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

## పిజి సెట్ అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కారం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ కళాశాలలో ఇన్స్పైర్2025, గోల్డ్ సెట్టింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2025 పీజీ సెట్ అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 38 మంది విద్యార్థులకు ఏకలవ్య చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సత్కారం నగదు భూముల అందజేశారు. ఇన్స్పైర్ 2026 చీఫ్ గెస్ట్ గా హాజరు అవ్వగలిగే విద్యార్థి తల్లిదండ్రులు గర్వించే స్థాయిలో ఉన్నత స్థానాలు సంపాదించేందుకు చేస్తామంటూ విద్యార్థులచే ఏకలవ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జంతుశాస్త్ర విభాగ పతి డాక్టర్ అర్జున అప్పారావు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా 2025 పీజీ సెట్ లో సాధించిన కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ద్రోణాచార్య 2025 అవార్డు పేద స్థితిలో ఉన్నప్పటికీ తమ కుమార్తెను చదివిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఫిజిక్స్‌లో ఏడవ ర్యాంకు సాధించడంలో సహకారం అందించిన ఎస్ కృష్ణవేణి యొక్క తల్లిదండ్రులను ఆదినారాయణ మొబైల్ ట్రస్ట్ అవార్డు 2025 పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేఖా రామారావు, అకాడమిక్ సెల్ అధ్యక్షులు జగ్గారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొక్కిరాపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ గోపీనాథ్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ రాష్ట్రంలోని కొన్ని నామినేటెడ్ పోస్టులను ప్రకటించింది. ఎలమంచిలి కొక్కిరాపల్లి పి ఎసిఎస్ చైర్మన్ గా మోటూరు గోపీనాథ్ ని నియమించింది. పిఎసిఎస్ డైరెక్టర్లు గా ఒమ్మి రాము, అప్పలనాయుడులను నియమించారు. ఈ సందర్భంగా పలువురు చైర్మన్గా ఎన్నికైన గోపి ని జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు , పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు , మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు అభినందించారు.

## నక్కపల్లి ఆసుపత్రికికి డెంటల్ డాక్టర్‌గా "సునీల్ సురేష్ రాజు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి 50 పడకల ఆస్పత్రి డిప్యూటీ డెంటల్ సర్జన్ డాక్టర్ వై.సునీల్ సురేశ్ రాజు నియమితులయ్యారు. కె.కోటపాడు ఆస్పత్రి నుంచి ఆయన బదిలీపై నక్కపల్లి వచ్చారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. నక్కపల్లి ఆస్పత్రికి దంత రోగాలతో వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలందిస్తామని చెప్పారు. ఆయన్ని ఎంపీడీవో సీతారామరాజు, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ తదితరులు అభినందించారు.

## అమ్మవారి దీక్షలు ప్రారంభం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని అనేక గ్రామాల్లో వందల సంఖ్యలో అమ్మవారి భక్తులు దుర్గాభవానీ దీక్షలు చేపట్టారు. అర్ధమండల దీక్షలు చేపట్టే భక్తులంతా గురుభవానీల సమక్షంలో శుక్రవారం మాలాధారణ చేశారు. గత వారం రోజుల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దీక్షలు చేపడుతున్నారు. శుక్రవారం ఉపమాక శివాలయంలో గురుభవానీలు డి రాంబాబు, మైలపల్లి శ్రీను, నానాజీ, అప్పలరాజు తదితరులు దీక్షా పరులకు మాలాధారణ చేశారు. వీరంతా గ్రామాల్లో అమ్మవారి పీఠాలు పెట్టి సామూహికంగా పూజలు, భజనలు చేసి శరన్నవరాత్రి ఉత్సవాలకు విజయవాడ వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటారు.

## విద్యార్థులకు బిగ్ హెల్ప్ సహాయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10విద్యార్థుల్లో ప్రతీ తరగతి నుండి ఎఫ్ ఏ 1 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 10 మంది కి సంబంధించి 50 మంది ప్రతిభావంతులకు (గోల్డెన్ స్టార్స్ )5000 రూపాయల విలువైన జామెట్రీ బాక్సులు బాడ్జి లు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆర్థిక సహాయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, పాఠశాల చైర్మన్ కమిడి బాబూరావు ల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సంస్థ డైరెక్టర్ చాంద్ పాషా కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహన రావు,రత్నకళ ,మారమ్మ,లక్ష్మీనాయుడు, రాజ్యలక్ష్మి,విజయ్,గంగాధర్ లు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో పరారీ నిందితుడు అరెస్ట్

**గొలుగొండ ఆగస్టు 12 ప్రభాతవార్త**



గతంలో గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడిని అదుపుగా తీసుకొని అరెస్టు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. 2023లో గంజాయి కేసులో మొరబోయిన వెంకట దినేష్ సాత్విక్ నిందితుడిని కృష్ణాదేవిపేట శివారులో పట్టుకున్నామని అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నిందితుడు ప్రస్తుతం బెంగళూరులో నివాసం ఉంటున్నాడు అన్నారు. ఏజేఎఫ్ సీఎం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని ఎస్ఐ వివరాల్లో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సామాన్యులకు చేరాలి

- *దిశ కమిటీ సమావేశంలో శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ సి.ఎమ్.రమేష్*
- *పాల్గొన్న స్పీకర్ అయ్యన్న, జిల్లాలో ఎమ్మెల్యేలు*

**అనకాపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**




కేంద్ర ప్రభుత్వం అములు చేస్తున్న అభివృద్ధ, సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందేలా చూడవలసిన భాధ్యత జిల్లా అధికారి యంత్రాంగం పై ఉందని దిశ కమిటి చైర్మెన్ మరియు అనకాపల్లి లోకసభ్ సభ్యులు సి.యం. రమేష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) మాసంతపు సమీక్షా సమావేశము అనకాపల్లి ఎంపీ సి.ఎమ్. రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి, వి మాడుగుల శాసన సభ్యులు, కొణతల రామకృష్ణ, సుందరపు విజయ కుమార్, పంచకర్ల రమేష్ బాబు,బండారు సత్యన్నారాయణ మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జిల్లాలో పంపిణీ చేస్తున్న యూరియా పై మరియు శాఖల వారిగి జిల్లాలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి కమిటీ సభ్యులకు వివరించారు ఈ సందర్భంగా దిశా కమిటి చైర్ మెన్ సి.యం.రమేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన పి.యం.విశ్వకర్మ, పి.యం.ఇ.జి.పి. మిషన్ వాత్సల్యా అయష్ మాన్ భారత్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాడుగుల హల్వను తయారిదారులకు డి.ఆర్.డి.ఎ ద్వారా అవసరమైన రుణములు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. అనకాపల్లి జిల్లాలో అన్ని ప్రాంతాలలో బి.యస్.యన్. సిగ్నల్ వచ్చేట్లుగా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. మూడు నెలలలో 27 శాఖల అద్వర్యంలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి వాటి అభివృద్ధి మరియు చేపట్టాల్సి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సమావేశ అనంతరం దిశ కమిటీలో చర్చించిన అంశాలపై మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ఈ సమావేశములో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని మండలాలలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. 108 అంబులెన్సులు త్వరగా రిపేరు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొనిరావాలని కోరారు. యూరియా అమ్మకంపై, పంపిణీలో బ్లాక్ మార్కెట్ల లో అమ్మకుండా అరికట్టాలన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామ క్రిష్ణ మాట్లాడుతూ గోకులం పశువుల షెడ్డు నిర్మాణం నిధులు విడుదల చెయ్యాలని కోరారు . వి.మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు యం.జి. యన్.ఆర్. యి.జి.యస్.లో రిపేరు చేస్తున్నారని ఇకనూ చాలా ట్యాంకు రిపేర్లు చేయాలన్నారు. పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సబ్సిడీ నిధులు చాలామందికి ఖాతాలో జమ కావట్లేదన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అమలు అవుతున్న ప్రతీ పథకము వివరములు ముందస్తుగా శాసన సభ్యులకు తప్పని సరిగా తెలియజేయాలని ప్రోటోకాల్ తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పి.నారాయణమూర్తి, జిల్లా అదనపు ఎస్పీ ఎం. దేవా ప్రసాద్, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు, షేక్ అయిషా, వి వి రమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీపీలు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల్లో చేదించిన చోరీ.!

- **కేసులో నిందితుడు అరెస్ట్.. ఆభరణాలు స్వాధీనం సిఐ,ఎస్ఐలకు అభినందనలు..**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో ఈ నెల 8వ తేదీన ఒక ఇంటిలో జరిగిన దొంగతనం కేసు మిస్టరీని మూడు రోజుల్లోనే పోలీసులు చేధించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు చోరీ కేసు చేదించిన విషయంపై సీఐ కె. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు, ట్రైనింగ్ ఎస్సై సాహిబా అంజుమ్ లతోపాటు సిబ్బందిని ముందుగా అభినందించారు. అనంతరం శుక్రవారం స్థానిక విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 8న వేంపాడుకు చెందిన కొత్త నాగేశ్వరరావు ఇంట్లో ఆ రోజు మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టి, పడకగదిలో ఉన్న ట్రంకు పెట్టి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు పట్టుకుపోయినట్టు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన అనంతరం సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు, ట్రైనింగ్ ఎస్సై సాహిబా అంజుమ్ లు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. మండలంలోని డీఎల్ పురం గ్రామానికి చెందిన గింజల అప్పారావు (గోపి) అనే నిందితుడిని పట్టుకుని అతని నుంచి మొత్తం 53.73 గ్రాములు విలువ చేసే పలు బంగారు ఆభరణాలు, రూ 72వేలు నగదు స్వాధీనపర్చుకుని అరెస్ట్ చేశామని డీఎస్పీ చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని చెప్పారు. దొంగతనం కేసు పురోగతిని మూడు రోజుల్లో చేధించిన సీఐ, ఎస్ఐ, శిక్షణలో ఉన్న ఎస్సై సాహిబా అంజుమ్, సిబ్బందిని వేంపాడు గ్రామానికి చెందిన పెద్దలు అయినంపూడి బంగార్రాజు (మణి రాజు) అప్పలరాజు, సురేష్ రాజు, కల్లేపల్లి చిన్నప్పలరాజు( బాబ్జి రాజు) కల్లేపల్లి వెంకటపతి రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమిడి శివరామకృష్ణంరాజు ఎంపీటీసీ మధు, పల్లా రాంబాబు లతోపాటు బాధితులు అభినందించారు.

## రాయితీపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి: ఎంపి సిఎం రమేష్

**అనకాపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన లాంటి పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా విద్యుత్ కమిటీ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రాయితీపై సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని, ఇంటి కప్పుపై కనీసం 10 చ.మీటర్లు లేదా 100 చ.అడుగుల స్థలం లో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంవత్సరాల తరబడి దాని నుంచి లబ్ది పొందవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఫీడర్ల సంఖ్య మరింత పెంచాలని, తద్వారా ఓవర్ లోడ్ సమస్యలు తగ్గించేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. పునరుద్ధరించబడు పంపిణీ రంగ పథకం (ఆర్‌డీఎస్ ఎస్) కింద వ్యవసాయ, వ్యవసాయేతర ఫీడర్ల విభజన, ఓవర్ లోడు ఫీడర్ల విభజన, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తదితర అంశాలపై విద్యుత్‌శాఖాధికారులతో సమీక్షించారు. వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలన్నారు. ఆర్‌డీఎస్ఎస్ కింద రూ.111.83 కోట్ల వ్యయంతో వ్యవసాయ ఫీడర్ల నుంచి వ్యవసాయేతర సర్వీసులను వేరుచేసే ఫీడర్ల విభజన కార్యక్రమాల పనులను డిసెంబరులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. హెచ్‌టీ, ఎల్‌టీ, వ్యవసాయ సర్వీసులు, అధిక సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు, ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాల డిమాండ్ మేరకు విద్యుత్ ప్రణాళికలు చేయాలని సూచించారు. సమావేశంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ఈ జి. ప్రసాద్, ఈఈలు , డీఈ, ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా**

**అగనంపూడి ప్రభాతవార్త**



వార్డు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఐదు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులతో 85 వార్డులో పెద్ది నాయుడుపాలెం, దాన బోయిన పాలెం, బీసీ కాలనీ, పినమడక, దొంకాడ, ఫార్మాసిటీ కాలనీలో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, ప్రహరీ గోడలను స్థానిక కార్పొరేటర్ ఇ ల్లపు వరలక్ష్మి ప్రసాద్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అగనంపూడి సుందరంగా తీర్చి,పార్కులో అభివృద్ధికి నా వంతు సహకారాలు అందిస్తానని అన్నారు. వార్డు కార్పొరేటర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఇన్ని నిధులు తెచ్చుకోగలిగామని అన్నారు. మరొక నెలలో మరో రెండు కోట్ల రూపాయల వరకు అభివృద్ధి పనులకు టెండర్లకు వెళ్ళాయని అవి కూడా త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డు ప్రజల తరఫున అభినందనలు తెలిపారు. టిడిపి, జనసేన అధ్యక్షులు. కర్రీ దశంద్ర, సోమశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మనకి ఇన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీను, మాజీ కార్పొరేటర్ దుల్ల లక్ష్మి రామానాయుడు. వార్డు ఇంచార్జ్ ఇ ల్లపు ప్రసాదు, జిల్లాటీ న్ టీయూసీ ప్రధాన కార్యదర్శి కోర్రాయి నాగార్జునరావు. హాస్పిటల్ డైరెక్టర్ దాసరి త్రినాధ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ బల్లి రెడ్డి సత్యనారాయణ. అధికారి ప్రతినిధి కసిపల్లి శ్రీను, జిల్లా ఎదురుగౌరనాయుడు అగనంపూడి హాస్పిటల్ మాజీ చైర్మన్ కో రాయి జగదీష్, వార్డు యూత్ ప్రెసిడెంట్ బండారు చందు టిడిపి నాయకులు, తలారి శ్రీనివాసరావు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 15 నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**నర్సీపట్నం,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు నర్సీపట్నంలో మండలంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పశువైద్యాధికారి డాక్టర్ పి. నరేష్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఈ కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను జెడ్పీటీసీ సుకల రమణమ్మ, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మండల టీడీపీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు ఆవిష్కరించారు. అనంతరం వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాదిలోగా అచ్యుతాపురం రోడ్ పూర్తి ఎమ్మెల్యే సుందరపు

**అనకాపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



ఏడాదిలోగా అనకాపల్లి టూ అచ్యుతాపురం రోడ్ విస్తరణ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన నాగులపల్లి సచివాలయం వద్ద కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోడ్ లో ఉన్న సుమారు 20 గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ రోడ్ విస్తరణ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నానని, శరవేగంగా నిర్మాణం చేపడతామని అన్నారు. టీడీఆర్ బాండ్ల పై కొన్ని పార్టీలు అపోహలు సృష్టించి అభివృద్ధి కి అడ్డుతగులుతున్నాయని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ దివాళా తీయించారని, ప్రభుత్వం వద్ద సొమ్ములు లేకనే ఆలస్యం జరుగుతుందని, చాలామంది నిర్వాసితులు పరిస్థితి అర్థం చేసుకొని టీడీఆర్ బాండ్లు తీసుకుని అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామి చిన్న చిన్న అమ్మలు, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, యల్లపు వెంకట భాస్కర్, భీమరశెట్టి శ్రీనివాసరావు, దొక్కా నాగభూషణం, టెక్కలి పరశురాం, మండల అధికారులు పాల్గొన్నారు.

## నెల రోజులైనా బ్రిడ్జి కోసం పట్టించుకోకపోవడం దారుణం

- **మండిపడ్డ మాజీ మంత్రి అమర్నాథ్**

**చోడవరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రధాన రహదారిగా ఉన్న బి ఎన్ రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని, ఈ రోడ్డులో విజయరామరాజుపేట వద్ద డైవర్షన్ బ్రిడ్జి కూలి పోయి నెల రోజులైనా పట్టించుకోకపోవడం దారుణమని మాజీ మంత్రి చోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పేట వద్ద కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో ప్రధానమైన బి ఎన్ రోడ్డు నిర్మాణానికి 110 కోట్లు మంజూరు చేస్తే కాంట్రాక్టర్ అయినా ఇప్పటి తెలుగుదేశం ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూలంగా రోడ్డు నిర్మాణ పనులు నిలుపు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్రాంతిలోగా రహదారులన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. మరి సంక్రాంతి పోయి దసరా వస్తున్న కనీసం గొయ్యిలు పూడ్చడంలేదని విమర్శించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అనకాపల్లి నర్సీపట్నం పాడేరు మాడుగుల వంటి ప్రధాన ప్రాంతాలకు ఈ రహదారి మీదిగా రాకపోకలు సాగిస్తుంటారని అలాంటి పరిస్థితుల్లో అంతటి ప్రాధాన్యత గల ఈ రోడ్డు గురించి పట్టించుకోకపోవడం ప్రజా నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. చివరకు వర్షాలు మూలంగా పేట బ్రిడ్జి కూలిపోతే నెల రోజులైనా పట్టించుకోలేదని కనీసం ప్రజలు ఏ విధంగా తిరుగుతున్నారు అనేది కూడా ఆలోచించడం లేదని విమర్శించారు. అప్పట్లో ప్రధానమంత్రి కోల్పోతే తమ ప్రభుత్వంలో తాను మంత్రిగా ధర్మసరి స్థానిక ఎమ్మెల్యేగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ బ్రిడ్జి నిర్మించమని కానీ ఈ ప్రభుత్వం అసలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. అప్పట్లో పేట బ్రిడ్జి నిర్మాణానికి ఆరుకోట్లతోనూ, వడ్డాది బ్రిడ్జి నిర్మాణానికి 25 కోట్లతోనూ ప్రతిపాదన చేసామని ఈలోగా ఎన్నికలు రావడంతో పనులు ప్రారంభం కాలేదు అన్నారు. మరి ప్రజలకు ఏదో చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రజలు ఆందోళన చేస్తే అదిగో ఇదిగో అంటూ పది రోజుల క్రితం భూమి పూజ చేశారని మరి పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలు ఇబ్బందులను గుర్తించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**అగనంపూడి ప్రభాతవార్త**




రైల్వే ప్రయాణం చేసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పాల్గొనవద్దని దువ్వాడ విజ్ఞాన కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ బుడుమూరు వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు రైలుపై రాళ్ల దువ్వడం, నడుస్తున్న రైలు నుంచి దిగడం, మెట్లపై ప్రయాణించడం, పరిచయం లేని వ్యక్తులు పానీయాలు ఆహార పదాలు ఇస్తే తీసుకోకపోవడం వంటి సూచనలు చేశారు. సంఘటనలు జరిగితే రైల్వే నెంబరు 139 కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ప్రిన్సిపల్ సుధాకర్, అది సంఖ్యల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సు జయప్రదం చేయండి

**చోడవరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



గుంటూరులో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య పిలుపునిచ్చింది. శుక్రవారం చోడవరం ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్ వద్ద వారు పోస్టల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. బాబ్జి మాట్లాడుతూ...విద్య, వైద్య రంగం ప్రైవేటీకరణ ఆపాలి... కాషాయీకరణ అడ్డుకుందాంభి అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి రాకముందు నారా లోకేశ్... విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మంత్రి అయిన తర్వాత విద్యార్థుల్ని పూర్తిగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు రూ.600 కోట్లలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు నాగదుర్గ, రాజు, నాయుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ తో "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఖరీఫ్ సీజన్లో భాగంగా ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సమావేశంలో పాల్గొనేందుకు కాకినాడకు వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ లను ఆ శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్ శుక్రవారం కలిశారు. ఏవన్ టెక్నాలజీతో ప్రభుత్వం రైతులకు ధాన్యం సేకరణలో మరింత సులభతరం చేస్తే ఎందుకు తీసుకోవలసిన చర్యలు పైన నిర్వహించిన సమావేశంలో బోడపాటి పాల్గొన్నారు. వారితో పాటు ఎండి మనజీర్ జిలాని ఉన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/13/2025 12:03 AM Page 1



## సమస్యలు పరిష్కారానికి ఏపీటీఎఫ్ నిరసన

**చోడవరం,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం నుంచి వారం రోజులు పాటు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం చోడవరంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టి ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా ఉపాధ్యాయులకు చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల హక్కులు కాలరాయడం, ఆర్థిక ప్రయోజనాలు కోత వేయడం తప్ప ఏమి కనిపించ లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు నిరసన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న 4 వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో నెంబరు 57ను అమలు చేయాలని, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఈ హెచ్ ఎస్ పరిమితినే 25 లక్షలకు పెంచాలని, యాప్లను, అసెస్మెంట్ బుక్లెట్ విధానాలను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు ఎం మహాలక్ష్మి నాయుడు చోడవరం మండల శాఖ అధ్యక్షులు ఆర్ చిరంజీవి ప్రధాన కార్యదర్శి కే మల్లేశ్వరరావు గౌరవ అధ్యక్షులు గొల్లు శ్రీనివాసరావు టీచర్స్ కోపరేటివ్ కార్యదర్శి ఆర్ వి ఎస్ సత్యనారాయణ జిల్లా కౌన్సిలర్స్ కసిరెడ్డి శ్రీనివాసు దోకల సింహాచలం నాయుడు వంటాకు గోవిందరావు బి.వి కె కిషోర్ కే వీరభద్రరావు ఎం శ్రీనివాసు ఆర్ ఈశ్వరరావు కందేలా వెంకట్రావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరు మార్చుకోవాలి: ఎంపీపీ గజ్జలపు మణికుమారి

**గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త**




ప్రజాప్రతినిధులకు అధికారులు సముచిత స్థానం కల్పించడం లేదని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులు తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఎంపీటీసీలు సర్పంచులను ఆహ్వానించకుండా ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారని ఆమె అన్నారు. తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో ప్రస్తుతం యూరియా పై వ్యవసాయ శాఖ అందించిన వివరాలపై సంతృప్తి చెందని వైసీపీ సర్పంచులు క్లస్టర్ విధానం ఏర్పాటు చేసినట్లు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో అన్ని సచివాలయాల్లో గత ప్రభుత్వం రైతులకు యూరియా అందుబాటులో ఉండేదన్నారు. కొరతతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇకపై అధికారులు రైతులకు సరైన సమాచారం అందించా లని పుత్తడి గైరం పేట సర్పంచ్ రమణ డిమాండ్ చేశారు. జాతీయ జెండా ఆవిష్కరణలో సిహెచ్ నాగవరంలో సర్పంచ్ ఫిర్యాదు పై తలెత్తిన సమస్యపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సర్పంచ్ రఘురామచంద్రరావు ఎంఈఓ ను నిలదీశారు. కంతవరం పంచాయతీలో విఆర్పి మార్పుపై ఈ ఏడాది మొత్తం ఎవరూ పనిలోకి వెళ్ళలేదని సర్పంచ్ ఆమోదం లేకుండా ఎలా మారుస్తారని ఏపీ సూర్యమణి సర్పంచ్ రాజేశ్వరి ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న సర్పంచులు, ఎంపీ టీసీలు, మండల అధికారులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. అధికారపక్షం ఎంపీటీసీలు, సర్పంచులు పూర్తిగా హాజరు కాలేదు. కార్యక్రమంలో ఎంపీడీవో డి బాబురావు, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, వైద్యాధికారి శ్యాం కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాహుల్, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ,ఏ ఏ ఓ వసంత, ఐసిడిఎస్ పిఒ శ్రీగౌరి, తోపాటు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన యువకుడు శవమై కనిపించాడు

**నర్సీపట్నం,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**



కనిపించకుండా పోయిన యువకుడు శవమై కనిపించిన సంఘటన నర్సీపట్నంలో జరిగింది. నర్సీపట్నం కాపువీధికి చెందిన రామిశెట్టి భాస్కర్(34) అనే యువకుడు గత సోమవారం నుంచి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే గురువారం రాత్రి జోగినాధునిపాలెం కల్వర్టు వద్ద శవమై కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆ మృతదేహం భాస్కర్‌దిగా నిర్ధారించారు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇటీవల ఉండగా సోమవారం ఇంటి వద్ద ఉన్న భాస్కర్‌ను అతని స్నేహితులు ముగ్గురు ఇంటికి వచ్చి తీసుకువెళ్లారు అయితే భాస్కర్ మరణంపై అనుమానాలు ఉ న్నాయని కుటుంబీకులు అంటున్నారు. భాస్కర్ మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతుని తల్లి లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమతి వద్ద గుమ్మిగూడెన మృతుడి భాస్కర్ స్నేహితులు, బంధువులతో నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ గోవిందరావు మాట్లాడారు. జరిగిన సంఘటనపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

## వరహాలదొర స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**నర్సీపట్నం,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**



స్వర్గీయ వరహాలదొర స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని నర్సీపట్నం మున్సిపాలిటీ 1, 2 వార్డుల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ లాలం మురళీ అన్నారు. 2వ వార్డులో ఏర్పాటు చేసిన స్వర్గీయ చింతకాయల వరహాలదొర విగ్రహాన్ని శుక్రవారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ 52వ వర్ధంతిని పురస్కరించుకుని 1, 2 వార్డులు అనుసంధానంగా వరహాలదొర విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ఆనందదాయకమని తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన వరహాలదొర స్ఫూర్తి నేటి యువతలో నిత్యం నిలిచి, ఆయన అడుగు జాడల్లో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. వారి తరంలో జన్మించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విజయ్, రాజేష్ ప్రజలకు సేవ చేస్తూ మరింత ముందుకు పోవాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ కుటుంబ సభ్యులు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణాపల్లి రిజర్వాయర్ చైర్మన్ రుత్తల రాజేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, పైల గోవింద, బిసి కాలనీ పినిశెట్టి సీనియర్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన నర్సీపట్నం గురుకుల పాఠశాల విద్యార్థినులు

**నర్సీపట్నం,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి అండర్19 స్కూల్ గేమ్స్ అనకాపల్లి జిల్లా నర్సీ పట్నానికి చెందిన ముగ్గురు విద్యార్థినులు సత్తాచాటారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుతున్న కె. లలిత్య(6669 కేజీలు), ఎస్.మనీషా (4245 కేజీలు), ఆర్.చాందిని(5457 కేజీలు) బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించారు. వీరు స్కూల్ గేమ్స్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరి, పీడీ సాయి తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత: ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్యుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. పీఎం శ్రీ పథకం ద్వారా సుమారు 18.50 లక్షల రూపాయల వ్యయంతో ఈ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యపై ప్రత్యేక దృష్టి సారించారని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాల దీటుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### ఎగ్ కార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ..



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం రామన్నపాలెం మార్కెట్ వద్ద ఎగ్ కార్ట్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ సర్పంచ్, జనసేన,టిడిపి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 19 మందికి చికెన్ గున్యా.. కింద్రలో జాయింట్ డైరెక్టర్ బృందం సర్వే

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**




రాజవొమ్మంగి మండలంలో కింద్ర, లాగరాయి, లబ్బర్తి గ్రామాల్లో కాళ్ళ వాపు, జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పై కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల వైద్య బృందం కింద్ర గ్రామంలో 21 మంది నుండి రక్తసేక రణచేసి పరీక్షలకు తీసుకొని వెళ్లారు. వారిలో 19 మందికి చికెన్ గున్యా ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని రంపచోడవరం అడిషినల్ డి. యం. అండ్ హెచ్ ఓ డా. డేవిడ్ తెలిపారు. శుక్రవారం విజయవాడ నుండి జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర ట్రై బల్ నోడల్ ఆఫీసర్, ముగ్గురు సూపర్ వైజర్లు వచ్చి కింద్ర లో ఇంటింటా సర్వే చేశారని, ఐదుగురు నుండి రక్తపూత సేకరణ చేశారని డా. డేవిడ్ తెలిపారు. శనివారం కూడా మిగతా సర్వే చేసి దోమతెరలను పంచుతారని డా. డేవిడ్ వెల్లడించారు.

## సర్పంచ్ కొర్రా త్రినాధ్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం పంచాయతీ కేంద్రంలో ఆదికర్మ యోగి గ్రామసభ

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ, కేంద్రంలో ఆది కర్మ యోగి గ్రామ సభ సర్పంచ్ కొర్రా త్రినాధ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా. త్రినాధ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం ప్రకారం లక్ష్మీపురం గ్రామం గుర్తించడం జరిగింది, ఇందులో మౌలిక వసతులు అయిన రోడ్డు,బ్రిడ్జి, సీసీ రోడ్డు,డ్రైనేజీ,పక్క ఇల్లులు, బూత్ రూమ్లు,వారపు సంతలో సంత సెడ్లు,సోలార్ లైట్లు,కరెంటు ట్రాన్స్ ఫర్,వ్యవసాయ వాణిజ్య పంటలు,కాఫీ మిరియాల కోసం నిదనిచ్చే మొక్కలు ఇవ్వాలని ప్రజలు కోరారు. సెక్రటరీ గలీత్ మాట్లాడుతూ గుర్తించిన సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వనికి నివేదిక రూపొందించి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఎంపీటీసీ వి.సాధు రాం,ఉప సర్పంచ్ ఎ.సత్యం, పిసా సభ్యులు వి.నీలకంఠం, సచివాలయ సిబ్బంది రాజు పడాల్,సాయి, మాధవి, సుమలత, భానులతో పాటుగా గ్రామస్థులు పాల్గొన్నారు,

## కాఫీ బెర్రీ బోరర్ పురుగు నిర్మూలన వేగవంతం చేయాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూ**

**అరకు రూరల్, సెప్టెంబర్ 12: ప్రభాతవార్త**



అరకులోయ లో కాఫీ బెర్రీ బోరర్ పురుగు నిర్మూలన వేగవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అరకు లోయ మండలంలో కాఫీ బెర్రీ బోరర్ గురైన తోటలు పరిశీలించారు. కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని, కాఫీ బెర్రీ బోరర్ సోకిన ప్రాంతం నుండి ఎంత వరకు ఇన్ఫెక్షన్ ఏరియా గుర్తించి జోన్ ల వారిగా రెడ్, ఎల్లో, బ్లూ ఫ్లాగ్స్ ఏర్పాటు చేసి జోన్ ల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పకన కూడి గ్రామంలో కాఫీ పంటలకు కాఫీ బెర్రీ బోరర్ నిర్మూలన కోసం చేపడుతున్న స్ప్రేయింగ్, పురుగు పట్టిన బీన్స్ వేరు చేయడం అంశాలపై సంబంధిత అధికారులతో కాఫీ రైతులతో చర్చించడం జరిగింది. ప్రతిరోజు తొందరగా పురుగు పట్టిన కాఫీ బీన్స్ ని వేరు చేయడం, డ్వామా సిబ్బంది, కాఫీ బోర్డు సిబ్బంది, హార్టికల్చర్ సిబ్బంది, అందరూ తగిన విధంగా అన్ని సామాగ్రి చేకూర్చి కాఫీ బెర్రీ బోరర్ పురుగు నిర్మూలన చేయడానికి తగు చర్యలు చేపట్టాలని, కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే భద్రతా చర్యలు చేపట్టి తొలగించాలని, స్ప్రేయింగ్ చేయాలని పైన తెలిపిన అన్ని విషయాలని తగు జాగ్రత్తలు వహిస్తూ అందరు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హార్టికల్చర్ సహాయ సంచాలకులు రాజశేఖర్, కాఫీ బోర్డు అధికారి బొంజుబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ లోకేశ్వరరావు ఉన్నారు.

## కీటకం సోకిన కాఫీ తోటలకు నివారణ చర్యలు చేపట్టాలి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సూర్యనారాయణ డిమాండ్**

**అరకులోయ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ మండలం చినలబుడు పంచాయితీ పకనకుడి గ్రామంలో బెర్రీ బోరార్ కీటకం సోకిన కాఫీ తోటలను శుక్రవారం రైతు సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం కాఫీ రైతు సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం ప్రతినిధి బృదం కాఫీ రైతులతో కలిసి కాఫీ తోటలను పరిశీలించారు. బెర్రీ బోరార్ కీటకం సోకి రైతులు ఏ విధంగా నష్టపోతున్నారో, ప్రభుత్వం నివారణ చర్యలపై అడిగి తెలుసుకున్నారు. పకనకుడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె సూర్య నారాయణ రైతులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరకు ఆర్గానిక్ కాఫీకి సోకిన బెర్రీ బోరార్ కీటకం నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే రాష్ట్ర నలుమూలల నుండి అధికార యంత్రాంగం నివారణ చర్యలు భాగం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. గత నెల 28 వ తేదీన 80 ఎకరాల్లో బెర్రీ బొరార్ కీటకం సోకితే ప్రస్తుతం సుమారు 3000 ఎకరాల్లో సోకినట్లు ప్రభుత్వ అధికారులు చెబుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తి విఫలమయ్యారని, తక్షణమే నివారణకు పిచకారి మందులు పంపిణి చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం కాఫీ బోర్డు ఎకరానికి కేవలం 5000 మాత్రమే చెల్లిస్తున్నారని తక్షణమే 50 వేలకి పెంచాలని, కిలో కాఫీ పచ్చికాయలకు 50 రూపాయల నుండి 200 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెర్రి బొరార్ కాఫీ కీటకం ఎక్కడ నుండి ఎవరి వల్ల వచ్చిందో సమగ్ర విచారణ జరిపి బహిర్గతం చేయాలన్నారు. ఈ పర్యటనలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కర్రీ అప్పారావు, రాంబాబు, కృష్ణమూర్తి, సురేష్ కాఫీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెమ్మెలి చినబాబు, రాష్ట్ర అధ్యక్షులు పాలికి లక్కు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, కే రామారావు, గురుమూర్తి, ప్రతాప్, రాజు, నాని బాబు, బాబురావు, కాఫీ రైతులు పాల్గొన్నారు.

## ఆర్వినగర్ పాఠశాలను విలీనంచేస్తే నిరసన తప్పదు..

**గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలో ఆర్వి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నీ విలీనం చేయొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు 12 మంది విద్యార్థులు ఉండగా అందులో ఏడుగురు తమ గ్రామానికి దూరంలోని కొత్త వెదురుపల్లి పాఠశా లకు విలీనం చేయడం సరికాదని. ఒకవేళ అలా చేసినట్లయితే ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలో అన్ని వసతులు, ఉపాధ్యాయులు ఉన్న కొందరిని మరో చోటికి పంపించడం పై తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పాఠశాల విలీనం ఆగకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయునికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు ఆంజనేయులు, నాయుడు,విద్యార్థుల తల్లిదం డ్రులు నిరసనలో పాల్గొన్నారు.

## గిరిజన మహిళకు అరుదైన ఆపరేషన్

**- మహిళా ప్రాణాలు కాపాడిన డాక్టర్ తమర్బ నరసింగరావు వైద్య బృందం**

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**



మహిళ కడుపులో కణితిని ఆపరేషన్ ద్వారా తొలగించిన పాడేరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి డాక్టర్లు ఆమె ప్రాణాలు కాపాడారు. ముంచంగిపుట్టు మండలం పెద్ద గూడ కి చెందిన రామలక్ష్మి గత ఏడాది కాలం నుండి తీవ్ర కడుపు నొప్పి, రక్త స్రవణం తో బాధపడుతోంది. భరించలేక గత వారం రోజుల క్రితం పాడేరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అడ్మిట్ అయింది. మాతా శిశు సంరక్షణ విభాగానికి చెందిన డాక్టర్లు టెస్టులు చేసి ఆమె కడుపులో భారీ కణితి ఉన్నట్టు గుర్తించారు.వెంటనే సర్జరీ చేసి 3 1/2 కేజీల గర్భ సంచి లో కణితిని (ఫిబ్రేడ్ కణితి) తీశారు. క్లిష్టమైన ఆపరేషన్ చేసి మహిళ ప్రాణాలను రక్షించినందుకు మెడికల్ కాలేజ్ డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ నరసింగరావు,డాక్టర్ పుండరీ, డాక్టర్ పూర్ణిమా, డాక్టర్ సుజన,డాక్టర్ యశస్విని, డాక్టర్ శ్రీలేఖ ను ఆస్పత్రి సూపరింటెండెంట్ అభినందించారు.

## 1024 కేజీలు ఎండు గంజాయి స్వాధీనం

**- ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్: పరారీలో ఇద్దరు**

**- ఉమ్మడి జిల్లా టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ సూపర్డెంట్ మహేష్ కుమార్**

**పాడేరు,సెప్టెంబర్12, ప్రభాతవార్త**



ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి రాహుల్ దేవ్ శర్మ ఆదేశాలు మేరకు పెద బయలు మండలం గోమంగి పరిధిలో పాడేరు ఎక్సైజ్ సూపర్ డెంట్ టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక బొలెరో వాహనంలో అనుమాన స్పదంగా వస్తుండగా వారిని ఆపి విచారణ చేయగా వెనుక వస్తున్న వ్యాన్లో గంజాయి అక్రమ రవాణా అవుతుందని సమాచారం ఇవ్వడంతో చాకచక్యంగా వ్యాన్ ఆపి తనిఖీ చేయగా అందులో 34 వైట్ బ్యాగుల్లో 25లక్షలు విలువచేసే 1024 కేజీలు గంజాయి దొరికిందని ఉమ్మడి జిల్లా టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ వెల్లడించారు. పాడేరు ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ వివరాలను తెలియజేసారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యాన్ తనిఖీ చేయడానికి పోలీసులు అప్రమత్తం అవుతుండగా పోలీసులను చూసి వ్యాన్ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి అక్కడ నుంచి పరారయ్యారని ఆయన తెలిపారు. దీంతో వ్యాన్ తనిఖీ చేయగా 34 వైట్ బ్యాగుల్లో 1024 కేజీలు గంజాయిని గుర్తించడం జరిగిందనీ ఆయన తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై విచారించగా గంజాయి ఒరిస్సా నుండి రాంచీ



తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. ఒరిస్సాకు చెందిన గన్ను,ముంచంగిపుట్టు చెందిన మస్తాన్‌లను అరెస్ట్ చేశామన్నారు. నిందితుల నుండి 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఆ ఫోన్లు కాల్ డేటా ద్వారా దీని వెనక ఎవరెవరున్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. అక్రమ గంజాయి రవాణా కేసులో ముగ్గురుని అరెస్ట్ చేయగా డ్రైవర్ వచ్చంగి మోహన్,పెదబయలుకు చెందిన లారీ యజమాని కిషోర్ కుమార్ ఇద్దరూ పరారిలో ఉన్నారని వారిని త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ అక్రమ గంజాయి రవాణాపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. గంజాయి విలువ 25 లక్షలు ఉండగా వ్యాన్, బోలోరో వాహనాన్ని సీజ్ చేసినట్టు అయన తెలిపారు.

## ప్రజా గిరిజన ఉద్యమ నేత చెండా ఏలీయా

**- దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

**హుకుంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలో నా తడిగిరి గ్రామంలో కామ్రేడ్ డాక్టర్ చెండా ఏలీయా ఇటీవల స్వర్గస్తులైన సందర్బంగా సంస్మరణ దినం సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,టీడీపీ నాయకులు పాల్గొన్ని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఆదివాసీ ఉద్యమ గొంతు మూగబోయిందని కామ్రేడ్ చెండా. ఏలియా లేని లోటు తీరనిది, తీర్చలేనిదని ఎందరో యువతకు, ఉద్యమకారులకు స్పూర్తి అని ఒ,పి,జి,ఆర్, విప్లవ ఉద్యమంలో ఆదివాసీ ఉద్యమాలకు ఊపిరి పోసిన గొప్ప ఉద్యమకారుడని మీరు లేని లోటు పూడ్చలేనిదని తెలిపారు. అడవి బిడ్డల గుండెల్లో చిరస్మనియు నిగా నిలిచిపోయిన అటువంటి నేతను మనము మరువరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, టీడీపీ నాయకులు కర్జా అచ్చిబాబు,జంపారంగి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన 20 టన్నుల యూరియా

**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



మండలానికి 20 టన్నుల యూరియా మరియు 5 టన్నుల డి.ఏ.పి చేరిందని మండల వ్యవసాయ అధికారి డి.గిరి బాబు తెలిపారు. రింతాడ గ్రామానికి 5 టన్నుల యూరియా 5 టన్నుల డిఏపి, దారకొండ గ్రామానికి 3 టన్నుల యూరియా, గుమ్మిరేవుల గ్రామానికి 6 టన్నులు, దుప్పులవాడ గ్రామానికి 6 టన్నులు పంపించడం జరిగిందని,సోమవారం నాటికి మరో 20 టన్నుల యూరియా రాబోతుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు తెలిపారు.

## 15న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**హుకుంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



మండలం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ ఈనెల 15న మండల కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ, మరియు ఆదివాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ముద్రించిన, గోడపత్రికలను పోరాట కమిటీ నాయకులూ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ కోకన్వీనర్,ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,కన్వీనర్ ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన బుర్జ,మజ్జివలసా పంచాయితీ పరిధిలోనీ చిట్టంవలస,కుసుమ వలస గ్రామాల్లో, ప్రభుత్వం ఏకపక్షంగా హైడ్రో పవర్ పంపుడు ప్రాజెక్టు నిర్మాణానికి పునుకొంటున్నారాన్నరు. తక్షణమే ప్రోజెక్ట్ నిర్మాణ ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధితులు శాంతియుతంగా చేపడుతున్న అందొలనాలపైన,నిరసన కార్యక్రమాలపైన పోలీసు ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమనికి ఎంపీటీసీ మజ్జి హరిబాబు, పోరాట కమిటీ నాయకులు మజ్జి క్రిష్ణ కుమార్, సాలేపి కామరాజు,సిరగం లవకుశ,చొంపి బట్టన్న, పోజారి బుద్దు,సాలెపి చొందోర్ పాల్గొన్నారు.

## మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**ముంచంగి పుట్టు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం,ఆదివాసీ మహిళ సంఘం నూతన అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారిగాసీసా. విజయ, సోనియా. ఈశ్వరి, కె.మీనా, కార్యవర్గ సభ్యులుగా వి.రాధ,కె.దసుదలతో పాటుగా 10 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు, ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.జయ మాట్లాడుతూ మహిళలపై అనేక రకాలుగా ప్రతి రోజు దాడులు జరుగుతున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కూడా దీనికి కారణమని తెలిపారు. అందుకు నూతన కమిటీ ఆధ్వర్యంలో మహిళను చైతన్యం చేసి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు, ఆదివాసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య,హైమవతి మాట్లాడుతూ గంజాయి, నాటు సారాకి వ్యతిరేకంగా మహిళలను చైతన్యం చేయాలని, మాతుపనీయాలకు బానిసై వారి విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది,దానితో కుటుంబ మొత్తం రోడ్డు మీదకు వస్తుందని జీవితాలు ఛిద్రం అవుతున్నాయని అందుకు మహిళలను సంఘటితం చేయవలసిన అవసరం ఉందని,ఈ విషయం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,ఇందులో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సిగినాపల్లి క్వారీతో అప్రమత్తమైన ఫారెస్ట్ సిబ్బంది

**గుడెం కొత్త వీధి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



గూడెం కొత్త విది మండలం దామనాపల్లి పంచాయతీ, సిగినాపల్లి గ్రామంలో రంగు రాల క్వారీ పడడంతో అప్రమత్తమమైన ఫారెస్ట్ సిబ్బంది. క్వారీలో ఒక బీట్ ఆఫీసర్ 10 మంది బేస్ క్యాంప్ సిబ్బంది మరియు స్ట్రైకింగ్ పర్సన్ సిబ్బందితో నిరంతరం గస్తీ కాస్తున్నట్టు పెద్దవలస రేంజ్ అటవీశాఖ అధికారులు తెలిపారు. రాత్రి, పగలు ఉండేందుకు టెంట్ ఏర్పాటు చేసుకొని కాపలా నిర్వహిస్తున్నారని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## కల్తీ పెట్రోల్.. డీజిల్ తో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి..

### వాహన చోదకుల ఆందోళన.. చీపురుపల్లిలో ఇష్టారాజ్యంగా కల్తీ అమ్మకాలు... పట్టించుకోని అధికారులు..

చీపురుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కాసులకు కక్కుర్తి పడే అధికారులు ఉన్నంతకాలం వాహన చోధకులుగా తమ కుటుంబాలు రోడ్డున పడవలసిన దుస్థితి నెలకొందంటూ పలువురు వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ పెట్రోల్ డీజిల్ అమ్మకాలు యదేచ్చంగా జరుపుతూ చీపురుపల్లిలోని పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల పలువురు వాహన వినియోగదారులు ఆందోళనకు సిద్ధమయ్యారు. చీపురుపల్లి పట్టణంలోని రెసిడెన్షియల్ స్కూలుకు ఎదురుగా గల స్కూలుకు హెచ్పి పెట్రోల్ బంకులో కల్తీ డీజిల్, కల్తీ పెట్రోల్ కల్తీ పెట్రోల్ అమ్మకాల పైన పలువురు వాహన సాధకులు నిరసన తెలియజేస్తూ గురువారం రాత్రి ఆందోళనకు దిగారు. ఆ బంకులో పెట్రోల్ డీజిల్ లలో నీటి శాతం ఎక్కువగా కలిగి ఉండడం పట్ల వాహన చోదకులు తమ కొత్త వాహనాలు సైతం మరమ్మతులు గురవుతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలుగు ప్రజలకు అండగా నారా లోకేష్.. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున..

చీపురుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



నేపాల్ దేశంలో జరుగుతున్న మారణ హోమ సంఘటనలో చిక్కుకున్న తెలుగు ప్రజలకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారని విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం నాడు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగువారి ఆపదకి అండగా నిలిచి కాపాడిన మహోన్నత వ్యక్తిగా తెలుగుదేశం పార్టీ తరపున చరిత్రలో నారా లోకేష్ నిలుస్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతపురంలో జరుగుతున్న పర్యటన సైతం రద్దు చేసుకొని సచివాలయం చేరి రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వారి రూమును కమాండెంట్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలు చేపట్టి వేగవంతంగా తెలుగు ప్రజలకు రక్షణ కల్పించడంలో నారా లోకేష్ సేవలు హర్షణీయమని కొనియాడారు. నేపాల్ దేశంలో తెలుగు ప్రజలు చిక్కుకొని అల్లాడుతుంటే జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం విచారకరమని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు.

### కోటికిపెంట గ్రామంలో పారిశుధ్య పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్ జ్జాడ అప్పలనాయుడు

పాచిపెంట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గత నెల రోజుల నుండి వాతావరణంలో మార్పు కారణంగా వర్షాలు పడడంతో ప్రజలు అనారోగ్యం గురి కాకుండా కోటీకి పెంట గ్రామం పరిసర ప్రాంతాల్లో చెత్తను బ్లేడు ట్రాక్టర్తో తొలగిస్తూ పనులను సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు పర్యవేక్షి స్తున్నారు. అలాగే గ్రామం మొలకల గ్రామంలో పలు వీధి కాలువల్లో పూ డికలు తీయించి మురికి నీరు కాలువ నిలవండకుండా పరిశుభ్రంగా చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణం గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ తమ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకొని ఇంట్లో చెత్తను వీధి కాలువలో వేయకుండా తమకు అందజేసిన చెత్త బట్టల్లో నిల్వ ఉంచి దూరంగా పారవేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సీదనుల వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

## పాచిపెంటలో ఘనంగా జరుపుకున్న సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి

పాచిపెంట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంటలో సీతారామయ్య ఏచూరి ప్రథమ వర్ధంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జన్ని రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సిఐటియు నాయ కులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప పార్లమెంటేరియన్, కార్మిక వర్గానికి రైతాంగానికి పీడిత ప్రజానీకానికి ఎనలేని సేవలందించినటువంటి గొప్ప నేత కామ్రేడ్ సీతారామయ్య ఏచూరి, అని కొనియాడారు. ఉపాధి హామీ చట్టం కోసం అటవీ హక్కుల చట్టం కోసం విద్యాహక్కులు చట్టం కోసం పార్లమెంట్లో గలమెత్తిన గొప్ప నాయకుడని అన్నారు .లౌకుకు విలువల కోసం మతసామరస్యం కోసం అనేక దేశాల్లో సందేశాలు ఇచ్చి ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచినటువంటి ఏచూరి మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటుని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు రక్షణ కోసం అనేకసార్లు విశాఖ నగరం సభలో మాట్లాడి కార్మికులకు స్ఫూర్తినింపారని అన్నారు. ఏచూరి మరణం ప్రపంచ కార్మిక వర్గానికి తీరని లోటని తెలిపారు అటువంటి బాటలో సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కథం తొక్కాలని కోరారు. తన జీవితాంతం విద్యార్థి దశ నుంచి ప్రజల కోసమే అంకితం చేశారని అన్నారు. ఆటో కార్మిక సంఘం నాయకులు రంజిత్ కుమార్. రైతు సంఘం నాయకులు జగన్నాథం. అమాలి కార్మిక సంఘం నాయకులు నారాయణరావు గిరిజన సంఘం నాయకులు స్వయరు సోమయ్య పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ఆర్డీఓను పిలుపు

బొబ్బిలి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రధానమంత్రి ముఖ్యమంత్రి పిలుపుమేరకు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి బొబ్బిలి ఆర్డిఓ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ యువజన జనరల్ సెక్రెటరీ ములగపాటి బంగారు రాజు ఆలయ కమిటీ పురోహితులు బొబ్బిలి ఆర్డిఓ సాధారణంగా ఆహ్వానించారు. బొబ్బిలి తారకరామా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గాయత్రి విశ్వకర్మ దేవాలయ ప్రాంగణంలో 17న జరగబోయే యజ్ఞ మహోత్సవానికి ఆహ్వానించామని తెలియజేశారు. కార్యక్రమానికి ఆర్డీవో తహసిల్దార్ ఎంపీడీవో వివిధ శాఖ అధికారులను ఆహ్వానించామని అందరూ మా కార్యక్రమానికి విజయవంతం చేయాలని ముగడ వెంకటరమణ. కంచు మోదు కృష్ణ పురోహితులు పాలకొల్లు రామారావు జిల్లా కార్యవర్గ సభ్యులు సర్వసిద్ధి త్రినాధ పారాది జగదీష్ పాల్గొన్నారు.

## నేపాల్ బాధితుల తరలింపులో మంత్రి లోకేష్ కృషి అభినందనీయం..

నెల్లిమర్ల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



నేపాల్ దేశంలో అల్లర్ల కారణంగా చిక్కుకున్న తెలుగువారిని ఆదుకొని రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేపాల్ పర్యటనకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ వాసులు అనుకోకుండా ఆ దేశంలో జరుగుతున్న అల్లర్ల నేపథ్యంలో చిక్కుకుపోయి భయాందోళన వ్యక్తం చేశారని బంగార్రాజు వివరించారు. వారి క్లిష్ట పరిస్థితులను తెలుసుకున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి నేపాల్ లోని బాధితులను ఆంధ్రప్రదేశ్ కు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నారని ఈ పరిణామం రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తున్నదని బంగారు రాజు అన్నారు. నేపాల్ లో చిక్కుకున్న వారికి ప్రత్యేక విమాన ఏర్పాటు చేసి రాష్ట్రానికి తీసుకువచ్చారని అలాగే వారి ఇళ్లకు పంపేందుకు సైతం సరైన ఏర్పాట్లు చేశారని ఆయన ప్రశంసించారు. విశాఖ విమానాశ్రయంలో దిగిన బాధితులను రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికి ఆత్మీయతను వ్యక్తం చేశారని అన్నారు. ఇంత జరిగిన నేపాల్ బాధితుల పట్ల మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం ఆయన బాధ్యత నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్నదని బంగారు రాజు విమర్శించారు. తప్పుడు ఆరోపణలు చేయడంలో జగన్ ముందుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద రావు , రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం ,రాష్ట్ర టీఎన్ సెల్ కార్యదర్శి దంగా భూలోక ,నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ ,నెల్లిమర్ల కౌన్సిలర్ కళావతి ,యూనిట్ ఇంచార్జి మొంగం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులు వెచ్చించి జాతీయ రహదారిపై గుంతలు కప్పిన చింతల

రామభద్రపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రామభద్రపురం మేజర్ పంచాయతీ లో జాతీయ రహదారి పై నెలకొన్న గుంతలను సొంత నిధులతో కప్పిన పంచాయతీ ఉపసర్పంచ్, మండల టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ చేయించిరి ఈయన మాట్లాడుతూ విపరీతమైన వాహనాలు నడిపిస్తున్న చోదకులు వారు పడుతున్న ఇబ్బందులను చూసి భారీగ గోతులైన రోడ్లు ను బాగుచేయించిరి గ్రామ ప్రజలు వాహన చోదకులు ఎంతో మేలు చేసారని కొనియాడిరి ఇది అందరికి స్ఫూర్తి కావాలి అని కొనియాడారు.

## ఎస్.కోట పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా జీఎస్ నాయుడు.. టీడీపీ పార్టీ శ్రేణులు హర్షం

శృంగవరపుకోట, సెప్టెంబర్12, ప్రభాతవార్త



ఎస్.కోట పీఏసీఎస్ నూతన చైర్మన్ గా టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గొరిపాటి సింహాచలం నాయుడును నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.జీఎస్ నాయుడు గత 30ఏళ్లుగా టీడీపీ పార్టీలో కొనసాగుతున్నారు.ఇక 12ఏళ్లుగా ఎస్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పీఏసీఎస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి అలాగే మొదటి నుంచి అన్ని విధాలుగా నాకు సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల రాంప్రసాద్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇక జీఎస్ నాయుడుకు చైర్మన్ పదవి దక్కడంతో నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.త్వరలో చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు!! సమాచారం.

## పి ఎ సి ఎస్ ద్వారా ఎరువులు పంపిణీ

కురుపాం, సెప్టెంబర్12ప్రభాతవార్త



కురుపాం పి ఎ సి ఎస్ పరిధిలో గల రైతులకు సొసైటీ చైర్మన్ డి. కిషోర్ ఆధ్వర్యంలో ఎరువులు పంపిణీ చేశారు. శుక్రవారం కురుపాం పి ఎ సి ఎస్ కార్యాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ చేశారు. రైతులందరూ పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో కురుపాం పిఎసిఎస్ చైర్మన్ డి కిషోర్ కుమార్, మండల కన్వీనర్ కొండయ్య, కురుపాం మండల తాసిల్దార్ జయ, అగ్రికల్చర్ ఏఓ నాగేశ్వరరావు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర కొర యూరియా సరఫరాపై సభ్యులు ధ్వజం

గరివిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



రైతులకు యూరియా అందివ్వడంలో అధికారులు వైఫల్యం చెందడంపై సభ్యులు ధ్వజమెత్తారు. రైతులకు అర కొర యూరియా సరఫరా చేసి అన్నదాతలను రోడ్డు పైకి రప్పించడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి మీసాల విజయ లక్ష్మి అధ్యక్షతన గరివిడి మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. సమావేశంలో మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను, వైస్ ఎంపీపీ లు గుడివాడ శ్రీరాములు నాయుడు, గణపతిరాజు, వెదుళ్ళవలస సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు సభ్యులు కాపు శంబాం సర్పంచ్, తాటి గూడ సర్పంచ్, తదితరులు ఎరువులు సరఫరా లో అలక్ష్యం పై మండిపడ్డారు. రైతులకు ఎరువులు అందివ్వలేని సర్కారు పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెదుళ్ళవలస లో 1200 మంది రైతులకు కేవలం 500 యూరియా బస్తాలు అందించి చేతులు దులుపుకున్నారని సర్పంచ్ గుడివాడ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు పాహారా లో ఎరువుల సరఫరా చేసే పరిస్థితి కల్పించడం పై ఆయన మండిపడ్డారు.అధికారులు చెప్పిన సమాధానానికి వారు సంతృప్తి చెందక అధికారులు పై ఆగ్రహం చెందారు. కోనూరు లో 30 లక్షలతో నిర్మించనున్న చెక్ డ్యాం కి పంచాయతీ తీర్మానం అడుగుతున్న అధికారులు పని మాత్రం సర్పంచ్ కి కేటాయించక వేరేవారికి కేటాయించే ప్రయత్నం పై సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్థ మూరు లో వెలుగు ఏ పి ఎం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ పొన్నాడ కుమార్ ఆక్షేపించారు. బ్యాంకర్ల సమావేశానికి సర్పంచ్ కి ఆహ్వానించక పోవడం,అలాగే వి ఏ ఓ ని తొలగించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ కి ప్రాధాన్యత నివ్వకపోవడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కోడూరు కి సంకిలి నీటి సరఫరా జరగక పోవడంతో కోడూరు లో నీటి ఇబ్బందులు తలెత్తాయని సర్పంచ్ గేదెల కృష్ణవేణి సభ దృష్టి కి తీసుకు వెళ్లారు. వెదుళ్ళవలస సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ లను తొలగించే ప్రయత్నం జరగడం పై సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములు నాయుడు మండిపడ్డారు. గతంలో జాయిన్ అయిన నలుగురు ఆపరేటర్ ల బతుకులు తో ఆడుకుంటే అడ్డుకోక తప్పదని వారన్నారు. సమావేశంలో ఎంపిడిఓ గవర మధుసూదన రావు, తహశీల్దార్ చింత బంగార్రాజు, మీసాల విశ్వేర రావు, చీపురుపల్లి ఏ ఎం సి చైర్మన్ రేగాన రామారావు, తాటి గూడ కాపు శంబాం పి ఏ సి ఎస్ అధ్యక్షులు పైడి నాయుడు, బోడి నాయుడు,విద్య,వైద్య,రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మలేరియా మాత్రలు మింగి వివాహిత మృతి

కురుపాం, సెప్టెంబర్12ప్రభాతవార్త



మలేరియా మాత్రలు మింగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు అందించిన వివరాలు ప్రకారం కురుపాం మండలం ఏగులవాడ పంచాయతీ ఈతమాను గూడ గ్రామానికి చెందిన మండంగి సూరమ్మ(30) 8 మలేరియా మాత్రలు మింగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి ఎక్కువుగా మధ్యం సేవించవద్దని భర్త సురేష్ ను భార్య సురేమ్మి మందలించడంతో ఇద్దరి మధ్య ఆ రాత్రి గొడవ జరిగింది. దీనితో ఆమె మనస్తాపం చెంది 8 మలేరియా మాత్రలు మింగింది. దానితో అపస్మారకస్థితికి వెళ్లడంతో చికిత్స నిమిత్తం శుక్రవారం ఉదయం మొండెంఖల్ హాస్పటల్ కు కుటుంబ సభ్యులు తరలించిరనిన్నారు. చికిత్స పొందుతూ సూరమ్మి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతి చెందిన వివాహితకి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి.

## బెల్ట్ షాపులపై ఉక్కు పాదం.. 142 మందిపై కేసులు.. 261 లీటర్ల మద్యం స్వాధీనం.. ఎక్సైజ్ సీఐ జనార్ధన్

గజపతినగరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



తమ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఉక్కు పాదం మోపుతున్నామని, ఇప్పటివరకు 142 మంది నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని, వారి వద్ద నుంచి 261 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే .జనార్ధన్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇంకా సర్కిల్ పరిధిలో ఎవరైనా గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహణకు వేలంపాటలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మద్యం దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని, నిబంధనలకు లోబడి మద్యం వ్యాపారులు మద్యం విక్రయాలు చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఏ మద్యం షాపు లో అయినా మద్యం అధిక ధరలకు అమ్మినా, ఏ గ్రామం లో నైనా నాటు సారాయి ఆనవాళ్లు కనిపించిన 9440902367 నెంబర్కు ఫోన్ చేసి తమకు ఫిర్యాదు చేయాలన్నారు.పిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లు గొప్యంగా ఉంచుతామన్నారు.మద్యం బాటిల్లతో ఒకని అరెస్టు.... శుక్రవారం సర్కిల్ పరిధిలోని గల మెంటాడ మండలంలోనీ వివిద గ్రామాలలో నిర్వహించిన దాడుల్లో చింతలవలస గ్రామానికి చెందిన ఆర్. మల్లి స్వామి 8 మద్యం సీసాలతో పట్టుబడినట్లు ఈ సందర్భంగా సిఐ జనార్ధన్ తెలిపారు.మల్లి స్వామి పై కేసు నమోదు చేసామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై పి. నరేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ జె. భాషా, కానిస్టేబుల్ వి .అప్పారావు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘననివాళి : ప్రజా సంఘాలు

సాలూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చేతులమీదుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘణ నివాళులర్పించారు. నాయుడు మాట్లాడుతు కామ్రేడ్ ఏచూరి దూరమై ఒక ఏడాదైన దేశ రాజకీయ రంగంలో ఆయనలేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కాబట్టే కార్యకర్తలు,ప్రజలు మేధావులు, లౌకిక విలువలను కంటికి రెప్పలా కాపాడుకోవడం కోసం ఏచూరి కృషిని మనమంతా కొనసాగించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరావు,శంకర్, రవి, కోశాధికారి రాముడు,మహిళా కో కన్వీనర్ స్వప్న,సీత,మీడియా ఇంచార్జ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో గాలి కుంటువ్యాది టీకాలు కార్యక్రమం నిర్వహించాలి

కురుపాం, సెప్టెంబర్12ప్రభాతవార్త



ఉచిత గాలి కుంటువ్యాధి టీకాలు పాడి రైతులు వినియోగించుకోవాలి కురుపాం ఏరియా పశు వైద్యాశాల సహాయ సంచాలకులు (అసిస్టెంట్ డైరెక్టర్ )ఎల్. సంధ్యారాణి అన్నారు. శుక్రవారం కురుపాం మండల కేంద్రం లో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలల సచివాలయ పశసంవర్ధక్ సహాయకులు, సిబంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకార్యక్రమం ఆమె మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి అక్టోబర్ 30 వరకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తారని దీనిని పాడి రైతులు ఈ అవకాశన్నిసద్వినియోగించుకోవాలనిన్నారు. ప్రతీ గ్రామంలో ఈ టీకాల కార్యక్రమం నిర్వహించాలని. తగు జాగ్రత్తలు పాటించాలని సిబంది కి సూచించారు. టీకాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అలాగే లింగ నిర్ధారిత ఇంజక్షన్ బాధ్యతగా పాడి రైతులు చేయించుకోవాలని తెలిపారు, కోళ్లకు వచ్చే వ్యాధులు పట్ల రైతులకు అవగాహనా కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రెండు మండల పశు వైద్యులు డాక్టర్ శైలజ, డాక్టర్ లక్షణామనరావు, సిబ్బంది పోల్గునారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం


గజపతినగరం, సెప్టెంబర్12ప్రభాతవార్త



స్థానిక సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి రేవంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గంగరాజు కళామందిర్ ఎదురుగా గల నేత్రాలయ "ఐ" కేర్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని పేర్కొన్నారు.శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో జరగనున్న ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్య ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు.దృష్టి సమస్య ఉన్నవారికి సర్జరీ కూడా ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు.

## బాధితులను స్వగృహాలకు తీసుకు రావడంలో మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

కొమరాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



నేపాల్ దేశంలో జరిగిన అల్లర్ల కారణంగా చిక్కుకున్న తెలుగువారిని ఆదుకొని రాష్ట్రానికి తీసుకు రావడంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని ప్రభుత్వ విప్ కురుపాంఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. నేపాల్ పర్యటనకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ చెందిన పార్వతీపురం మన్యం,విజయనగరం జిల్లా ప్రజలు అనుకోకుండా ఆ దేశంలో జరుగుతున్న అల్లర్ల నేపథ్యంలో చిక్కుకుపోయి భయాందోళనకి గుర య్యారని అన్నారు. అక్కడ చిక్కుకున్న తెలుగువారి క్లిష్ట పరిస్థితులను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి నేపాల్ లోని బాధితులను ఆంధ్రప్రదేశ్ కు తరలించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న వారికి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి రాష్ట్రానికితీసుకువచ్చారని వారిఇళ్లకు పంపేందుకు సైతం సరైన ఏర్పాట్లు చేశారని ఆమె ప్రశంసించారు.

## ఎరువులు పక్కా త్రోవ పట్టించారు..

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా కూటమి ప్రభుత్వం యూరియా పక్క త్రోవ పట్టించారని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు అద్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గంగరాం సర్పంచ్ ప్రతినిధి పేడాడ వెంకటరావు, మాసాహెబ్‌పేట సర్పంచ్ ప్రతినిధి హేమసుందరరాజు, మండల విప్ బొడ్డు అప్పన్నలు కనీసం 20 శాతం ఎరువులు సరఫరా చేయకుండా ప్రైవేటు షాపులకు మల్లించారని టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ జగన్మోహన్‌రెడ్డికి నిలదీశారు. ఇంకా 198 మెట్రిక్ టన్నుల ఎరువులు రావాల్సి ఉందని ఆయన వివరించారు. కొత్తపేట పంచాయతీలో సాగునీరు కాలువలు పనులు చేపట్టకపోవడంతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని ఏపీవో హరిప్రసాద్ దృష్టికి మండల ఉపాధ్యాక్షురాలు దుక్క రోజారామక్రిష్ణరెడ్డి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో తహసీల్ధార్ అప్పలరాజు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వరరావు, మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు. పోటో: 1. వ్యవసాయశాఖ ఏడీతో మాట్లాడుతున్న సభ్యులు

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ముమ్మరంగా పారిశుధ్య పనులు

మక్కువ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మక్కువ మేజర్ పంచాయతీలో స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద మక్కువ సర్పంచ్ ఒంటి రామలక్ష్మి ఆదేశాల మేరకు పారిశుధ్య పనులను పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. ఈ ఆదివారం మక్కువ గ్రామ దేవత వారాల పండుగ సందర్భంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నట్లు పంచాయితీ సిబ్బంది తెలిపారు. గ్రామంలో ఎటువంటి అపారసిద్యానికి తోవ లేకుండా చర్యలు చేపడతామని వారు తెలిపారు.

## ముగ్గురు కార్యదర్శులు బాధ్యతలు

శృంగవరపుకోట,సెప్టెంబర్12,ప్రభాతవార్త

మండలంలో మూడు సచివాలయాలకు ముగ్గురు కార్యదర్శులు డిప్యూటేషన్లపై బాధ్యతలు స్వీకరిం చారు. మూల బొడ్డవర సచివాలయంఎల్.బంగారు నాయుడు,కిల్తంపాలెంజి.అనీల్ కుమార్, ముషిడి పల్లి జి.శంకర రావులు డిప్యూటేషన్ కార్యదర్శులుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారని ఎంపీడీవో సతీష్ తెలిపారు.

## పామాయిల్ పంటతో రైతులకు రెట్టింపు ఆదాయం

దత్తిరాజేరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



రైతులు పామాయిల్ పండ్లు తోటలు వేసుకుంటే రైతులకు రెట్టింపు ఆదాయం వస్తుందని ఉద్యానవన శాఖ అధికారి బి.దీప్తి అన్నారు మండలంలోని చిన్నకాద కన్నాం గ్రామాల రైతులకు పామాయిల్ పంట మరియు ఉద్యానవన సాగు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ 100!! రాయితీపై పామాయిల్ మొక్కను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని మరియు అంతర్ పంట సాగు కొరకు హెక్టార్కు 10,500 చొప్పున పామాయిల్ సాగు రైతులకు ఇస్తారని చిన్న సన్న కారు రైతులకు 50 శాతం రాయితీపై బోరు భావి సదుపాయం కల్పిస్తారని పామాయిల్ సాగు ద్వారా రైతుకు ఎకరానికి. ఎనిమిది నుండి పది టన్నుల వరకు దిగుబడి వస్తాదని అవి సుమారు లక్షా 70. వేలు నుండి 1,90,వేలు వరకు ఆదాయము వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ మేనేజర్ నవీన్ ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ ఉద్యాన గ్రామ సహాయకులు రామకృష్ణ పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు

లక్కవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఎల్ కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు బాలికలు, ఒక బాలుడు త్వరలో జరగబోవు ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ, ఉప ప్రధానోపాధ్యాయులు చిన్ననాయుడు,ఉపాధ్యాయుల కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షి ంచారు. ఈ ఎంపికైన క్రీడాకారులు 1. భూమిరెడ్డి కావ్య 2. కిలపర్తి లావణ్య 3.కర్రి ఎర్ని రుచిత 4. చప్ప దేవేంద్రలు. ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్తేజానికి ఎంతగానో ఉపయోగపడతాయని, వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కొనియాడారు.

## నూతన ఎల్ఎం నియామకం

మక్కువ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మక్కువ విద్యుత్ శాఖ కార్యాలయంలో నూతనంగా మావుడి సెక్షన్ పరిధిలో ఎస్. చినబాబు లైన్మెన్‌గా నియమితులయ్యారు. ఈయన తమ యూనియన్ నాయకులతో వచ్చి స్థానిక సబ్ ఇంజనీర్ శంకర్రావు వద్ద జాయిన్ అయ్యారు. ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ లండ శ్రీనివాసరావు లైన్ ఇన్స్పెక్టర్ ప్రమోషన్ పైన పార్వతీపురానికి బదిలీ అయినట్లు తెలిపారు.

## ప్రభుత్వ డైట్‌లో ఘనంగా ముగిసిన కళా ఉత్సవ్

నెల్లిమర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఇక్కడి వేణుగోపాలపురంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో గత రెండు రోజులు పాటు జరిగిన కళా ఉత్సవ్ 2025 పోటీలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో పోటీల విజేతలకు డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రామకృష్ణారావు, పలువురు అతిథుల చేతుల మీదుగా బహుమతుల పంపిణీ జరిగింది. మొత్తం 5 అంశాల పోటీలకు 16 పాఠశాలల నుంచి 100 మంది విద్యార్థులు పాల్లాన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రామకృష్ణారావు మాట్లాడుతూ గత ఐదారు సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రెండు రోజుల్లో 248 మంది పోటీల్లో పాల్గొని ఉత్తమ మైన ప్రదర్శన ఇచ్చారన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత కళలును అద్భుతం ప్రదర్శించి మనసు ఉప్పొంగేలా చేసారన్నారు. నటులు, దర్శకులు, రిటైర్డ్ ఎంఈఓ ఈపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు వికసిత్ భారత్ తీమ్ను పోటా పోటీగా ప్రదర్శించారని అన్నారు. చిన్నారుల ప్రదర్శన హృదయం పులకించిందన్నారు. కళా ఉత్సనవ్ 2025 నోడల్ అధికారి వాక నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం నలుమూలల నుంచి భారీ స్థాయిలో విద్యార్థులు హాజరు కావడం సంతోషకరవ ఎన్నారు. ప్రథమ సానం సాధించిన విద్యార్మలు అక్టోబరు 23, 24 తేదీల్లో విజయవాడ లో జరుగ నున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయాలుగా ఆదయ్య, ప్రసాద్, నారాయణ మూర్తి వ్యవహరించారు. డైట్ సూపరింటెండెంట్ కమలకుమారితో పాటు అధ్యాపకులు రమేష్, సూరిబాబు, శ్రీనివాసరావు, అప్పారావు, సత్యరావు, తిరుపతిరావు, మురళి, రామారావు లక్ష్మణరావు, సోమయాజులు, గోపాలకృష్ణ, శశిభూణరావు, అన్నారావు, శర్మ సూర్యకళ, రమ్య, రజిత పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ19,55,885 లక్షల చెక్కులను బొబ్బిలి కోటలో అందజేసిన ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త




బొబ్బిలి నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం 19,55,885 అందేలా కృషి చేసి, ..సీఎం సహాయనిధి చెక్కులను గౌరవ ..ఎమ్మెల్యే ఆర్.వీ. ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఈరోజు బొబ్బిలి కోటలో 36 మంది లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బేబీనాయన మాట్లాడుతూ, బొబ్బిలి నియోజకవర్గ వారితో కూడా రామభద్రపురం మండలం లో ముగ్గురు కి మండలం అధ్యక్షులు కర్ణం విజయభాస్కర్ రావు ఆధ్వర్యంలో సహాయం అందించారు ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూత నందిస్తుందని, వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్దకొడుకువలే బాధ్యత తీసుకుని, ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే మూడు మార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా కూడా తీసుకురానంత సిఎం రిలీఫ్ ఫండ్ తాను సంవత్సర కాలంలో తెచ్చానని గుర్తుచేశారు.. ఇది ఎవరినీ నొప్పించాలనో లేక తన గొప్పకోసమో చెప్తున్న మాటలు కాదని, ప్రజలకు సహాయం చేయాలనే ఆకాంక్ష నాయకులకు ఉండాలని అన్నారు.సీఎం సహాయనిధి చెక్కులను అందుకొన్న..36 మంది లబ్ధిదారులు గౌరవ సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే బేబీనాయనకి కృతజ్ఞతలు తెలియజేశారు


బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

ప్రాంతీయ కార్యాలయం: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03, e-mail:operations.vis@bankofbaroda.com

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

కింది అద్దెదారులు దిగువ తెలిపిన బ్రాంచ్ నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్ణీత గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 90 రోజులలోగా లాకర్ అద్దె బకాయిలను చెల్లించగలరు. లేని యెడల మేము తేది.12.01.2026న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో మధ్యాహ్నం 3.00 గం.లకు పేర్కొన్న లాకర్‌లను తెరిచేందుకు నిర్ణయించినాము. ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి కలదు.

| శాఖ పేరు | ఋణగ్రహీత పేరు | లాకర్ నెంబరు | తేది నుండి బకాయి | బకాయి మొత్తం |
| --- | --- | --- | --- | --- |
| విస్సవీధి, విజయనగరం | మల్లిడి కోటేశ్వరి | 7568 CX 0001 | 02.03.2022 | రూ.20,296/- |

తేది : 12-09-2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

13-9-TERA PAGE 8.qxd:13-9-TERA PAGE 8.qxd 1/1/02 5:51 AM Page 1



# 19న 'అందెలరవమిది' గ్రాండ్‌గా విడుదల

నాట్యమార్గం ప్రొడక్షన్స్ బ్యానర్ పై శివ బట్టిప్రోలు సమర్పణలో ఇంద్రాణి ధవళూరి నిర్మాతగా దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం అందెల రవమిది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ తెలుగు సినిమా ప్రముఖుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో దర్శకురాలు ఇంద్రాణి దవళూరి మాట్లాడుతూ, ఇలాంటి ఒక గొప్ప సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలుగులో వచ్చిన ఎన్నో అద్భుతమైన సినిమాలు ముఖ్యంగా స్వర్ణకమలం సినిమా ఎంతో ప్రత్యేకం అని, ఆ సినిమా నుంచి ఎంతో స్ఫూర్తి పొందినట్లు చెప్పారు. విశ్వానాథ్ సినిమాలు కూడా ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ సినిమా ఇంత బాగా రావడానికి ఎంతో మంది కృషి ఉంది అని పేర్కొన్నారు. తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది తనకు ఇన్స్పిరేషన్ అని చెప్పారు. తెలుగు సినిమా నిర్మాత కేఎస్ రామారావు, దాము లాంటి పెద్దలు ఈ సినిమాను ప్రోత్సహించడానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సినిమా పాటలు ఆదిత్య మ్యూజిక్ లో ప్లే అవుతున్నాయని, ఈ సందర్భంగా ఆదిత్య మ్యూజిక్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కేఎస్ రామారావుమాట్లాడుతూ, ఇంద్రాణి ధైర్యాన్ని మెచ్చుకోవాలి, ఇలాంటి క్లాసికల్ టైటిల్ తో ఈ రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చినందుకు అని చెప్పారు. ఒక గొప్ప ఆర్ట్ సినిమాను తీయడమే కాకుండా ఇంద్రాణి నిర్మాత, దర్శకురాలు, లీడ్ యాక్టర్ కావడం సంతోషం అని చెప్పారు. అలాగే ఈ సినిమాలో మ్యూజిక్ అలాగే పాటలు కూడా చాలబాగున్నాయి అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సినిమా పూర్తిగా కమర్షియల్‌గా మారిపోయిందని, ఇలాంటి సమయంలో సాంప్రదాయ సంగీతం, నాట్యంతో మళ్లీ ఇండస్ట్రీకి



ప్రాణం పోయడానికి అమెరికా నుంచి వచ్చారు అని కొనియాడారు. అలాగే ట్రైలర్ చూస్తే.. డ్యాన్స్ మాత్రమే కాదు నటన కూడా చాలా బాగుంది అన్నారు. ఈ సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిమీద ఉందన్నారు. నిజమైన ఫ్యాషన్ అంటే ఇదే అని దాము ప్రసాద్ అన్నారు. చాలామంది ఇండస్ట్రీకి ఎందుకు వస్తున్నారు. అంటే ప్యాషన్ అంటారు కానీ ఇంద్రాణి ఫ్యాషన్ అంటే ఏంటో చూపించారు. ఒక సినిమాని హార్ట్ ఫామ్‌లో తీయడం ఉంటే మామూలు విషయం కాదు అందులోనూ నాట్యం అనే ఆటో ఫార్ములా ఎంచుకొని ఇంత చక్కగా ఒక సినిమాను ప్రేక్షకులకు అందించిన ఇంద్రానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తారు. అందెల రవమిది సినిమా కోసం ఇంద్రాణి ఎంత కష్టపడిందో అంతే ఇష్టపడి చేసింది అన్నారు ఇలాంటి సినిమా ఈ రోజుల్లో వస్తుంది. అని ఎవరు అనుకోరు కానీ ఇది కచ్చితంగా ప్రజలకు నచ్చుతుంది అని ఆశిస్తున్నాను. కచ్చితంగా ఈ సినిమా కోసం అందరూ చాలా మనసుపెట్టి చేశారు ప్రతి ఒక్కరికి సినిమా చేరువవుతుంది అని అన్నారు. అందెల రవమిది సినిమా, ఈ టైటిల్ పోస్టర్ చూస్తుంటే సాగరసంగమం సినిమా గుర్తుకు వస్తుందని యూఎఫ్ఓ లక్ష్మణ్ అన్నారు. ఆ ఇన్స్పిరేషన్‌తో చిన్నప్పుడు కొన్ని రోజులు డ్యాన్స్ నేర్చుకున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమా గురించి మాట్లాడితే.. ఇప్పటి వరకు 11 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది అన్నారు. అలాగే బెస్ట్ యాక్టర్ అవార్డు కూడా రానుందని తెలిపారు. సినిమాను తెలుగులో రిలీజ్ చేద్దామని అనుకున్నప్పుడు ఎవరు సపోర్ట్ చేస్తారు. డిస్ట్రిబ్యూటర్స్ ఎలా అనుకున్నామని, కానీ ఈ రోజు చాలామంది ఇండస్ట్రి పెద్దలు సపోర్ట్ ఇస్తున్నారని తెలిపారు. ఇక సినిమా కచ్చితంగా మంచి ఆదరణ పొందుతుంది అని లక్ష్మణ్ చెప్పారు. ఈస్ట్ వెస్ట్ అధినేత రాజీవ్ మాట్లాడుతూ, ఈ సినిమా ఎంతో ప్రత్యేకం అన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి సినిమా అంటే మాములు విషయం కాదు అంతే కాదు ఇంద్రాణి తన చిన్నతనం అంటే 8 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు 1000కి పైగా డ్యాన్స్ ఫర్ఫార్మెన్సులు ఇచ్చారు అని చెప్పారు. అలాగే అమెరికాలో డ్యాన్స్ స్కూల్ ఏర్పాటు చేయడం, అక్కడ స్టూడెంట్స్‌ను తయారు చేయడం గ్రేట్ అని చెప్పారు. అలాగే ఈ సినిమాఅంతర్జాతీయంగా ఎన్నో అవార్డులు గెలుచుకుంది అని చెప్పారు. సెప్టెంబర్ 19 న థియేటర్లోకి వస్తుందని చెప్పారు. ఓటీటీలో 1800 సినిమాలు చేసినట్లు చెప్పారు. సినిమాను ప్రోత్సహించాలని కోరారు. సినిమా పేరు: అందెల రవమిది నటీనటులు: ఇంద్రాణి దావలూరి, విక్రమ్ కొల్లూరు, తనికెళ్ల భరణి, ఆదిత్యమీనన్, జయలలిత, ఆది లోకేష్, నిర్మల తదితరులు. నిర్మాత దర్శకుడు: ఇంద్రాణి దావలూరి, బ్యానర్ : నాట్యమార్గం ప్రొడక్షన్స్, డిఓపి: ఎస్కే భూపతి, హర్ష మహదీశ్వర్ ఎడిటర్: ఆవుల వెంకటేష్, సంగీతం: కార్తీక్ కొడకండ్ల, కొరియోగ్రఫీ: స్వర్ణ మాస్టర్, ఇంద్రాణి దావలూరి స్క్రీన్ ప్లే: వేణు నక్షత్రం, గంటారా మోహనరావు, సాయిరామ్ పల్లె పోస్ట్ ప్రొడక్షన్: డిజిపోస్ట్‌యు. కళ్యాణ్ చక్రవర్తి, డి. రఘు, వర్మ పబ్లిసిటీ డిజైన్లు: అనిల్‌భాను, కథ: వేణు నక్షత్రం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : సురేష్ ఉత్తారాది కోడైరెక్టర్: సాయిరామ్ పల్లె

పి ఆర్ ఓ : హారీష్ దినేష్

# 'చాయ్‌వాలా' నుంచి విడుదలైన తొలిపాట



వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివకందుకూరి హీరోగాచాయ్ వాలా అనే చిత్రాన్ని హార్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచిఅమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ గురువారం రోజున తొలి పాటను విడుదల చేశారు. 'సఖిరే'అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ హృదయాలను హత్తుకుంటోంది. క్యాచీ ట్యూన్‌తో మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్. విహారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. సురేష్ బనిశెట్టి రాసిన ఈ పాటను కపిల్ కపిలన్ పాడారు. ప్రేయసిపై గుండెలనిండా స్వచ్ఛమైన ప్రేమను నింపుకున్న హీరో తన భావాలను అందంగా ఈ పాట రూపంలో వ్యక్తం చేస్తున్నారు. హీరో శివ కందుకూరి స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్ తేజు అశ్విని బ్యూటీతో చూపులు తిప్పుకోనీయటం లేదు. ఈ మెలోడీలో రొమాంటిక్ మూమెంట్స్ విజువల్ ట్రీట్‌లా ఉంది. పాట అందరూ పాడుకునేలా ఉంది. కపిల్ కపిలన్ గొంతు నుంచి వచ్చిన ఈ పాట మరింత మాధుర్యంగా అనిపిస్తోంది. ప్రేమించేవాళ్లకు, మ్యూజిక్ లవర్స్‌కు ఈ పాట బాగా కనెక్ట్ అవుతుంది. ప్రమోద్ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు ప్రశాంత్ ఆర్. విహారి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఫ్యాషన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా జాన్వీ 'ప్రాడాశారీ'

ఫ్యాషన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా జాన్వీ 'ప్రాడాశారీ'తో అందరి దృష్టి తన వైపే! జాన్వీ కపూర్ తాను వేసుకున్న డ్రెస్ తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (టిఐఎఫ్ఎఫ్)లో మెరిసింది. అక్కడ ఈమె వేసుకున్న బంగారు రంగు 'ప్రాడా శారీ' అందరి దృష్టిని ఆకర్షించింది.. ఈ (టిఐఎఫ్ఎఫ్ )లో అందరికంటే జాన్వీ కపూర్ సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలవడంతో జాన్వీకపూర్ వేసుకున్న ఆ బంగారు వర్ణపు ప్రాడాసారీ గురించి సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. జాన్వీకపూర్ తాను వేసుకున్న డ్రెస్‌తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. ఓవైపు ఫ్యాషన్‌గా ఉంటూనే మరోవైపు తన డ్రెస్‌తో భారతదేశ గొప్పతనాన్ని టిఐఎఫ్ఎఫ్‌లో ప్రదర్శించింది. రియాకపూర్ స్టైల్ చేసిన జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్‌నుండి బంగారు దుస్తులలో బయటికి వచ్చింది.. జాన్వీకపూర్ వేసుకున్న ఈ ప్రాడాశారీ లుక్ డీకోడింగ్ శారీతో ప్రేరణ పొంది పట్టుతో తయారు చేయబడిన స్ట్రాప్ లెస్ బంగారు వర్ణం శారీ ఇది. అలాగే జాన్వీకపూర్ తన భుజాలపై ధరించిన మ్యాచింగ్ కోటు ఆమె అందాన్ని మరింతగా పెంచింది.. తక్కువ మేకప్.. అందమైన జుట్టుతో జాన్వీ కపూర్ అందర్నీ ఆకర్షించింది. అలాగే ఐకానిక్ కొల్హాపురి చప్పల్‌నీ రీ క్రియేట్ వెర్షన్ అయిన అప్రజిత టూర్ రూపొందించిన బంగారు పట్టి చెప్పులు. ఆమె వేసుకున్న డ్రెస్‌కి మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. జాన్వీకపూర్ స్టైల్ చేసిన ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ గురించి చూసుకుంటే. భారతీయ వారసత్వానికి ప్రతీక అయిన మియాసియు ప్రాడా స్ప్రింగ్ ..2004లో దీన్ని ఆవిష్కరించారు.. ఇది సాంస్కృతిక సూచనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. జాన్వీకపూర్ వేసుకున్న ఈ గోల్డెన్ దుస్తులు 1950 నాటి డిజైన్‌తో స్ఫూర్తి పొందింది. ఈ ప్రాడా శారీ. 2004 సేకరణకు చెందిన శారీ సిల్హౌట్ ను గుర్తుకు తెస్తోంది అని ఫ్యాషన్ ప్రియులు కూడా కామెంట్లు చేస్తున్నారు.



# 'కిష్కింధపురి'కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఆనందంగా ఉంది: బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లేటెస్ట్ థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. అద్భుతమైన ప్రిమియర్స్ తో మొదలైన



ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ లో నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది చాలా హ్యాపీ మూమెంట్. మూడు ప్రీమియర్ షోలు వేద్దామనుకుని మొదలైన మా సినిమా 66 షోలు పడ్డాయి. ఆర్గానిక్‌గా మా సినిమా ఆడియన్స్ కి రీచ్ అయింది. ఆడియన్స్ ఇచ్చిన ప్రేమ ఆదరణ అంత ఇంతా కాదు. మేము చాలా జెన్యూన్ గా ప్రేమను సంపాదించాం. ఈ ప్రేమ కొనసాగుతుంది. తెలుగు ప్రేక్షకులు చాలా గొప్పోళ్ళు. గొప్ప సినిమాని కాపాడుతారు. ఒక కొత్త జోనర్, ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని చాలా కృషి చేసి సినిమా చేశాం. దీనికి సాహుఎంతగానో సపోర్ట్ చేశారు. ఈ సినిమా ఖచ్చితంగా చాలా మంచి రేంజ్ కి వెళుతుంది. చేతన్ భరద్వాజ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా తర్వాత తను చాలా గొప్ప స్థాయికి వెళ్ళిపోతున్నారు. ఈ సినిమాని థియేటర్లో చూసిన ప్రతి ఒక్కరూ చాలా గొప్ప రెస్పాన్స్ ఇచ్చారు. ఇది అందరికీ నచ్చే సినిమా. కళ్యాణ్‌ఓజీ వచ్చేంతవరకు మా సినిమా వెళుతూనే ఉంటుంది. 1400 మంది క్రౌడ్ తో సినిమా చూశాను. రెస్పాన్స్ మామూలుగా లేదు. ఈ సినిమాని చూసి ఎలా ఉందో జెన్యూన్ గా చెప్పండి. ఇది ప్రేక్షక దేవుళ్ళని మెప్పించే సినిమా.

నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, ఈ సినిమాని సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యూ. మీడియా వారు ఈ సినిమాని ప్రేక్షకులకు దగ్గరగా తీసుకువెళ్లారు. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. మేము అనుకున్న దాని కంటే డబల్ ఇంపాక్ట్ రెస్పాన్స్ వస్తుంది. ఇండస్ట్రీ నుంచి కూడాచాలా మంది ఫోన్ చేసి విష్ చేశారు. మా బ్యానర్ లో చాలా మంచి సినిమా పడింది.

మా హీరో సాయికి డైరెక్టర్ కౌశిక్ కి హీరోయిన్ అనుపమకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వారి సహకారంతోనే ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చాను. ఇది వెరీ ప్రౌడ్ మూమెంట్. డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ, అందరూ కలిసి మా సినిమాని మంచి సక్సెస్ఫుల్ ఫిలిం చేసినందుకు థాంక్యూ సో మచ్. ఫస్ట్ టైం హిట్ కొట్టినప్పుడు ఆ మూమెంట్ లైఫ్ లాంగ్ గుర్తుండిపోతుంది. ఈ మూమెంట్ ని నేను లైఫ్ లాంగ్ గుర్తుపెట్టుకుంటాను. సాహు, సాయి సపోర్ట్ తోనే పాజిబుల్ అయింది. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. ఈ మూమెంట్ ని ఎప్పటికీ సెలబ్రేట్ చేసుకుంటాను. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ, చాలా హ్యాపీ మూమెంట్ ఇది. సినిమాకి పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ రెస్పాన్స్ మాకు గొప్ప బలాన్ని ఇచ్చింది.

# 'టన్నెల్ టీం' స్పెషల్ అభినందనలు

పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్‌లకు అభినందనలు తెలిపిన అథర్వ మురళి 'టన్నెల్' టీం.. సెప్టెంబర్ 19న గ్రాండ్ రిలీజ్ మెగా జంట వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి బుధవారం (సెప్టెంబర్ 10) పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగా ఫ్యామిలీ, మెగా ఫ్యాన్స్ అంతా కూడా సంతోషం లో మునిగి తేలుతున్నారు. అభిమానులు, శ్రేయోభిలాషుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతుండగా.. ఈక్రమంలో లావణ్య త్రిపాఠి నటించిన 'టన్నెల్' టీం స్పెషల్ విషెస్‌ను అందించింది. తల్లిదండ్రులు గా ప్రమోట్ అయిన వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలకు 'టన్నెల్' మేకర్స్ కంగ్రాట్స్ తెలిపారు .రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అథర్వ మురళి, లావణ్య త్రిపాఠి జంటగా నటించారు. సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా..ప్రస్తుతం ఓ వారం వాయిదా వేశారు. అలా ఈ మూవీని సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా థియేటర్లోకి తీసుకు వచ్చేందుకు నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. టన్నెల్ యాక్షన్‌థ్రిల్లర్ మూవీ అని టీజర్, ట్రైలర్ చూస్తే అర్థం అవు తుంది. అడ్రినల్ రష్ ఇచ్చేలా, ఉత్కంఠ రేకెత్తించేలా సస్పెన్స్, థ్రిల్లిం గ్ మూమెంట్స్ ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు అందరినీ సర్ ప్రైజ్ చేసేలా ఉన్నాయి. క్రైమ్‌లు చేస్తున్న సైకోని పోలీస్ ఆఫీసర్ ఎలా పట్టుకున్నాడు? అనే పాయింట్‌తో 'టన్నె ల్' రాబోతోంది. టన్నెల్ టీజర్, ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాల్నిపెంచేశాయి. లచ్చురామ్ ప్రొడక్షన్స్ మీద టన్నెల్ మూవీని తెలుగులో రాజు నాయక్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.



# మంచు మనోజ్ పెర్‌ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు ఫిదా



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ఎలాంటి కమ్ బ్యాక్ మూవీ కోసం ఇన్నాళ్లూ వేచి చూశాడో అది "మిరాయ్" రూపంలో దక్కింది. ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ చిత్రంలో బ్లాక్ స్వార్డ్ గా మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మనోజ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎలక్ట్రిఫైయింగ్ యాక్షన్ స్టంట్స్ "మిరాయ్" సినిమాకు హైలైట్ గా నిలుస్తున్నాయి. ఇన్నాళ్లూ మనోజ్ లాంటి యాక్టర్ ను స్క్రీన్ మీద మిస్ అయ్యామంటూ ప్రేక్షకులు సోషల్ మీడియా పోస్ట్ లు చేస్తున్నారు. అద్భుతమైన పర్ ఫార్మర్ దొరికితే విలన్ క్యారెక్టర్స్ హీరోను కూడా డామినేట్ చేస్తాయనేందుకు మనోజ్ చేసిన బ్లాక్ స్వార్డ్ ఎగ్జాంపుల్ అంటూ నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు. మనోజ్ ప్రతి సీన్ లో కనబర్చిన ఇంటెన్స్ పర్ ఫార్మెన్స్, ఎమోషన్, డైలాగ్ డెలివరీకి ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. సినిమా చూస్తున్నంత సేపూ మనోజ్ బ్లాక్ స్వార్డ్ క్యారెక్టర్ తో ట్రావెల్ చేశామని, ఆయన చేసిన ప్రతి సీన్ ను రియల్ గా ఫీల్ అయ్యామని, వన్ మ్యాన్ షో లా మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ ఉందని నెట్టింట అప్రిషియేషన్స్ వస్తున్నాయి. తన కెరీర్ కు ఒక టర్న్ లా మారుతుందని మనోజ్ భావించిన "మిరాయ్" ఆయన ఆశించిన సక్సెస్ ను, ఫేమ్ ను తీసుకొస్తోంది.

# కెరీర్ లో తప్పనిసరిగా రిస్క్ తీసుకోవాలన్న సమంత..

కెరీర్‌గురించి మాట్లాడినప్రతీసారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తకెరీర్‌గురించి మాట్లాడిన ప్రతీసారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓవీడియోను షేర్‌చేస్తూ ఆవీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు .సమంతతనకెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్‌గా నిలిచారు. స్టార్‌డమ్ పర్మినెంట్ కాదుఅయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆజర్నీద్వారాఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలనితాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్‌మని నేదిపర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్‌లో నేమ్, ఫే మ్‌కొంతకాల మాత్రమే ఉంటాయని, ఒకానొకదశలోఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తతరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు. .అయినప్పటికీ, తాను అందు కున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు. అలాంటి వాళ్లేసక్సెస్ అవుతారు స్టార్‌గాఉన్నప్పుడుకొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినామార్గదర్శకురాలిగా ఉండగల గడం నిజమైన సంతృప్తి నిస్తుందనిసమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగాముందుకుఅడుగు వేయాలని, ఏవిషయంలోనైనా భయంలేకుండారిస్క్‌తీసుకుని దూరదృష్టి, కెరీర్‌పై ప్లానింగ్ ఉన్నప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుతప్రపంచంవారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓవైపు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్‌ను స్థాపించిన సమంత మొదటి సినిమాగా శుభంను నిర్మించి మంచిహిట్‌ను అందు కున్నారు.

